ఆ సైనికుడి చదువు 138 డిగ్రీల బరువు




2


# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - సోమవారం 13 ఏప్రిల్ 2026 | సంపుటి: 10 | సంచిక: 97 | పేజీలు:12 | వెల రూ.5


గంట..గంటకో పేమెంట్



3


HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA




# బ్యారేజీల పునరుద్ధరణ శరవేగం

## కాళేశ్వరం పనుల వేగవంతానికి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు

## ఏఎఫ్ఆర్ఐ ఇండియా, ఐఐటీ ముంబైలకు కొత్త డిజైన్ల బాధ్యత

## మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 12:** కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులపై తమ ప్రభుత్వం శరవేగంగా చర్యలు చేపట్టిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ పనులు త్వరితగతిన పూర్తి చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర సచివాలయంలో కాళేశ్వరం బ్యారేజీలపై మంత్రి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులకు పలు అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు.

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పునరుద్ధరణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు నీటిపారుదల రంగ నిపుణులు కల్నల్ పరిక్షిత్ మెహ్రా కన్వీనర్ గా ఉన్నత స్థాయి స్టీరింగ్ కమిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కమిటీ వారానికి రెండు సార్లు సమావేశమయి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని సమీక్షలు నిర్వహిస్తుందన్నారు. అవసరమైతే స్వయంగా తాను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సమావేశాల్లో పాల్గొని పురోగతిని సమీక్షించనున్నట్లు ఆయన తెలిపారు. అంతే గాకుండా.. ప్రతిరోజూ పురోగతిని పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారి నియమించ నున్నట్లు ఆయన తెలిపారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ,

...మిగతా 2లో

# శాంతి చర్చలు విఫలం

అమెరికా, ఇరాన్‌ల మధ్య కుదరని యుద్ధ విరమణ ఒప్పందం ● ఇక.. ఎవరి యాక్షన్ వారిదే!

యుద్ధ విరమణ ప్రకటిస్తారన్న ఆశతో ప్రపంచమంతా తీవ్ర ఉత్కంఠతో ఎదురు చూసిన ఇరాన్-అమెరికా శాంతి చర్చలు విఫలమైనాయి. పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో ఇరు పక్షాల మధ్య 21 గంటల పాటు జరిగిన ఈ చర్చలు ఎలాంటి ఒప్పందాలు కుదరకుండానే అర్ధంతరంగా ముగిశాయి. చర్చల వైఫల్యానికి ఇరాన్ కారణమని అమెరికా ఆరోపిస్తే.. అమెరికాయే కారణమని ఇరాన్ చెప్పింది. వైఫల్యం వేళ యథా మామూలుగా కొనసాగే ఈ విమర్శ.. ప్రతి విమర్శలు ఎలా ఉన్నాకూడా.. తదుపరి ఏం జరుగుతుంది? యుద్ధం కొనసాగుతుందా?
కొనసాగితే తమపై ఎలాంటి ప్రభావముంటుంది? తమకు ఎదురయ్యే కష్టనష్టాలేమిటి? తమ భవిష్యత్తు ఏమవుతుంది? అని ప్రపంచం భయాందోళనలతో ఆలోచిస్తోంది. ఈ నేపథ్యంలో శాంతి చర్చలు ఎందుకు విఫలమయ్యాయి?

అనే అంశాలపై వార్తలు.. విశ్లేషణలు... లోపలి పేజీల్లో...




నలభై రోజులుగా అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా చేసిన దాడుల్లో 3375 మంది పౌరులు మృతి చెందినట్లు ఇరాన్ ప్రకటించింది. వీరిలో 2875 మంది పురుషులు, 500 మంది మహిళలు ఉన్నట్లు ఆ దేశ ఫోరెన్సిక్ మెడిసిన్ ఆర్గనైజేషన్ చీఫ్ అబ్బాస్ మస్జేది అరానీ వెల్లడించారు.

# హర్మ్యూజ్‌ను దిగ్బంధించండి

## అమెరికా నౌకాదళానికి ట్రంప్ ఆదేశాలు

## ఆ ప్రాంతాన్నంతా ఆధీనంలోకి తీసుకుంటామని ప్రకటన

ప్రపంచాన్ని ప్రభావితం చేసే ఇంత పెద్ద సమస్యకు ఒకే సిట్టింగ్‌లో పరిష్కారం లభించదు.. కాబట్టి, ఈ శాంతి ప్రయత్నాలు ఇంకా జరుగుతాయి.. కాబట్టి, ఇప్పడిప్పడే యుద్ధం జరగకపోవచ్చు.. అన్న ఆలోచనలు మొదలవుతుండగానే అమెరికా అధ్యక్షుడు తదుపరి 'యాక్షన్'కు ఆర్డరేశాడు. దానితో మరోసారి యుద్ధభయాలు చుట్టుముడుతున్నాయి.

**వాషింగ్టన్, ఏప్రిల్ 12:** ఇరాన్ తో చర్చలు విఫలమైన వేళ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. హర్మ్యూజ్ ను తెరుస్తామని ఇరాన్ వాగ్దానం చేసిందని, కానీ మాట తప్పిందన్నారు. ఇరాన్ చర్యలతో అనేక దేశాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని, జలసంధిని వెంటనే తెరవాలన్నారు. ఇదే సమయంలో హర్మ్యూజ్ను దిగ్బంధించాలని తమ నౌకాదళాన్ని ఆదేశించినట్లు చెప్పారు. జలసంధిలోకి నౌకలు ప్రవేశించకుండా లేదా నిష్క్రమించకుండా అమెరికా నౌకలు త్వరలో ఆపరేషన్ మొదలుపెడతాయన్నారు. ఈ మేరకు ట్రూత్ సోషల్లో సుదీర్ఘ పోస్టు చేశారు. అంతర్జాతీయ జలాల్లో ఇరాన్ కు సుంకం చెల్లించిన ప్రతి నౌకను వెంబడించి అడ్డుకోవాలని తమ నౌకాదళానికి ఆదేశాలు ఇచ్చినట్లు ట్రంప్ వెల్లడించారు. చట్టవిరుద్ధమైన ఈ టోల్ చెల్లించే ఎవరికీ

...మిగతా 2లో



# ఆశా భోంస్లే కన్నుమూత

## ప్రధాని నరేంద్ర మోడీ సంతాపం

## దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**ముంబై, ఏప్రిల్ 12:** భారతీయ సంగీత శిఖరం, పద్మ విభూషణ్, గాన కోకిల ఆశా భోంస్లే (92) ఆదివారం ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. శనివారం రాత్రి ఆమెకు గుండెపోటు, ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తడంతో, కుటుంబ సభ్యులు ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రికి తరలించిన

...మిగతా 3లో

# మహిళా బిల్లుకు మద్దతివ్వండి

## పార్టీలకు అతీతంగా చట్టం అమలు చేద్దామంటూ పిలుపు

## 2029 లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలను రిజర్వేషన్‌తోనే నిర్వహిద్దాం

## ఎంపీలకు ప్రధాని మోడీ లేఖ



**ఢిల్లీ, ఏప్రిల్ 12:** మహిళా రిజర్వేషన్ చట్ట (నారీ శక్తి వందన్ అధినియమ్) సవరణ బిల్లుకు మద్దతు కోరుతూ అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లేఖ రాశారు. వ్యక్తులు, పార్టీలకు అతీతంగా చట్టాన్ని నిజమైన స్ఫూర్తితో అమలు చేసేందుకు సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. 2029 లోక్ సభ ఎన్నికలను మహిళలకు 33 శాతం రిజర్వేషన్తో నిర్వహిద్దామని అన్నారు. విస్తృత సంప్రదింపుల అనంతరం నారీ శక్తి వందన్ అధినియమ్ అమలుకు సమయం ఆసన్నమైందనే నిశ్చితాభిప్రాయానికి వచ్చామని, 2029 లోక్ సభ అసెంబ్లీ ఎన్నికలు మహిళా రిజర్వేషన్ తో నిర్వహించడం అనివార్యమని అని ఆ లేఖలో ప్రధాని పేర్కొన్నారు. మహిళలు, భవిష్యత్తు తరాల కోసం బాధ్యత తీసుకోవాలని పార్టీలను కోరారు. ఇందుకోసం పార్లమెంటులో చర్చను స్వాగతిస్తున్నామని చెప్పారు.

"మహిళా రిజర్వేషన్ చట్ట సవరణ బిల్లును ఆమోదించే విషయంలో అందరినీ

...మిగతా 2లో

## 16 నుంచి పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు

2

# మళ్లీ టీఆర్ఎస్‌గా బీఆర్ఎస్

## పరిశీలిస్తున్నామన్న కేటీఆర్

## తప్పులు సరిదిద్దుకుంటున్నామని వ్యాఖ్య

**హైదరాబాద్, ఏప్రిల్ 12:** బీఆర్ఎస్ ను మళ్లీ టీఆర్ఎస్ గా మార్పు చేసే అంశాన్ని పరిశీలిస్తామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తమకు పొత్తులతో కలిసిరాదని వ్యాఖ్యానించారు. గతంలో తాము కొన్ని చిన్నచిన్న తప్పులు చేశామని తెలిపారు. అప్పుడు



ప్రజలకు నాయకులకు మధ్య దూరం పెరిగిందని, గతంలో జరిగిన తప్పులపై అధ్యయనం చేశామని అన్నారు. లోపాలను సరిదిద్దుకుంటామని చెప్పారు. ఈసారి వచ్చేది బీఆర్ఎస్సేనని.. కేసీఆర్ మళ్లీ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా

...మిగతా 2లో

# శిక్షలు పడితేనే...నేరాలు తగ్గుతయ్



3

- కేసుల దర్యాప్తులో ప్రమాణాలు పెంచాలి
- తీవ్ర నేరాలలో కీలక ఆధారాలు సేకరించాలి
- శిక్షల శాతం పెంచేలా ఎస్‌హెచ్‌ఓలు చర్యలు తీసుకోవాలి
- సీపీ, ఎస్పీ,ఎస్‌హెచ్ఓలకు డీజీపీ ఆదేశాలు

# జీవన్‌రెడ్డి ఆ పార్టీతో చేతులు కలపడం బాధాకరం

కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పీసీసీ చీఫ్ మహేశ్

2

# 'పంజాగుట్ట'లో మంగ్లీ కంప్లైంట్

అసత్యప్రచారం చేస్తున్నాడని న్యాయవాదిపై ఫిర్యాదు



2

# మీ దేశంలోని అత్యంత అందమైన అమ్మాయిని నాకప్పగించండి

## తుర్కియేకి ఉగాండా సైన్యాధిపతి ఆదేశం

## లేదంటే మీ దేశంతో తెగదెంపులు చేసుకుంటామని హెచ్చరిక



**కంపాలా(ఉగాండా), ఏప్రిల్ 12:** ఉగాండా సైన్యాధిపతి జనరల్ ముహూజీ కైనెరుగాబా అసభ్యకరమైన వ్యాఖ్యలు చేశారు. సోమాలియాలో ఇస్లామిక్ మిలిటెంట్ల నుంచి రక్షణ కల్పించడానికి ఉగాండా అందిస్తున్న సేవలకు గానూ 1బిలియన్ డాలర్ల నగదు చెల్లించాలని తుర్కియేను డిమాండ్ చేశారు. నగదుతో పాటు తను పెళ్లి చేసుకోవడానికి.. దేశంలోని అత్యంత అందమైన అమ్మాయిని అప్పగించాలని అన్నారు. 30 రోజుల్లోగా తన డిమాండుకు

...మిగతా 2లో

# ఇంటర్‌లో బాలికలదే హవా

## ఫస్టియర్‌లో 66.2 శాతం, సెకండియర్‌లో 70.58 శాతం ఉత్తీర్ణత

## ఫలితాలు విడుదల చేసిన కేకే, యోగితా రాణా



**హైదరాబాద్, ఏప్రిల్ 12:** ఇంటర్మీడియెట్ ఫలితాలు విడుదలయ్యాయి. ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా ఈ ఫలితాలను విడుదల చేశారు. ప్రథమ ఇంటర్లో 66.2 శాతం, ద్వితీయ ఇంటర్లో 70.58 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఫలితాల్లో ఈసారి కూడా బాలికలే పైచేయి సాధించారు. ఇంటర్ ఫస్టియర్ పరీక్షలకు 4,89,123 మంది విద్యార్థులు హాజరు కాగా.. 3,23,807 మంది ఉత్తీర్ణత సాధించారు. బాలికల్లో ఉత్తీర్ణత శాతం 74.4 కాగా.. బాలురు ఉత్తీర్ణత శాతం 57.69గా ఉంది. సెకండియర్‌లో మొత్తంగా 5,07,948 మంది విద్యార్థులు

...మిగతా 3లో

## ప్రాణాలు తీసిన.. పరీక్షలు

ముగ్గురు ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్య


ఫేయిల్ అవుతానని భయంతో ఓ విద్యార్థి బలవన్మరణం

పరీక్షలలో పాస్ అయిన వైనం

3

## మే 13 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

2

# అమెరికా-ఇరాన్ చర్చలు విఫలం

## వెళ్లిపోయిన అమెరికా ప్రతినిధుల బృందం

(మొదటి పేజీ తరువాయి)

పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా షురువైన అమెరికా- ఇరాన్ శాంతి చర్చలు విఫలమయ్యాయి. అర్ధంతరంగా చర్చలను ముగించి జేడీ వాన్స్ బృందం వెనక్కి వెళ్లిపోయింది. 21 గంటలు సుదీర్ఘంగా సాగిన ఈ చర్చల్లో ఇరుదేశాల మధ్య ఎలాంటి ఒప్పందం జరగలేదు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ఈ విషయాన్ని పేర్కొన్నారు. చర్చలు ముగిసిన అనంతరం వాన్స్ మీడియాతో మాటాడుతూ... అన్ని గంటలు నిరంతాయంగా ఇరాన్‌తో తాము చర్చలు జరిపామనీ.. అనేక కీలకమైన విషయాలపై చర్చించినట్లు వెల్లడించారు. అయితే, ఈ చర్చల్లో ఎలాంటి ఒప్పందానికి రాలేకపోయామని స్పష్టం చేశారు. ఒప్పందానికి అనుకూలంగా తాము షరతలు విధించామని.. కానీ వాటిని ఇరాన్ ప్రతినిధులు అంగీకరించలేదని వాన్స్ పేర్కొన్నారు. చర్చల్లో తాము చాలా సానుకూలంగా వ్యవహరించామన్నారు. సద్భావనతో ఇక్కడికి వచ్చి.. ఒక ఒప్పందం చేసుకునేందుకు తమ వంతు ప్రయత్నం చేశామన్నారు. కానీ, దురదృష్టవశాత్తు ఎలాంటి పురోగతి సాధించలేకపోయామన్నారు. ఇది మా కంటే.. వారికే దురదృష్టకర పరిణామమవుతుందని అన్నారు. ఎలాంటి ఒప్పందం కుదరకుండానే తాము.. అమెరికాకు తిరిగి వెళ్లిపోతున్నట్లు వెల్లడించారు.

**అణ్వాయుధాలే అసలు డిమాండ్లు..**

భవిష్యత్తులో ఇరాన్ తన అణ్వాయుధాలను సమకూర్చుకోవడానికి గానీ.. దాన్ని అభివృద్ధి చేయడానికి ప్రయత్నించకుండా ఉంటామనే స్పష్టమైన హామీని అమెరికా కోరుతోందని వాన్స్ అన్నారు. అయితే, ఇందుకు ఇరాన్ నిరాకరించిందన్నారు.

ఎలాంటి ఒప్పందం కుదరనప్పటికీ.. తమ ప్రతిపాదనపై స్పందించేందుకు ఇరాన్ కు ఇంకా సమయం ఇవ్వనున్నట్లు వాన్స్ సూచించారు. చర్చల నేపథ్యంలో అధ్యక్షుడు ట్రంప్‌తో తాము నిరంతరం ఫోన్లో మాట్లాడుతూనే ఉన్నామని పేర్కొన్నారు. విదేశాంగమంత్రి మార్కో రూబియా, రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్, ఆర్థిక మంత్రి స్కాల్ బెసెంట్లతో కూడా నిరంతరం టచ్లో ఉన్నట్లు వెల్లడించారు.

**ప్రతిష్ఠంభనకు కారణాలివే..: ఇరాన్**

అమెరికాతో శాంతి చర్చలు విఫలమవడంపై ఇరాన్ స్పందించింది. హర్మూజ్ జలసంధి, ఇరాన్ అణు హక్కులు వంటి కీలక అంశాలపై ప్రతిష్ఠంభన కారణంగానే ఇవి విఫలమయ్యాయని ఇరాన్ మీడియా వెల్లడించింది.

# హర్మూజ్‌ను దిగ్బంధించండి

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ సముద్రాలపై సురక్షితమైన ప్రయాణం ఉండబోదన్నారు. సరైన సమయంలో ఇరాన్ను అంతం చేయడానికి అమెరికా సిద్ధంగా ఉందన్నారు. జలసంధిలో ఇరాన్ అమర్చిన మందుపాతరలను ధ్వంసం చేస్తామన్నారు. తమపై, శాంతియుతంగా వెళ్లే నౌకలపై దాడులు చేస్తే ప్రతిఘటన తీవ్రంగా ఉంటుందని ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ చర్చల్లో అనేక అంశాలపై ఏకాభిప్రాయం కుదిరినప్పటికీ.. అణుశక్తి విషయంలో అంగీకారం కుదరలేదని ట్రంప్ పేర్కొన్నారు. అణు కార్యక్రమాన్ని విడిచిపెట్టేందుకు ఇరాన్ సిద్ధంగా లేకపోవడం వల్లే చర్చలు బెడిసికొట్టాయన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇరాన్ చేతికి అణ్వాయుధాలు చిక్కనివ్వనని ట్రంప్ చెప్పారు.

హర్మూజ్ దిగ్బంధనం త్వరలో ప్రారంభమవుతుందని, ఇందులో ఇతర దేశాలు కూడా భాగస్వామ్యమవుతాయన్నారు. చట్టవిరుద్ధంగా ఇరాన్ ప్రయోజనం పొందడాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించబోమన్నారు.

## యుద్ధంతో సాధించలేనివన్నీ డిమాండ్ చేశారు: అమెరికాపై మండిపడ్డ ఇరాన్

**టెహ్రాన్, ఏప్రిల్ 12:** ఇరాన్ తమ షరతులు అంగీకరించని కారణంగా ఎలాంటి ఒప్పందం కుదరలేదని యూఎస్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వెల్లడించారు. అయితే, అమెరికా చేసిన.. అర్థం లేని డిమాండ్లే ఈ చర్చలు విఫలమవడానికి కారణమని ఇరాన్ ఆరోపించింది. యుద్ధంతో సాధించలేని వాటిని వారు ప్రస్తావించారని పేర్కొంది. ప్రజల జాతీయ ప్రయోజనాల పరిరక్షణ కోసం.. తమ ప్రతినిధి బృందం 21గంటల పాటు చర్చలు జరిపిందని ఇరాన్ అధికారిక మీడియా పేర్కొంది. ఒప్పందం చేసుకునేందుకు.. ఇరాన్ ప్రతినిధులు అన్నిరకాలుగా చొరవ తీసుకున్నట్లు తెలిపింది. కానీ, అమెరికా అర్థంలేని డిమాండ్లు చర్చల విఫలానికి కారణమయ్యాయని ఆరోపించింది. యుద్ధంతో సాధించలేని వాటిని అమెరికా చర్చల్లో ప్రతిపాదించిందని ఘనాలోని ఇరాన్ రాయబార కార్యాలయం పేర్కొంది. తాము వాటన్నింటినీ గట్టిగా తిరస్కరించినట్లు తెలిపింది. హర్మూజ్ జలసంధి మూసే ఉంటుందని స్పష్టం చేసింది. దీంతో చేసేది లేక.. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వట్టి చేతులతో వెళ్లిపోయారని వ్యాఖ్యానించింది. పరువు నిలుపుకోవడానికి వారికి మరో మార్గం ఏదీ మిగల్లేదని ఎద్దేవా చేసింది.

## అప్పుడు బెదిరించింది.. ఇప్పుడు భయపడుతోంది

### ఇరాన్‌పై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు

**టెల్ అవీవ్, ఏప్రిల్ 12:** శాంతి చర్చల వైఫల్యంపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మాట్లాడారు. ఇరాన్లోని అణు, బాలిస్టిక్ క్షిపణి కార్యక్రమాలను అణచివేయడానికి చేస్తున్న పోరాటంలో తాము విజయం సాధించామన్నారు.

గాజాలోని హమాస్, లెబనాన్లోని హెజ్బొల్లా, సిరియాలోని అసద్ ప్రభుత్వం, ఇరాక్లోని సాయుధ ముఠాలు, యెమెన్లోని హూతీల రూపంలో ఇరాన్ తమను ఉక్కిరిబిక్కిరి చేసేందుకు ప్రయత్నించిందని పేర్కొన్నారు. కానీ అమెరికా-ఇజ్రాయెల్ దళాలు ఏకమై ఇరాన్ సేనలకు ఊపిరి ఆడకుండా చేస్తున్నాయన్నారు. ఇజ్రాయెల్ను సర్వనాశనం చేస్తామని నాడు బెదిరించిన ఇరాన్ పాలకులు నేడు భయంతో మనుగడ కోసం పోరాడుతున్నారని అన్నారు. ఈ యుద్ధంలో తాము ఇప్పటికే చారిత్రాత్మక విజయాలు సాధించినప్పటికీ.. ఈ పోరాటం ఇంకా ముగిసిపోలేదని నెతన్యాహు అన్నారు. భవిష్యత్తులో ఆ దేశంపై మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందన్నారు. ఇరాన్ నిర్వహిస్తోన్న అణు కార్యక్రమాన్ని పూర్తిగా నిర్మూలించి.. ఇంకెప్పుడూ అణ్వాయుధాలు తయారు చేయకుండా అడ్డుకోవడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు.

**నౌకల దిగ్బంధనం..**

## ట్రంప్ తదుపరి 'యాక్షన్' ఇదేనా?

**వాషింగ్టన్, ఏప్రిల్ 12:** ఇరాన్ తో సంధి చర్చలు విఫలమవడంతో అమెరికా ఎటువంటి చర్యలు తీసుకుంటుందోనని ప్రపంచ దేశాల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో తమ డిమాండ్లను అంగీకరించకపోతే ఇరాన్ నౌకలను దిగ్బంధించే అవకాశం ఉన్నట్లు చెబుతున్న ఓ మీడియా కథనాన్ని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. తద్వారా రాన్ పై తదుపరి ప్రణాళికల గురించి ట్రంప్ పరోక్షంగా హింట్ ఇచ్చారా అని అంతర్జాతీయ మీడియా అనుమానం వ్యక్తం చేస్తోంది. షేర్ చేసిన వార్తా కథనంలో.. 'ఇరాన్ అమెరికా డిమాండ్లకు లొంగకపోతే అధ్యక్షుడి వద్ద ఉన్న అస్త్రం నౌకాదళంతో దిగ్బంధనమే. ఇరాన్ నౌకలను ఉన్న ప్రదేశం నుంచి కదలనీయకుండా చేయడం వల్ల చమురు ఎగుమతులపై ఆధారపడిన ఆ దేశ ఆర్థిక వ్యవస్థ పతనమవుతుంది. టెహ్రాన్ నుంచి చమురు దిగుమతి చేసుకుంటున్న దాని మిత్ర దేశాలైన చైనా, భారత్ పైనా ఈ ప్రభావం పడుతుంది. వెనెజువెలా మాజీ అధ్యక్షుడు మదురోను అమెరికా నిర్బంధించడానికి ముందు కూడా ఇదే విధంగా ఆ దేశంలోని నౌకలను దిగ్బంధించారు. ఆ విజయవంతమైన ప్లాన్ను ట్రంప్ ఇరాన్ పైనా అమలు చేసే అవకాశం ఉంది' అని మీడియా సంస్థ అంచనావేసింది. శాంతి చర్చలు విఫలమైనట్లు ప్రకటించిన కొన్ని గంటల అనంతరం ట్రంప్ ఈ పోస్ట్ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**అమెరికా.. మా నమ్మకాన్ని పొందలేకపోయింది..**

## అందుకే, చర్చలు విఫలమైనయ్

### ఇరాన్ పార్లమెంటు స్పీకర్ ఘాలిబఫ్

**టెహ్రాన్, ఏప్రిల్ 12:** అమెరికాతో శాంతి చర్చలు విఫలం కావడానికి ఆ దేశమే కారణమని ఇరాన్ పార్లమెంటు స్పీకర్ ఘాలిబఫ్ ఆరోపించారు. చర్చల సందర్భంగా తమ ప్రతినిధి బృందం సానుకూల ప్రతిపాదనలు అందించిందని చెప్పారు. అయినప్పటికీ.. అమెరికన్లు తమ నమ్మకాన్ని పొందలేకపోయారని 'ఎక్స్' వేదికగా తెలిపారు. అగ్రరాజ్యంతో చర్చలకు ఇరాన్ తరఫున ఘాలిబఫ్తోపాటు విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ నాయకత్వం వహించిన విషయం తెలిసిందే.'యుద్ధం ముగింపు విషయంలో మాకు సదుద్దేశం, సంకల్పం ఉన్నాయని చర్చలకు ముందే చెప్పాం. కానీ.. గత రెండు యుద్ధాల అనుభవం కారణంగా మాకు అవతలి పక్షంపై నమ్మకం లేకుండా పోయింది. చర్చల సమయంలో మా ప్రతినిధులు దూరదృష్టితో కూడిన కొన్ని ప్రతిపాదనలు చేశారు. కానీ.. మా నమ్మకాన్ని చూరగొనడంలో అమెరికా విఫలమైంది. ఇరాన్ ఆలోచన విధానాన్ని, సూత్రాలను బాగా అర్థం చేసుకుంది. ఇప్పుడు మా విశ్వాసాన్ని గెలుచుకోగలదా? లేదా? అనేది ఆ దేశం చేతుల్లో ఉంది.ఇరాన్ అంటే 9 కోట్లమంది ప్రజల సముదాయం. సుప్రీం లీడర్ పిలుపును అనుసరించి.. వారంతా వీధుల్లోకి వచ్చారు. మా ప్రజల హక్కుల సాధనకు సైనిక పోరాటంతోపాటు దౌత్యం కూడా ఓ మార్గమని భావిస్తున్నాం. అదేవిధంగా 40 రోజుల యుద్ధంలో సాధించిన విజయాలను సుస్థిరం చేసుకునే దిశగా మా ప్రయత్నాలను విరమించుకోం' అని ఘాలిబఫ్ చెప్పారు.



# సమస్యలు.. సంక్షోభాలు తప్పవా?

## భారత్ కూ తిప్పలు తప్పవు

**ఢిల్లీ, ఏప్రిల్ 12:** అమెరికా-ఇరాన్ చర్చల ఫెయిల్యూర్ కారణంగా రానున్న రోజుల్లో ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందోనన్న ఆందోళనలు నెలకొన్నాయి. పశ్చిమాసియాలో మరోసారి యుద్ధ జ్వాలలు తప్పవా..! ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం తప్పదా..! నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతాయా..! అమెరికా- ఇరాన్ మధ్య చర్చల విఫలం ఎలాంటి పరిణామాలకు దారి తీయనుంది అనేవి ప్రస్తుతం ప్రపంచాన్ని వేధిస్తున్న ప్రశ్నలు.

**యుద్ధం జరుగుతుందా...**

చర్చల కోసం కుదుర్చుకున్న రెండు వారాల తాత్కాలిక విరమణ ఒప్పందం ముగిసిపోగానే ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ తీవ్రస్థాయిలో విరుచుకుపడే అవకాశం ఉంది. ఇరాన్లోని చమురు కేంద్రాలతో పాటు.. పౌర మౌలిక సదుపాయాలపైనా దాడులకు అవకాశం ఉంది. ఒప్పందం కుదరకపోతే భీకర దాడులు చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే పలుమార్లు హెచ్చరికలు చేశారు. తాజా పరిణామాల నేపథ్యంలో ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపై భయాందోళనలు నెలకొన్నాయి.

**అంతే స్థాయిలో.. ఇరాన్ ప్రతిఘటన**

అమెరికా- ఇరాన్ దాడులకు ఇరాన్ కూడా అంతే గట్టిగా ప్రతిఘటిస్తుంది. ఇజ్రాయెల్తో పాటు పశ్చిమాసియాలోని చమురు క్షేత్రాలను లక్ష్యంగా చేసుకోవచ్చు. అదే జరిగితే.. సౌదీ, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ తదితర దేశాలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది.

ఇరాన్ దాడుల్లో పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలకు కూడా ముప్పు పొంచి ఉంది. ఈ యుద్ధం లెబనాన్, సిరియాలకు కూడా విస్తరించే అవకాశం లేకపోలేదు. టెహ్రాన్కు మద్దతుగా హూతీలు, హెజ్బొల్లాలు తమ కార్యకలాపాలను తీవ్రతరం చేస్తాయి.

**హర్మూజ్ క్లోజ్..?**

హర్మూజ్ జలసంధిపై ఇరాన్ తన పట్టుబిగిస్తుంది. దీన్ని శాశ్వతంగా మూసివేస్తుంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా చమురు సంక్షోభం నెలకొనే ప్రమాదం ఉంది. పెట్రోల్, డీజిల్ ధరలు ఊహించని స్థాయికి చేరుకోవచ్చు. అనేక దేశాల్లో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటే ప్రమాదం ఉంది. ఈ పరిణామాలు ఆర్థిక మాంద్యానికి కారణం కావొచ్చు.

**అణుబాంబు తయారీ దిశగా ఇరాన్...**

ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేయొచ్చు. ఇప్పటివరకు పౌర అవసరాల కోసం మాత్రమే యురేనియంను శుద్ధి చేస్తున్నట్లు ఆ దేశం చెప్పుకొచ్చింది. తాజా పరిణామాలతో అణుబాంబు తయారీ దిశగా అది అడుగులు వేయొచ్చు.

**మనకు కూడా ఇబ్బందులే...**

పశ్చిమాసియా యుద్ధం కొనసాగితే అది భారత్ కు సమస్యలు ఎదురవుతాయి. మన దేశ ఇంధన భద్రతకు హర్మూజ్ జలసంధి అత్యంత కీలకం. చమురు, సహజవాయువు సరఫరాలకు అంతరాయం కలిగితే.. దేశ ఆర్థిక వ్యవస్థపై అది తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంటుంది.

# బ్యారేజీల పునరుద్ధరణ శరవేగం

(మొదటి పేజీ తరువాయి)

విజిలెన్స్ కమిషన్ వంటి చట్టబద్ధ సంస్థలు ఇప్పటికే మూడు బ్యారేజీల ఫౌండేషన్, డిజైన్, ప్రణాళిక, అమలు అంశాల్లో తీవ్రమైన లోపాలను గుర్తించినట్లు మంత్రి తెలిపారు. వీటి మరమ్మతుల పూర్తి ప్రక్రియలో 2027, 2028 సంవత్సరాలను కీలకంగా పరిగణించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

**ఏఎఫ్ఆర్ఐ ఇండియా, ఐఐటీ ముంబైలకు కొత్త డిజైన్ల బాధ్యత..**

ప్రభుత్వం ఇప్పటికే డిజైన్ కన్సల్టెంట్‌గా ఏఎఫ్ఆర్ఐ ఇండియాను ఎంపిక చేసి, ఐఐటీ ముంబైతో సంయుక్తంగా పని చేయాలని నిర్ణయించిందన్నారు. డిజైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, డిజైన్ సిద్ధమైన వెంటనే సెంట్రల్ వాటర్ కమిషన్‌కు ఆమోదం కోసం పంపాల్సి ఉంటుందని ఆయన చెప్పారు.

సెక్రటరీ పరిక్షిత్ మెహ్రాతో నిరంతరం సంప్రదింపులో ఉండాలని, ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దష్టికి తీసుకురావాలని కన్సల్టెంట్లకు ఆయన సూచించారు. డిజైన్ ప్రక్రియకు సంబంధించిన భూభౌతిక, భూసాంకేతిక, మట్టి, హైడ్రాలిక్ మోడలింగ్ వంటి అన్ని అధ్యయనాలు సమగ్రంగా నిర్వహించబడతాయని ఆయన తెలిపారు. అవసరమైన అన్ని పరీక్షలు, డేటా అత్యవసర ప్రాధాన్యంతో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

**ఏజెన్సీలకు శిబిరాల పునఃప్రారంభం..**

ఎల్ అండ్ టీ సహా అమలు సంస్థలు తమ క్యాంపులు, మెస్ సదుపాయాలు, లాజిస్టిక్స్‌ను తక్షణమే పునరుద్ధరించాలని ఆయన చెప్పారు. ఇంజినీర్లు, టెక్నీషియన్లు, రిగ్ ఆపరేటర్లకు వసతి, ఆహార సమస్యలు రాకుండా చూడాలని ఆయన సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో.. నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్,నీటిపారుదల శాఖ సలహాదారుడు ఆదిత్య దాస్ నాథ్,జాయింట్ సెక్రటరీ కే. శ్రీనివాస్, టన్నెల్ నిపుణులు పరిక్షిత్ మెహ్రా,ఇ.ఎన్.సి లు రమేష్ బాబు,శ్రీనివాస్ లతో పాటు సి.డబ్ల్యూ. పి.ఆర్.ఎస్ ఆదనపు డైరెక్టర్ సెల్వా బాలన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ సైనికుడి చదువు.. 138 డిగ్రీల బరువు

### 3 పీహెచ్డీలు, 7 యూజీలు, 46 పీజీలు, 23 డిప్లొమాలు, 7 మిలటరీ డిగ్రీలు, 52 సర్టిఫికెట్ కోర్సుల పూర్తి

**ఢిల్లీ, ఏప్రిల్ 12:** దేశంలో అత్యధిక డిగ్రీలు చేసిన వ్యక్తిగా సైనికాధికారి దశరథ్ సింగ్ రికార్డుల్లోకెక్కారు.

రాజస్థాన్ లోని ఝున్ ఝును జిల్లాకు చెందిన దశరథ్.. 1969లో ఓ రైతు కుటుంబంలో జన్మించారు. వారి కుటుంబంలో పెద్దగా చదువుకున్న వారెవరూ లేరు. ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసినప్పటికీ.. ఆర్థిక సమస్యలతో కళాశాల విద్యను పూర్తిచేయలేకపోయారు. చివరకు 1988లో సైన్యంలో చేరిన ఆయన.. పంజాబ్, జమ్మూకశ్మీర్ తదితర ప్రాంతాల్లో 16 ఏళ్లపాటు సేవలందించి 2004లో పదవీ విరమణ చేశారు.

సైన్యంలో ఉన్నప్పుడు ఏడాదిలో వచ్చే రెండు నెలల సెలవులను చదువుల కోసమే వినియోగించుకునేవారు. రిటైర్మెంట్ తర్వాత తన అభిరుచిపై మరింత దృష్టి పెట్టారు. తొలుత బీకామ్ డిగ్రీ పూర్తి చేశాక ఎల్ఎల్బీ, రెగ్యులర్‌గా ఎల్ఎల్ఎం, బీఈడీ వంటి కోర్సులను పూర్తిచేశారు. ఆ తరువాత ఇందిరాగాంధీ సార్వత్రిక విశ్వవిద్యాలయంతో పాటు పలు ప్రైవేటు యూనివర్సిటీల నుంచి అనేక పట్టాలు పొందారు.

ఇప్పటివరకు మూడు పీహెచ్డీలు, ఏడు యూజీలు, 46 పీజీలు, 23 డిప్లొమాలు, ఏడు మిలటరీ విద్యకు సంబంధించిన డిగ్రీలు, వివిధ విభాగాల్లో 52 సర్టిఫికెట్ కోర్సులను దశరథ్ పూర్తిచేశారు. ఇగ్నో నుంచి వేద విభాగంలో ఇటీవల మాస్టర్స్ పూర్తి చేసిన ఆయన.. ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, గోల్డెన్ బుక్ ఆఫ్ వరల్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సహా 11 ప్రపంచ రికార్డులను సాధించారు.

# 'పంజాగుట్ట'లో మంగ్లీ కంప్లైంట్

### అసత్యప్రచారం చేస్తున్నాడని న్యాయవాదిపై ఫిర్యాదు

**హైదరాబాద్,ఏప్రిల్ 12(మనం,ప్రత్యేక ప్రతినిధి):** న్యాయవాది సుబ్బారావు తనపై అసత్య ప్రచారం చేస్తున్నాడంటూ సింగర్ మంగ్లీ పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కాగా ఇదే పోలీస్ స్టేషన్‌లో మైక్రో ఫైనాన్స్ పేరిట రూ.10 కోట్లు మంగ్లీ, ఆమె సోదరులు మోసం చేశారని న్యాయవాది సింగపోగు సుబ్బారావు కంప్లైట్ చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో తాను రూ.10 కోట్లకు మోసం చేశానంటూ న్యాయవాది సుబ్బారావు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొంది. తన కార్యాలయం వద్దకు వచ్చి 10 లక్షలు డిమాండ్ చేశాడని, నిరాకరిస్తే అప్రతిష్ఠ పాలు చేస్తానని బెదిరించాడని ఆరోపించింది. తనకు ఎలాంటి సంబంధం లేని కరెన్సీ నోట్ల వీడియో చూపించి బెదిరించాడని, మరో వ్యక్తితో కలిసి అవమానకరంగా మాట్లాడాడని ఫిర్యాదులో పేర్కొంది. సుబ్బారావు తీరుతో తన కుటుంబ సభ్యులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను మంగ్లీ కోరింది.

**బిగ్‌బాస్‌కు వెళ్లేందుకు:**

పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం మంగ్లీ మీడియాతో మాట్లాడుతూ అడ్వకేట్ సుబ్బారావు బిగ్ బస్ వెళ్లేందుకు అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నాడని తెలిపింది. ముఖ్యంగా సెలబ్రెటీలను టార్గెట్ చేసి ఫేమస్ కావాలని చూస్తున్నాడని, అడ్వకేట్ సుబ్బారావుకు యాంకర్ శ్రీముఖిపై క్రష్ అని ఈ సందర్భంగా మంగ్లీ చెప్పారు.తనకు చేతి నిండా పని ఉందని, ప్రజలను మోసం చేసే పనులు ఎందుకు చేస్తానన్నారు. బాధితుల తరఫున తాను పోరాడతానని, తనతో పాటు తన తమ్ముడిపై కూడా నింద మోపుతున్నారన్నారు. డబ్బుల కట్టలతో ఉన్న వ్యక్తి తన తమ్ముడు కాదని, ఈ వ్యవహారంలో తాను పోరాటం చేస్తానని తెలిపారు.

## మే 13 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

**హైదరాబాద్, ఏప్రిల్ 12:** తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదలైన నేపథ్యంలో అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు టైం టేబుల్ని సైతం విడుదల చేసింది. మే 13 నుంచి 21వ తేదీ వరకు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ప్రకటించింది. రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు; మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఈ పరీక్షలు జరుగుతాయి.

# మహిళా బిల్లుకు మద్దతివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

ఒకేతాటిపైకి రావాలని కోరేందుకు ఈ లేఖ రాస్తున్నాను. పార్లమెంటులో ఎక్కువ మంది తమ అభిప్రాయాలను పంచుకోవడం అందరికీ గర్వకారణమవుతుంది. వ్యక్తులు, పార్టీలకు అతీతంగా, మహిళలు, భవిష్యత్తు తరాల పట్ల బాధ్యతను చాటుకునే సందర్భమిది. మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని చాలాకాలంగా సభ్యులు కోరుతున్నారు. వారి ఆకాంక్షలు కార్యరూపంలోకి వచ్చే సమయం ఇప్పుడు వచ్చింది. 140 కోట్ల భారతీయులు, నారీశక్తి సాధించిన విజయం ఇది. ఈ చారిత్రక ఘట్టాన్ని ఆవిష్కరించేందుకు అంతా కలిసికట్టుగా ముందుకు వస్తారనే పూర్తి నమ్మకం నాకు ఉంది' అని మోడీ ఆ లేఖలో పేర్కొన్నారు. మహిళలు ఎదిగేందుకు, నిర్ణయాలు తీసుకునేందుకు, ప్రత్యేకించి నాయకత్వం వహించేందుకు ఎంతగా అవకాశమిస్తే అంతగా సమాజం ప్రగతి పథంలోకి వెళ్తుందని మోదీ అన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా ఇండియా విజన్ సాకారం కావాలంటే ఈ ప్రయాణంలో మహిళలు కీలకమైన, చురుకైన పాత్ర పోషించడం అవసరమని అన్నారు. ఏప్రిల్ 16 నుంచి పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చ ప్రారంభించనున్నట్టు ఆ లేఖలో ప్రధాని తెలిపారు.

## మళ్లీ టీఆర్ఎస్‌గా బీఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

క్యాతనపల్లిలో సమావేశం అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. అన్ని పథకాల్లో కాంగ్రెస్ విఫలమైందన్నారు. ప్రజల కోసం పాలించిన వారు చరిత్రలో నిలిచిపోతారన్నారు. 'చంద్రుడిపై కొన్ని మబ్బులు కమ్ముకున్నాయి. మబ్బులు తొలిగి చంద్రుడు మళ్లీ ఉజ్వలంగా ప్రకాశిస్తాడు. డీలిమిటేషన్తో తెలంగాణలో అసెంబ్లీ సీట్లు 179కి, పార్లమెంట్ స్థానాలు 28కి పెరుగుతాయి. ఇతర రాష్ట్రాల పార్టీలు వస్తానంటే కాదనలేం. గతంలో మేం కూడా మహారాష్ట్రకు వెళ్లాం కదా. రాజకీయాల్లో డబ్బు ప్రాధాన్యత విపరీతంగా పెరిగింది. మేధావులు అనుకున్నవాళ్లు ఇప్పుడు మాట్లాడటం లేదు. నలుగురు సీఎంలు చరిత్రలో నిలిచిపోయేలా పాలించారు. వారే ఎన్టీఆర్, వైఎస్సార్, చంద్రబాబు, కేసీఆర్'' అని కేటీఆర్ అన్నారు.

# 16 నుంచి పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు

- **తన పార్టీ ఎంపీలకు విప్ జారీ చేసిన బీజేపీ**

**ఢిల్లీ, ఏప్రిల్ 12 :** ఈనెల 16,17,18 తేదీల్లో పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో తమ పార్టీ ఎంపీలకు బీజేపీ విప్ జారీ చేసింది. ఎంపీలంతా ఈ సమావేశాల సమయంలో తప్పనిసరిగా హాజరుకావాలని అందులో కోరింది. కేంద్ర మంత్రులతో సహా ఎంపీలంతా ఈ మూడు రోజులు సభలోనే ఉండాలని, ఎలాంటి సెలవులు మంజూరు చేసేదిలేదని, హాజరు కచ్చితంగా ఉండాలని విప్ పేర్కొంది.

ప్రత్యేక సమావేశాల్లో ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లుపై దృష్టి పెట్టడం, రిజర్వేషన్ అమలు కాలపరిమితికి సంబంధించి కీలక సవరణలు చేసే అవకాశం ఉంది. జనాభా గణన, నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే మహిళా రిజర్వేషన్ అమలు కావాలని నారీశక్తి వందన్ అధినయం-2023 చెబుతోంది. అయితే జనగణనలో జాప్యం జరుగుతున్నందున 2011 జనాభా లెక్కల ఆధారంగానే ముందుకు వెళ్లాలని కేంద్రం ఆలోచనగా ఉన్నట్టు తెలుస్తోంది.

గా, పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో 2029 లోక్సభ ఎన్నికల నుంచి మహిళా రిజర్వేషన్లు అమలయ్యేందుకు పార్టీలకు అతీతంగా అందరూ ఏకగ్రీవంగా మద్దతు తెలపాలని ఎంపీలను ప్రధాని మోదీ కోరారు. ఈ మేరకు పార్టీల ఫ్లోర్ లీడర్లకు ఆయన లేఖ రాశారు.

## జీవన్‌రెడ్డి ఆ పార్టీతో చేతులు కలపడం బాధాకరం

### కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో పీసీసీ చీఫ్ మహేశ్

**ములుగు, ఏప్రిల్ 12:** కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లో చేరి మాజీ మంత్రి జీవన్ రెడ్డి తప్పుచేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఇన్నాళ్లూ తమకంటే ఎక్కువగా బీఆర్ఎస్ అవినీతిపై మాట్లాడిన ఆయన ఆ పార్టీతో చేతులు కలపడం బాధాకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ముక్కలైందని.. ఆస్తుల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. బీజేపీకి తెలంగాణలో ఆదరణ లేదని అన్నారు. ములుగు జిల్లాలో పర్యటించిన సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

**ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెట్టినా 1 00 సీట్లు గెలుస్తం..**

ఉన్నఫలంగా ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ 100స్థానాల్లో గెలుస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. దశ, దిశ లేకుండా పదేండ్లు కేసీఆర్ పరిపాలన చేశారని, రూ.8 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. కాంట్రాక్టర్లు ఇచ్చే డబ్బులతో జేబులు నింపుకోవడంతోనే కాళేశ్వరం కూలిపోయిందని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు.

# మీ దేశంలోని అత్యంత అందమైన అమ్మాయిని నాకప్పగించండి

(మొదటి పేజీ తరువాయి)

అంగీకరించకపోతే తీవ్రమైన దౌత్య పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తుర్కియేను హెచ్చరించారు. ఉగాండాలోని ఆ దేశ రాయబార కార్యాలయాన్ని సైతం మూసివేస్తామని.. తమ గగనతలంలో తుర్కియే ఎయిర్లైన్స్ కార్యకలాపాలు నిలిపివేస్తామని అన్నారు. తుర్కియేతో ఉగాండాకు ఉన్న సంబంధాలన్నీ తెంచుకుంటామని కైనెరుగాబా హెచ్చరించారు. అక్కడితో ఆగకుండా తుర్కియేకు అన్ని ప్రయాణాలు నిలిపేసుకోవాలని దేశ ప్రజలకు సూచించారు. అదే సమయంలో ఇజ్రాయెల్ కు సాయంగా లక్ష మంది సైనికులను పంపనున్నట్లు తెలిపారు.

**ఇదే మొదటి సారి కాదు...**

కైనెరుగాబా స్త్రీలను ఉద్దేశించి ఇలాంటి విపరీతమైన డిమాండ్లు చేయడం ఇదే మొదటిసారి కాదు. 2022లో ఇదే విధంగా ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనీని పెండ్లి చేసుకుంటానని బహిరంగంగా ప్రకటించారు. ఆమెను తనకిస్తే.. బదులుగా 100 అంకోలే జాతి ఆవులను ఇస్తానని ఆఫర్ చేశారు.

ఈ కైనెరుగాబా వ్యాఖ్యలకు గానూ అతడి తండ్రి, ఉగాండా అధ్యక్షుడు అయిన యోవేరి ముసెవెని అప్పట్లో బహిరంగంగా క్షమాపణలు చెప్పారు. ప్రస్తుతం కైనెరుగాబా చేసిన వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత ఎదురవుతోంది.

# ఘనంగా సంగీత–నాట్య సౌరభం

## సేవాభూషణ్ పురస్కారాల ప్రదానం



**రంగారెడ్డి ఏప్రిల్ 12 (మనం న్యూస్):** శ్రీపురం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో చిక్కడపల్లిలో నీ శ్రీ త్యాగరాయ గానసభ లో నిర్వహించిన సంగీత-నృత్య ప్రార్థన సేవాభావంతో పురస్కారాల ప్రదానం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి పీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ , రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త హాజరై కార్యక్రమాన్ని శోభాయమానం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళలు సమాజానికి మార్గదర్శకాలని, సంగీతం , నృత్యం ద్వారా ఆధ్యాత్మికతను ప్రజలకు చేరువ చేయడం అభినందనీయమని తెలిపారు. సేవా భావంతో కళాకారులను ప్రోత్సహించడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రతిభావంతులైన కళాకారులకు పురస్కారాలు ప్రదానం చేశారు. ప్రముఖులు, ఆహ్వానితులు, కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తూ అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కారు..తారు మారు కేటుగాళ్ళ నయా రూట్




- కారు మాయాజాలం చూసి ఖంగుతిన్న ఖాకీలు
- బటన్ నొక్కితే నంబర్ ప్లేట్ ఛేంజ్
- సాంకేతికతను ఉపయోగిస్తు పోలీసులకు టోకరా

**హైదరాబాద్,ఏప్రిల్ 12 (మనం న్యూస్):** ట్రాఫిక్ చలానాలు తప్పించుకోవడానికి ఓ కేటుగాడు వేసిన ప్లాన్ చూసి పోలీసులు ఖంగుతిన్నారు. కారు నంబర్ ప్లేటుతో మాయాజాలం చేస్తు పోలీసుల కళ్లు కప్పి తిరుగుతున్న వ్యక్తిని జూబ్లీహిల్స్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. వివరాల్లోకి వెలితే హైదరాబాద్ జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో ఆశ్చర్యపోయే ఘటన వెలుగులోకి వచ్చింది. బటన్ నొక్కితే కారు నంబర్ ప్లేట్ మారే సరికొత్త సాంకేతికతను ఉపయోగిస్తున్న వాహనాన్ని పోలీసులు పట్టుకోవడం కలకలం రేపింది. జూబ్లీహిల్స్ చిరంజీవి బ్లడ్ బ్యాంక్ సమీపంలో శనివారం రాత్రి ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక బీఎండబ్ల్యూ కారు అనుమానాస్పదంగా కనిపించింది. ఈ క్రమంలో వాహనాన్ని ఆపి డ్రైవర్‌కు బ్రీత్ అనలైజర్ పరీక్ష చేయగా, అతని ఆల్కహాల్ స్థాయి 137 బీఏసీగా నమోదైంది.

**వెనక నెంబర్ ప్లేట్ మారుతుంది:**

పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో పట్టుబడిన సదరు వాహన చోదకుడు తనను తాను గౌతమ్‌గా పరిచయం చేసుకున్నప్పటికీ, ఇతర వివరాలు పోలీసులకు ఇవ్వడానికి నిరాకరించాడు. ఈ క్రమంలో వాహనానికి ముందు నంబర్ ప్లేట్ ఒకటి, వెనక మరో నంబర్ ప్లేట్ ఉండటంతో పోలీసుల అనుమానానికి బలం చేకూరింది. వాహన పత్రాలు చూపించక పోవడంతో కారు తనిఖీ చేయగా, స్టీరింగ్ పక్కన ఏర్పాటు చేసిన బటన్ ద్వారా నంబర్ ప్లేట్లు ఆటోమేటిక్‌గా మారే విధానాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

**చేయని తప్పునకు అసలైన వాహనదారు బలి :**

చేయని తప్పునకు అసలైన వాహనదారు బలి అవుతున్నారు. నంబర్ ప్లేట్ మార్చడంతో నిబంధనలు పాటించని వాహనానికి కాకుండా వేరే వాళ్లకు చలానా వెళ్లిపోతుంది. దీంతో చలానా వెళ్లిన వాహనదారు ఇది తమ వాహనం కాదు అని ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేస్తారు. దానికి కావాల్సిన ఆధారాలను అప్‌లోడ్ చేస్తారు. ఇంతటితో ఆ చలానాను పోలీసులు డిలీట్ చేస్తారు. లేదంటే అసలైన వాహనాదారుడే ఆ బిల్లును కట్టుకోవాల్సి వస్తుంది. దీంతో చలానా విషయంలో కూడా పలు ఇబ్బందులు వాహన దారులు ఎదుర్కొంటునట్టు పోలీసులు వెల్లడిస్తున్నారు.

**చలానా ఎంట్రీలో తప్పులు :**

ఇది ఇలా ఉంటే, ఈ చాలానా విషయంలో క్షేత్రస్థాయి సిబ్బంది చేసే కొన్ని తప్పులకు సంబంధం లేని వారికి బిల్లులు వెళ్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఒక్క నంబర్ తప్పుగా ఎంటర్ చేసినా చలానా వేరే వారికి వెళ్తుంది. దీంతో పెద్ద సమస్య ఏర్పడుతుంది. ఇలాంటి ఫిర్యాదులు ఈ మధ్య వెల్లువెత్తుతున్నాయి. ఆ సమస్య నుంచి బయటపడాలంటే ఏం చేయాలో తెలుసుకునేందుకు పోలీసుశాఖ అంతర్జాలంలో ఏర్పాటు చేసిన లింక్‌పై క్లిక్ చేసి సరిచేసుకోవాలని సూచిస్తున్న, చేయని తప్పునకు, ట్రాఫిక్ పోలీసులు ఆన్‌లైన్ తప్పుడు ఎంట్రీకి తాము బలి అవుతున్నామని కొంతమంది వాహనదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి ఈ-చలాన్ జరిమానల విషయంలో పోలీసు సిబ్బంది ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు వాహనదారులు తమ ఆవేదనను వెలిబుచ్చుతున్నారు.

# యాక్సిస్ బ్యాంక్‌లో భారీ మోసం

- బ్యాంక్ మేనేజర్ చేతివాటం
- 41 విడతల్లో రూ.7 కోట్లు కాజేత
- ఎన్ఆర్ఐ ఫిర్యాదుతో వెలుగులోకి
- నిందితుని అరెస్ట్....రిమాండ్

**హైదరాబాద్,ఏప్రిల్ 12(మనం,ప్రత్యేక ప్రతినిధి):** హైదరాబాద్ నగరంలోని బేగంపేట యాక్సిస్ బ్యాంక్‌లో చోటుచేసుకున్న భారీ మోసం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఒక ఎన్ఆర్ఐ ఖాతా నుంచి సదరు బ్యాంక్ మేనేజర్ ఏకంగా ఏడుకోట్ల రూపాయాలు కాజేశాడు. ఈక్రమంలో తాను బ్యాంక్ మేనేజర్‌పై ఉంచిన నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని రూ. 7 కోట్లు కాజేసినట్లు ఎన్ఐఆర్ఐ ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు బ్యాంక్ మేనేజర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

వివరాల్లోకి వెళితే.. ఆస్ట్రేలియాలో నివసిస్తున్న ఒక ప్రవాస భారతీయుడికి బేగంపేట యాక్సిస్ బ్యాంక్ శాఖలో ఖాతా ఉంది. ఈ ఖాతాను పర్యవేక్షిస్తున్న బ్యాంక్ మేనేజర్ వెంకట్ రమణ ఎన్ఆర్ఐతో నమ్మకంగా ఉంటూ వచ్చాడు. ఈ నేపథ్యంలో సదరు ఎన్ఐఆర్ సంతకాన్ని ఫోర్జరీ చేస్తూ, చెక్కుల సాయంతో విడతల వారీగా డబ్బులు డ్రా చేయడం మొదలుపెట్టాడు.అయితే నిందితుడు వెంకట్ రమణ ఒక్కసారిగా కాకుండా, ఎవరికీ అనుమానం రాకుండా 41 విడతల్లో మొత్తం 7 కోట్ల రూపాయలను కాజేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ స్కామ్‌లో బ్యాంక్ మేనేజర్‌తో పాటు అదే బ్యాంక్‌లో పనిచేస్తున్న మరికొందరు కింది స్థాయి సిబ్బంది ప్రమేయం కూడా ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. తన ఖాతాలో డబ్బులు మాయమైనట్లు గుర్తించిన ఎన్ఆర్ఐ 2024లోనే పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న నిందితుడు బ్యాంక్ మేనేజర్ వెంకట్ రమణ పరారయ్యాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణకు రావాలని నోటీసులు ఇచ్చినా, నిందితుడు వెంకట్ రమణ తప్పించుకుని తిరుగసాగాడు.

దీంతో నిందితుడి కోసం గాలింపు చేపట్టిన పంజాగుట్ట పోలీసులు, ఎట్టకేలకు అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో నిందితుడికి సహకరించినట్లు భావిస్తున్న మరో ఇద్దరు బ్యాంక్ ఉద్యోగులు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వారి కోసం పోలీసులు గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.

# గంట..గంటకో పేమెంట్

## ఆర్‌బీఐ నయా రూల్

## సైబర్ నేరాలకు ఇక చెల్లుచీటీ

## యూపీఐ పేమెంట్లలో గంట ఆగాల్సిందే

## అందుబాటులోకి కిల్ స్విచ్ ఫీచర్

## మే 8 వరకు ప్రజాభిప్రాయ సేకరణ




**హైదరాబాద్,ఏప్రిల్ 12 (మనం న్యూస్):** దేశంలో యూపీఐ పేమెంట్లు స్మార్ట్ ఫోన్ ద్వారా సెకన్లలో చేస్తున్నారు. అయితే అదే సమయంలో సైబర్ మోసాలతో వేలాది మంది మోసపోతున్నారు. తమ డబ్బునుతిరిగి పొందలేకపోతున్నారు. ఈక్రమంలో దేశ వ్యాప్తంగా గడిచిన ఐదేళ్లలో డిజిటల్ మోసాలు 10 రెట్లు పెరిగినట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన నివేదికలో పేర్కొంది.దీంతో డిజిటల్ మోసాలను అరికట్టేందుకు ఆర్‌బీఐ కొత్త ప్రతిపాదనలు తీసుకొచ్చింది. ప్రస్తుతం ఎవరికైనా యూపీఐ ద్వారా డబ్బులు పంపిస్తే క్షణాల్లోనే వారి ఖాతాలోకి ఆ డబ్బులు జమ అవుతుంటాయి. ఇకపై రూ.10,000 మించి పంపించినప్పుడు ఖాతా నుంచి ఖాతాకు జరిగే బదిలీలు ఒక గంట ఆలస్యం అవుతాయి. అంటే మీరు పంపించే డబ్బు వెంటనే మీ ఖాతా నుంచి కట్ అయి అవతలి వ్యక్తికి అందదు. ఆ సమయంలో కస్టమర్ ఖాతా నుంచి తాత్కాలికంగా డెబిట్ అవుతుంది. ఒక వేళ పొరపాటున లేదా మోసపూరితంగా డబ్బు కట్ అయినట్లు తెలిస్తే ఆ గంట లోపు ట్రాన్సాక్షన్ రద్దు చేసుకునేందుకు అవకాశం లభిస్తుంది. పెద్ద మొత్తంలో జరిగే లావాదేవీలకే ఈ కొత్త రూల్స్ తీసుకురానున్నారు. దీంతో పొరపాటున లేదా మోసపూరితంగా డబ్బులు ఇతరుల ఖాతాల్లోకి బదిలీ అయినట్లు గుర్తిస్తే వెనక్కి తీసుకునేందుకు అవకాశం లభించనుంది.

**అదనపు భద్రతా:**

ఈ కొత్త మార్పులతో పాటు కిల్ స్విచ్ అనే కొత్త ఫీచర్ ను తీసుకొచ్చే ఆలోచనలో ఆర్‌బీఐ ఉంది. ఫోన్ పోయినా, బ్యాంక్ ఖాతా హ్యాక్ అయినట్లు అనుమానం వచ్చినా ఒక్క క్లిక్ తో మీ డిజిటల్ పేమెంట్ల పద్ధతులన్నింటినీ వెంటనే నిలిపివేసేందుకు ఈ కొత్త కిల్ స్విచ్ ఫీచర్ అవకాశం కల్పిస్తుంది. ఈ కొత్త ప్రతిపాదనలపై మే 8వ తేదీ వరకు అభిప్రాయాలు సేకరించేందుకు ఆర్‌బీఐ కసరత్తు మొదలు పెట్టింది. సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల భద్రత కోసం రిజర్వ్ బ్యాంక్ ఆ తర్వాత ఈ నిభందనను అధికారికంగా అమలులోకి తీసుకురానుంది. 70 ఏళ్ల వయసు దాటిన వారు రూ.50 వేలకు మించి డబ్బులు పంపించినప్పుడు ట్రస్టెడ్ పర్సన్ ఆమోదాన్ని తప్పనిసరి చేయాలని చూస్తున్నారు.దీని ప్రకారం వృద్ధులు పెద్ద మొత్తంలో డబ్బులు పంపితే వారి నామినీకి లేదా బంధువులకు ఒక హెచ్చరిక వెళ్తుంది.

వారు ఆమోదిస్తేనే ఆ పేమెంట్ పూర్తవుతుంది. సైబర్ నేరాలలో ఎక్కువగా వయసు మళ్లినవారు, దివ్యాంగులు ఉండడంతో అదనపు భద్రతా వ్యవస్థను తీసుకురావాలని యోచిస్తున్నారు. అలాగే ఈ ఫీచర్ అవసరం లేదనుకునే వృద్ధులకు సైతం ఆప్షన్ ఇవ్వనున్నారు.

# ప్రభుత్వ కళాశాలలో అత్యుత్తమ ఫలితాలు



**రంగారెడ్డి ఏప్రిల్ 12(మనం న్యూస్):** ఇంటర్మీడియట్ ఫలితాల్లో రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఘన విజయాన్ని సాధించారు. బైపిసి ద్వితీయ సంవత్సరం విద్యార్థిని యశస్విని 1000 మార్కులకు గాను 975 మార్కులు సాధించి కళాశాల టాపర్గా నిలిచింది.ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని నాజియా ఖాతూన్ 1000 మార్కులకు గాను 970 మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచింది.

సీఈసీ లో ఆర్. నందిని 920/1000 మార్కులతో ప్రథమ స్థానం , హెచ్ ఈసీ లో మహేష్ 696/1000 మార్కులతో ప్రథమ స్థానం , ఏ అండ్ టి లో ఎం. శ్రీకాంత్ 962/1000 మార్కులతో అగ్రస్థానంలో నిలిచాడు. మొత్తం కళాశాలలో 65 శాతం ఉత్తీర్ణతసాధించినట్లు ప్రిన్సిపల్ అనురాధ తెలిపారు. విద్యార్థుల ఈ విజయానికి అధ్యాపకుల కృషి ఎంతో దోహదం చేసిందని ప్రిన్సిపాల్ అనురాధ తెలిపారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు ఘనంగా సన్మానించారు.

# శిక్షలు పడితేనే.. నేరాలు తగ్గుతయ్

## సీపీ, ఎస్‌పీ,ఎస్‌హెచ్‌ఓలకు డీజీపీ ఆదేశాలు

**హైదరాబాద్,ఏప్రిల్ 12(మనం,ప్రత్యేక ప్రతినిధి):** రాష్ట్రంలో తీవ్ర నేరాల కేసులకు సంబంధించి కీలక ఆధారాలను సేకరించి ఆయా కేసులోని నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని డీజీపీ రాష్ట్రంలోని సీపీలకు, అన్ని జిల్లాల ఎస్పీలకు ఆదేశాలిచ్చారు. రాష్ట్రంలోని తీవ్రనేరాలతో పాటు పెండింగ్ కేసులపై జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లకు డీజీపీ కీలక ఆదేశాలిచ్చారు. సమాజంలో ప్రభావం చూపే తీవ్ర నేరాలలో నిందితులకు కఠిన శిక్షలు పడితేనే రాష్ట్రంలో నేరాల శాతం తగ్గుముఖం పడుతుందని డీజీపీ తేల్చిచెప్పారు.

ముఖ్యంగా పోక్సో, మహిళలపై నేరాలకు సంబంధించిన కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా ప్రతి కేసు దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఇందుకు సంబంధించి డీజీపీ ఆఫీస్‌లో ప్రత్యేక ఇన్వెస్టిగేషన్ సెంటర్లో అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. కీలక కేసుల్లో శిక్షల శాతం పెంచడానికి పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా న్యాయ నిపుణులను సంప్రదించాలని సూచించారు. కీలక, తీవ్ర కేసులలో నేరస్థులకు శిక్ష పడితే క్రమేణ క్రైం రేట్ తగ్గుతుందని, నేరస్థులకు శిక్షలు పడేలా అన్ని కోణాల్లో కేసుల పరిశోధన చేయాలన్నారు. నేరాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు పడినప్పుడే ప్రజల్లో పోలీసు శాఖపై నమ్మకం పెరగడంతో పాటు ఆయా పోలీసులకు మంచి పేరు వస్తుందన్నారు. ముఖ్యంగా ప్రతివారం పోలీస్ స్టేషన్‌లోని కోర్ట్ డ్యూటీ ఆఫీసర్స్, ఎస్‌హెచ్‌ఓలు సమావేశం ఏర్పాటు చేసుకోవాలన్నారు. కీలక కేసులకు సంబంధించి కోర్టులో ట్రయిల్ నడిచే సమయంలో పోలీస్ అధికారులు నిందితులకు శిక్ష పడేలా ఆయా కేసులలోని సాక్షులను మోటివేట్ చేయాలని సూచించారు.

**ఓఈలను త్వరితగతిన :**

కీలక కేసులకు సంబంధించి పోలీసు డిపార్ట్మెంట్ కు సంబంధించిన ఓరల్ ఎంక్వయిరీలను త్వరగా పూర్తి చేయాలని డీజీపీ ఆదేశాలిచ్చారు. గంజాయి రవాణా, విక్రయించే వ్యక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసి, ఎక్కడికక్కడ కేసులు నమోదు చేసి సమూలంగా నిర్మూలించాలని చెప్పారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించే పోలీసు సిబ్బందికి అవార్డులు, రివార్డులు అందిస్తున్నామని, ప్రతీ ఒక్కరూ తమ ప్రతిభను చూపి వాటిని దక్కించుకోవాలన్నారు. అదేవిధంగా అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలని, పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులోఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతో పాటు పూర్తి పారదర్శకంగా కేసును ఇన్వెస్టిగేషన్ చేయాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు చేయాలి తద్వారా చట్టపరిధిలో నిందితులకి కఠినమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. తీవ్ర నేరాలకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానంతోపాటు ఫోరెన్సిక్ సైన్స్ సహాయంతో కీలక ఆధారాలను కోర్టులకు సమర్పించాలన్నారు.

**క్రైం కట్టడికి :**

రాష్ట్రంలో కీలక నేరాలలో నిందితులకు తగిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడంలో పోలీసులు సమిష్టి కృషి చేయాలని డీజీపీ ఆదేశాలిచ్చారు. నేరాలు చేయాలంటే నేరస్థులు భయపడేలా చర్యలు ఉండాలని తెలిపారు. నేరం జరిగిన వెంటనే ఆయా నేరాలు జరుగక ముందే పోలీసులు అప్రమత్తం కావాలని, ముఖ్యంగా వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్ల వారీగా వాహనాల దొంగలు, చైన్ స్నాచర్స్, గంజాయి అక్రమ రవాణా, నిల్వ, విక్రయించే వారితో పాటు వినియోగించే వారి జాబితా తయారు చేయాలన్నారు.

అలాగే గుడుంబా తయారు చేసేవారు, గుడుంబా తయారికి బెల్లం రవాణా చేసే వారిపై ఉక్కుపాదం మోపాలన్నారు. అలాగే క్రికెట్ బెట్టింగ్, కల్తీ ఆహారం తయారీ, అనధికారిక చిట్‌ఫండ్, ఆర్థిక నేరాలకు పాల్పడే వారి వివరాలను సేకరించాలన్నారు. ఇందులో భాగంగా ప్రతీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎప్పటికప్పుడు ఎస్‌హెచ్‌ఓలు వారి పరిధిలో ఏం జరుగుతుందన్న సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలీసు శాఖలో ప్రతి ఒక్కరు తాము చేసే విధులపై పూర్తి అవగాహన కలిగిఉండాలని సూచించారు. ఏదైనా సంఘటన జరిగిన వెంటనే ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిలు అదుపులో ఉండేలాగా చూడాలని, ఈ క్రమంలో సమస్యలకు కారకులైన వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆదేశాలిచ్చారు.

# ఆశా భోంస్లే కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)



విషయం తెలిసిందే. ఆమె వయసు రీత్యా పరిస్థితి కాస్త ఆందోళనకరంగా ఉందనేలా వార్తలు వచ్చినప్పటికీ, ఆమె కోలుకుంటారని అంతా భావించారు. ప్రధాని మోడీ కూడా ఆమె సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ప్రార్థించారు. కానీ, ఇంతలోనే ఆమె అనంతలోకాలకు చేరుకున్నారు. ఆమె మరణ వార్త తెలిసిన సినీ, రాజకీయ ప్రముఖులెందరో ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నారు.

**ఆశా మరణవార్త తీవ్రంగా కలచి వేసింది : ప్రధాని మోడీ**

భారతదేశపు అత్యంత ప్రసిద్ధ, బహుముఖ గాత్రాలలో ఒకరైన శ్రీమతి ఆశా భోంస్లే గారి మరణవార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. దశాబ్దాల కాలం పాటు సాగిన ఆమె విశిష్ట సంగీత ప్రయాణం మన సాంస్కృతిక వారసత్వాన్ని సుసంపన్నం చేయడమే కాకుండా, ప్రపంచవ్యాప్తంగా లెక్కలేనన్ని హృదయాలను తాకింది. ఆత్మను కదిలించే మధుర గీతాల నుంచి ఉత్సాహభరితమైన స్వరకల్పనల వరకు, ఆమె స్వరం ఎప్పటికీ మరువలేని అద్భుత ప్రకాశాన్ని మోసుకొచ్చింది. ఆమెతో నేను జరిపిన సంభాషణల జ్ఞాపకాలను ఎప్పటికీ గుర్తుంచుకుంటాను. ఆమె కుటుంబ సభ్యులకు, అభిమానులకు, సంగీత ప్రియులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఆమె భవిష్యత్ తరాలకు నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటారు. అలాగే ఆమె పాటలు ప్రజల జీవితాల్లో ఎప్పటికీ ప్రతిధ్వనిస్తూనే ఉంటాయి..

**ఆమె ప్రతిభ.. ఆమె గానం చిరస్మరణీయం: సీఎం రేవంత్ రెడ్డి**

''ప్రముఖ గాయని, జాతీయ పురస్కార గ్రహీత, పద్మ విభూషణ్ ఆశా భోస్లే గారు మరణించారన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. భారతీయ సంగీత రంగానికి ఆమె అందించిన విశిష్ట సేవలు, దశాబ్దాల పాటు పలు భాషల్లో ప్రదర్శించిన అపూర్వ ప్రతిభ చిరస్మరణీయం. ఆమె మరణం దేశంలోని సాంస్కృతిక, కళారంగాలకు తీరని లోటు. ఆశా భోస్లే గారి మరణం పట్ల ఆమె కుటుంబ సభ్యులకు, అభిమానులకు, సంగీత ప్రపంచానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను..''

# ఇంటర్‌లో బాలికలదే హవా

(మొదటి పేజీ తరువాయి)

హాజరు కాగా.. 3,58,490 మంది (70.34శాతం) ఉత్తీర్ణులయ్యారు. బాలికల ఉత్తీర్ణత శాతం 78.65గా ఉండగా.. బాలుర ఉత్తీర్ణత 62.50 శాతంగా నమోదైంది.

ప్రథమ ఇంటర్లో 66.20 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. జనరల్లో 66.94% మంది, ఒకేషనల్లో 59.30% మంది ఉత్తీర్ణత సాధించారు.

ద్వితీయ ఇంటర్లో 75.34శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. జనరల్లో 75.61%, ఒకేషనల్లో 72.71%గా ఉంది.

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం బాగానే ఉంది. బీసీ వెల్ఫేర్ కళాశాలల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్లో 86శాతం (జనరల్) ఉత్తీర్ణత నమోదు కాగా.. ఒకేషనల్లో 96శాతంగా ఉంది. ద్వితీయ ఇంటర్లో (జనరల్) 90శాతం నమోదు కాగా.. ఒకేషనల్లో 98శాతంగా ఉంది.

కేజీబీవీల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్లో 72శాతం, ఒకేషనల్లో 86శాతం ఉత్తీర్ణత కాగా.. సెకండ్ ఇయర్లో 82శాతం, ఒకేషనల్లో 94శాతంగా ఉంది.

ప్రైవేటు అన్ ఎయిడెడ్ కళాశాలల్లో ప్రథమ సంవత్సరంలో (జనరల్) 77శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. ఒకేషనల్లో 65శాతంగా ఉంది. ద్వితీయ ఇంటర్లో 71శాతం (రెగ్యులర్) ఉత్తీర్ణత నమోదు కాగా.. ఒకేషనల్లో 51శాతంగా ఉంది.

# ప్రాణాలు తీసిన...పరీక్షలు

## ముగ్గురు ఇంటర్ విద్యార్థుల ఆత్మహత్య

## ఫేయిల్ అవుతానని భయంతో ఓ విద్యార్థి బలవన్మరణం

## పరీక్షలలో పాస్ అయిన వైనం



**హైదరాబాద్,ఏప్రిల్ 12(మనం,ప్రత్యేక ప్రతినిధి):** ఇంటర్ ఫలితాల వేళ రాష్ట్రంలో తీవ్ర విషాదం నెలకొంది. పరీక్షల్లో ఫెయిల్ కావడంతో ఇద్దరు, ఫెయిల్ అవుతాన్న భయంతో ఒకరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. వివరాల్లోకి వెళితే.. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రాంపల్లి గ్రామానికి చెందిన గంగదేవుల్ల అక్షాంత్ ఇటీవల ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు రాశాడు. కానీ పరీక్షలు సరిగ్గా రాయలేదని భయపడ్డాడు. ఈ క్రమంలోనే రెండు రోజుల కింద మధిరలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే ఆదివారం ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఫలితాలను చెక్ చేయగా అన్ని సబ్జెక్టులు పాస్ కావడం గమనార్హం. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 470 మార్కులకుగానూ 347 మార్కులు సాధించిన బీ గ్రేడ్‌లో ఉత్తీర్ణుడయ్యాడని, ఫెయిల్ అవుతాననే భయంతో అక్షాంత్ ఆత్మహత్య చేసుకున్నాడని తల్లిదండ్రులు విలపిస్తున్నారు. అలాగే ఫెయిల్ అయ్యాననే మనస్థాపంతో ఆదిలాబాద్ జిల్లాలో విద్యార్థిని సూసైడ్ చేసుకోవడం విషాదాన్ని నింపింది. ఉట్నూర్ మండలం దంతనపల్లికి చెందిన జిల్లపెల్లి సౌజన్య (17 ) ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. జిల్లపెల్లి సౌజన్య ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో రెండు సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యింది. పరీక్షల్లో ఫెయిల్ అయ్యాననే ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య చేసుకుంది. కూతురు చనిపోవడంతో దల్లిదండ్రులు కన్నీరుమున్నీరు అవుతున్నారు. ఫెయిల్ అయితే మళ్లీ రాసేదానివి.. ఎందుకింత పని చేశావమ్మా.. అంటూ బోరున విలపిస్తున్నారు.

**ఉరేసుకుని :**

ఏపీలోని వెల్దుర్తి మండలం మంగళపర్తికి చెందిన ఓ విద్యార్థి పరీక్షలలో ఫెయిల్ ఆయ్యానని మనస్థాపంతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చాకలి సాయిలు-నాగమణి దంపతుల కుమారుడు సాయిరాం (17) హైదరాబాద్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరం సీఈసీ చదువుతున్నాడు. ఇటీవల పరీక్షలు రాసిన సాయిరాం, ఆదివారం విడుదలైన ఫలితాలలో రెండు సబ్జెక్టుల్లో ఫెయిల్ అయినట్లు తెలిసింది. ఈ విషయాన్ని తట్టుకోలేక తీవ్ర మనస్థాపానికి గురైన సాయిరాం ఇంట్లో దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సాయిరాం కుటుంబ సభ్యులు సోదరి మహేశ్వరి వివాహ ఏర్పాట్ల కోసం హైదరాబాద్ వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మరో వారం రోజుల్లో కుమార్తె వివాహం ఉండగా, ఏకైక కుమారుడు ఆత్మహత్య చేసుకోవడంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది.

## నిజం చెప్పాలంటే..!!

నువ్వున్నా, లేకున్నా..
మనం మాట్లాడుకున్నా, లేకున్నా..
నేను నీకు కనిపించినా
నువ్వు నాకు కనిపించకపోయినా
రోజులు అలా దొరిలిపోతుంటాయ్

ఏదీ ఆగదు నీ (నా) కోసం
ఉదయం బానుడు
వస్తున్నాడు, వెళుతున్నాడు
రాతిరికి చంద్రుడు
వస్తున్నాడు, వెళుతున్నాడు
పగలు మండుటెండ
నిప్పులు విసురుతుంది

నీ పేరు, ఊరు మారలేదు
నువ్వు తినే తిండి మారలేదు
నువ్వు నడిచే దారి మారలేదు
నిద్రించే పరుపు మారలేదు

ఎంత దాచినా వేధించే వేదనలతో
తడిచిముద్దయ్యే నీ దిండు మారలేదు
నిన్ను చూసి వెక్కిరించే
నీ ఒంటరితనం మారలేదు
నవ్వుతూ నలుగురిలో
కలిసిపోయే నీ గుణం మారలేదు

మారిందల్లా నీ మనసే...
ఏదో జరిగిపోయిందన్న భ్రమను
మరింతగా పెంచుకోకు... మరి
తెంచుకుపోయే బంధాలే భువిపై అన్నీ..
గుండెలో ఉంచుకొని కుమిలిపోయేంత
సమయమెవ్వరికీ లేదిక్కడ..!!
నిజం చెప్పాలంటే..!!
నువ్వో అవసరానివి...
అవకాశానివి.. అంతే..
నీకెంత బలగమున్నా....
నీ కాడి పట్టుకుని నాలుగు
కన్నీటి బొట్లు రాలుస్తారే కానీ,
ప్రేమను పంచావు కదా అని
కలిసి బూడిదవ్వరు...
ఇది నిజం.. పచ్చి నిజం...

**- వాసి జ్యోత్స్న**
9866843005

# 'ప్రతీక' కవిత్వం హృదయ స్పందన



కవిత్వం కేవలం భాషా రూపమే కాదు, అది భావం, అనుభూతి, లయ, ప్రతీక, అంతర్లీనంగా వున్న అర్థాల సమ్మే ళనం. కవిత్వం అంటే ఏమిటి అంటే కేవలం ఒక్క మాటలో చెప్పలేం. కొందరికి అది ఉప్పొంగిన ఆత్మవెలుగు. మరికొందరికి సామాజిక దుఃఖం. ఎవరి నిర్వచనమూ సంపూర్ణం కాదు. ఒకదానికొకటి విరుద్ధం కూడా కాదు. అనేక నదులు కలిసినట్టు అవన్నీ కలిసి కవిత్వం అనే ఒక విస్తారమయిన సముద్రం ఏర్పడుతుంది. కవి హృదయంలోంచి వెలిబుచ్చిన భావం,ఉద్వేగం, దుఃఖం ఆనందం ఆ కవిత పాఠకుడి మనసులో మ్రోగిన ప్రతిధ్వని అదే కవిత్వానికి అసలయిన నిర్వచనం.

కవి వ్యక్తీకరించిన ఒక భావం చదువరి అంతర్లోకాల్లోకి చేరాలంటే మొదట అది కళ్ళని తర్వాత మనసుని తాకాలి. అర్థం కావాలి, మనసుకు హత్తుకోవాలి తనలోపల అంతర్లీనం అవ్వాలి. ఇదంతా జరగాలంటే కవి తన కవిత్వాన్ని వివిధ సాధనాల ద్వారా వ్యక్తీకరిస్తాడు. అందులో ముఖ్యమయిన సాధనం 'ప్రతీక'. ఆ ప్రతీక దృశ్యరూపణ అనేది కవిత్వంలోని అత్యంత కీలకమైన కళాత్మక సాధనం. దానికి పాఠకుడి ముందు ప్రపంచాన్ని ప్రత్యక్షంగా నిలబెట్టే శక్తి వుంటుంది. నిజానికి కవి తన మాటలకు రంగులు వేసి,శబ్దాలు జోడించి, స్పర్శలు కలిపి పాఠకుడి ఊహా లోకంలో ఒక ప్రత్యేక అనుభవాన్ని నిర్మిస్తాడు. అందుకే Imagery అనేది కేవలం 'చిత్రణ' కాదు. అది కవిత్వ హృదయ స్పందన. ప్రతీక కవితకు జీవం పోస్తుంది పాఠకుడిని భావాను భూతికి దగ్గర చేస్తుంది. కవిత అర్థాన్ని మాత్రమే కాదు అను భూతినీ పంచుతుంది అంతేకాదు పాఠకుడిలోని ఊహాశక్తిని మేల్కొల్పుతుంది. కవిత్వాన్ని స్మరణీయంగా ఉంచుతుంది. కవిత్వం చదివిన తర్వాత మనం గుర్తుంచుకునేది కథ కాదు ఒక దృశ్యం, ఒక భావం, ఒక రంగు, ఒక శబ్దం. ఇవన్నీ ప్రతీకల వల్లనే సాధ్యమవుతుంది.

కవిత్వం ప్రాథమిక లక్ష్యం భావాలను, అనుభూతులను, జీవిత అనుభవాలను అత్యంత సున్నితమైన రూపంలో వ్యక్త పరచడమే అయినప్పుడు ఈ భావాలు పాఠకుడి హృదయానికి చేరడానికి, వాచకుడి ఊహా ప్రపంచంలో నిలవడానికి కేవలం పదాలు మాత్రమే సరిపోవు. కవి రాసే పదాలు ఒక దృశ్య రూపాన్ని సృష్టించినప్పుడు అంటే పాఠకుడి మనసులో ఒక 'చిత్రం' వంటి స్పష్టమైన అనుభూతి మెదిలినప్పుడు అదే ప్రతీక (దృశ్యరూపణ లేదా Imagery). ఇది కవిత్వానికి ప్రాణభూతం, కళాత్మక రసాస్వాదనకి తొలి మెట్టు కూడా..

కవితలో భావాలను మనిషి లోపలి ఐదు ఇంద్రియాల ద్వారా అనుభవించేటట్లు చేసే స్పష్టమైన సాధనం ప్రతీక (Imagery). అది పాఠకుడి ఊహా శక్తిని రెచ్చగొట్టే వర్ణన.

సరళంగా చెప్పుకుంటే చూసే, వినే, ముక్కుతో పసిగట్టే వాసన, రుచి చూసే, స్పర్శించే అనుభూతులను పాఠకునికి కలిగించే భాషననే ప్రతీక అంటారు.

నిజానికి ఈ ఇమేజరీ కవి వ్యక్తం చేసే భావాలను అమూర్తం నుండి సాక్షాత్కారానికి తీసుకువస్తుంది. ఇంకొంచెం వివరంగా చెప్పుకుంటే కవిత్వంలో మొత్తంగా సాహిత్యంలో ప్రతీక అనేది భావాలను ప్రత్యక్ష ద శ్యాలుగా మార్చే శక్తివంతమయిన కళా రూపం. ప్రక తిని వర్ణించినా, సంఘటనను చెప్పినా, ఒక వేదనను రేకెత్తించినా కవి పాఠకుడికి 'చూపించడం' లక్ష్యంగా పెట్టుకుంటాడు. ఇలా దృశ్యమానం చేసే సాధించే భాషా శైలిలో ప్రతీకలు ప్రధాన భూమికను పోషిస్తాయి.

ఉదాహరణకు: మంచుకొండల వెనుక సూర్యుడు రాగి రంగు నీటిపట్టీలా విరిగి పోయాడు. అనే కవితా పంక్తిలో సూర్యాస్తమయం కేవలం ఒక సత్యం కాదు, అది మన కళ్లకెదురుగా తెరుచుకునే దృశ్యం. అనేకమంది కవులు అనేక రకాల ప్రతీకలని వాడుతారు. తమ ఊహలకు ఆలోచనలకు అనుభూతులకు రూపాన్నిస్తూ ప్రతీకలని తమ రచనల్లో ధ్వనిస్తారు. కవిత్వంలో ప్రతీక అనేది కేవలం దృశ్యానుభూతికి మాత్రమే పరిమితం కాదు. మనం ఐదు ఇంద్రియాలతో అనుభవించే ప్రపంచాన్ని భాషలో ప్రతిఫలించే పద్ధతి ఇది. వాటిల్లో 7 ప్రధానమయినవి. వాటిని గురించి వివరంగా పరిశీలిస్తే

మొదటిది దృశ్య ప్రతీకలు (Visual Imagery) మన కంటికి కనిపించే దృశ్యాలను పదాలతో చిత్రించడం తెలుగు ఆధునిక కవుల్లో శివారెడ్డి, శేషేంద్ర, ఇస్మాయిల్ ఈ శైలిని విస్త తంగా వినియోగించారు.

ఒక ఉదాహరణ చెప్పుకుంటే పెద్ద బండ రాయి పైన పడ్డ/ ఆ నీడ ఎవరిది?/ అలా నడిచిపోతున్న కాలానిదా. ఇంటి ముందు వేపచెట్టు/ స్కూలురోజుల్లో/ ఉదయాన్నే గుడ్ మార్నింగ్/ సాయంత్రం గుడ్ ఈవెనింగ్/ రాత్రి గుడ్ నైట్ చెప్పి తానూ నిద్రపోయేది..



ప్రతీకలలో రెండవది 'శ్రవణ అనుభూతి' (Auditory Imagery). మన చుట్టూరా వినబడే శబ్దాల్ని, స్వరాల్ని, నినాదాల్ని కవితల్లో వర్ణించడం.

ఉదాహరణగా చూస్తే: వానజల్లులలో పిల్లల నవ్వులు తట్టుతట్టుమంటూ పలికాయి.

మరో కవి ఇట్లా అంటున్నాడు 'గది నిండా నిశ్శబ్దం/ మది నిండా మౌనం/ అందులో నీ పేరు ధ్వనిస్తోంది'. మరో కవి శ్రవణ ప్రతీకలని ఇట్లా వాడాడు అట్లా చూస్తూ చూస్తూ ఉండగానే/ కళ్ళు చెమర్చాయి/ కన్నీటిలో ముంచిన అక్షరాల్ని కాగితం పై నాటుతూ పోయాను/ పచ్చని పైరు మొలకెత్తింది/ కాగితం పరవశించింది/ వాక్యం నృత్యం చేసింది ఇక్కడ కాగితం పరవశించడం, వాక్యం నృత్యం చేయడం శ్రవణ ప్రతీకలే.

ఇక మూడవ రకం ప్రతీక 'స్పర్శ అనుభూతి' Tactile Imagery ఇది చలితో, వేడితో, మృదుత్వంతో లేదా ఏదయినా స్పర్శతో కలిగే భావన. ఉదాహరణ: గాలి విసురుగా తాకింది/ చెట్టు గజ గజా వణికింది/ నా మనసు విల విల లాడింది.

ఇక నాలుగవది వాసన/ సువాసన అనుభూతి (Olfactory Imagery): కవితల్లో గుభాలించే పూల వాసన, నేల వాసన, వంటింటి వాసన మొదలైనవి. ఉదాహరణ: మొదటి వర్షపు చినుకుల్లో మట్టి మురిపెం వాసన

మరోటి.. అందమయిన ఒక గుబాళింపు/ మొక్క గుర్తుపెట్టుకుంది/ మనమే మర్చిపోతాం. పక్కింట్లో కొత్త జంట ఎడమొఖంపెడ మొఖం/ ఇద్దరినడుమా/ ఓ సుగంధపు ఆగరొత్తీ వెలిగించాలి

అయిదవ రకం ప్రతీక 'రుచుల అనుభూతి' (Gustatory Imagery): తీపి, నీరసం, పులుపు, చేదు ఇలాంటి రుచుల ఆధారంగా రాసిన కవితలు.. ఉదాహరణ: పండిన మామిడి తీపి పెదవులపై కరిగిపోయింది. చిగురుటాకుల పచ్చి వాసన గాలిలో నిండిపోయింది. పాత జ్ఞాపకం గుర్తుకు రావడంతో అతని హృదయం ఒక్కసారిగా బిగుసుకుంది. ఊపిరాడని దాహం/ ఆకాశంలో మేఘం పేలింది/ నేల ఫక్కున నవ్వింది.

ఆరవ రకం ప్రతీక చలనం లేదా చలన శక్తి (Kinesthetic Imagery): కవులు తమ రచనల్లో ఆటలు, పరుగులు, కదలికలు లేదా వేగం లాంటివి ఉపయోగించడం. ఉదాహరణ: గాలిని చీల్చుకుంటూ చిన్నపాప పరిగెత్తింది. మరికొన్ని.. పచ్చీసు అష్టాచెమ్మా / చార్ పత్తా ఒనగుంటలు/ ఒటీటీ సిక్సర్ కొట్టింది. బతుకు ప్రయాణంలో /ఎందరో స్నేహితులు/ ఎవరి స్టేషన్లో వాళ్ళు దిగి పోయారు

ఇక ఏడవ రకం ప్రతీక 'అంతర్గత భావాల ప్రతీకలు' (Organic Imagery): భయం, ఆకలి, నొప్పి, అలసట, తియ్యని ఆనందం ఇవన్నీ కవితాంశాలే అవుతాయి.

ఉదాహరణ: తనలోనెక్కడో ఒక ముడిపట్టు వేదన తిరిగి కదిలింది. మరో ఉదాహరణ కాలం తోసుకెల్తుంది/ తీరం ఆహ్వానిస్తుంది/ అలలు సుఖదుఃఖాల్లా పరామర్శిస్తాయి. ఇలా ప్రతిభావంతులయిన అనేకమంది కవులు తమ కవితల్లో ప్రతీకలని అదుదతేంగా హృద్యంగా వాడతారు. ఇంత గొప్ప ప్రతీకలు ఎట్లా వస్తాయి మీకు అని ఓ కవిని అడిగితే 'ఇవేవీ మన చుట్టూ ఉండేవే.. అందరూ చూసేవే ఎండా, వెన్నెల, పువ్వులు పర్వతం సంతోషం దుఃఖం అన్నీ అందరమూ చూస్తున్నవే కాని వారిని మనం ఎట్లా స్వీకరిస్తున్నాం అన్నదే ప్రధానం. చంద్రున్ని ఆకాశాన్నే అందరమూ చూస్తాం కానీ అవి ఎప్పుడూ ఒకేలా వుండవు. ఏ రోజుకా రోజు మారి పోతూవుంటాయి. కవి అనేవాడు ఆ మార్పును గమనించాలి, ఫీలవ్వాలి. అంతేకాదు ఆ భావాన్ని కాగితం మీద పెట్టాలి. అదే ప్రతీకలని స్వీకరించడం ఫలితంగానే కవితలు గొప్పవి అవుతాయి' అన్నాడు. రాయాలనుకున్న వాళ్ళు తమ మెదడుని మనసుని విశాలంగా విప్పార్చి ఉంచాలి అప్పుడే మంచి ప్రతీకాత్మక కవిత్వం వస్తుంది.

**- వారాల ఆనంద్**
9440501281

# విశాల విశ్వ వీక్షణం 'గిరి గమనం'



ప్రయాణం అనేది మనిషికి విశాల దృక్పథాన్ని, జీవనసత్యాన్ని నేర్పుతుంది. ఒక మహిళ, అదీ అరవై ఏళ్ళు పైబడిన విశ్రాంత ఉపాధ్యాయిని. దేశంలోని అత్యంత ప్రమాద కరమైన, దుర్గమమైన ప్రాంతాలను ఒంటరిగా, బృందాలతో కలిసి పర్యటించి, ఆ అనుభ వాలను అక్షరబద్ధం చేయడం సామాన్యమైన విషయం కాదు. గిరిజ పైడిమర్రి రచించిన 'గిరిగమనం' సరిగా ఇటువంటి ఒక అద్భుతమైన యాత్రా కథనాల సమాహారం. ఈ పుస్తకం కేవలం పర్యాటక ప్రదేశాల వర్ణనకే పరిమితం కాలేదు.. ఇది ఒక మహిళ అస్తిత్వ పోరాటానికి ఆమెలోని సామాజిక స్పృహకు ప్రకృతిప్రేమకు, మరియు అచంచలమైన ధైర్యసాహసాలకు సజీవ సాక్ష్యంగా నిలుస్తుంది. 22 విభిన్న యాత్రాకథనాలతో కూడిన ఈ పుస్తకం, మేఘాలయలోని ప్రాణసంకట మైన వెదురు వంతెనలనుండి, రాజస్థాన్ ఎడారుల వరకు, అండమాన్ జైలు నుండి, కాశీ వీధుల వరకు పాఠకులను చేయి పట్టుకుని నడిపిస్తుంది. మన మనోనేత్రంతో అవన్నీ చూపిన భావన కలిగిస్తుంది. ఈ సమీక్షలో రచయిత్రి గిరిజ పైడిమర్రి సాహిత్య వ్యక్తీకరణలు, స్త్రీవాద సిద్ధాంతాలు, సామాజిక సంక్షేమ-భావ జాలం, మరియు ఆమె ప్రయాణాల్లో ప్రదర్శించిన అసాధారణ ధైర్య సాహసాలను లోతుగా విశ్లేషిద్దాం.

గిరిజ రచనలోఒక సహజత్వం, పాఠకులను కట్టిపడేసే ఆకర్షణ కనిపిస్తుంటి. ఆమె భాష సరళమైనది, కాని భావం అత్యంత లోతైనది. ప్రకృతిని వర్ణించడంలో ఆమెకలం అద్భుతాలు చేస్తుంది. మేఘాలయలోని జలపాతాలను చూసి 'జలపాతం మీద ఇంద్ర ధనస్సు ప్రతిబింబించి మనోహరంగా కనిపించే సుందర దృశ్యం' అని, 'ఖాసీ 'కొండల్లోని అడవులను వివరిస్తూ 'కనుచూపుమేర ఆకుపచ్చరంగు తప్ప మరొకటి కనిపించనంత దట్టమైన అడవి' అని చేసిన వర్ణనలు పాఠకులను ఆయా ప్రదేశాలకు తీసుకెళ్తాయి. గోవాలోని వర్షాకాలపు ట్రెక్కింగ్‌ను వివరిస్తూ 'శివలింగం ఆకారంలోవున్న పెద్ద బండరాయి మీద ప్రకృతి మాత స్వయంగా చేస్తున్న అభిషేకంలా వున్న శివలింగ-జలపాతం' అనడం తనలోని వర్ణనాత్మక నైపుణ్యతను తెలియజేస్తుంది.

ప్రయాణాలను ఆమె కేవలం వినోదంగా చూడలేదు. 'ఒక సారి విశాల ప్రపంచంలోకి వెళ్ళాక, ఆవిశాల విశ్వంలో మనం అణువంత అనే జ్ఞానోదయం కటగుతుంది' అని ఆమె చెప్పిన మాటలు ఆమెలోని తాత్వికతను తెలియ జేస్తాయి. ప్రయాణాలు మనిషిలోని సంకుచితత్వాన్ని పోగొట్టి, సానుకూల దృక్పథాన్ని ఇస్తాయని ఆమె బలంగా నమ్ముతారు. ఒక ప్రదేశానికి వెళ్ళినప్పుడు కేవలం అక్కడి ప్రకృతిని మాత్రమే కాకుండా, అక్కడి స్థలపురాణాలు, చరిత్ర, సంస్కృతులను ఆమె తన కథనాల్లో అందంగా మిళితం చేశారు. ఉదాహరణకు, ఖిల్లా ఘనపురం-చరిత్ర, అండమాన్ జైలులోని భయంకరమైన శిక్షల చరిత్ర, కాశీలో గంగా హారతి విశేషాలు, మరియు మేఘాలయలోని 'మా్వింగ్ కాంగ్' ట్రెక్ వెనుక ఉన్న స్థానిక కథలు ఆమె రచనను ఎంతో విజ్ఞానదాయకంగా మారుస్తాయి.

పరవస్తు లోకేశ్వర్ గారు ముందుమాటలో చెప్పినట్లుగా, ఆమె యాత్రలన్నీ సాహసోపేతమైన ఆధ్యాత్మికత, శిల్పకళ, ప్రకృతి సౌందర్యాల మేలి కలయికల మిలాయింపులు. ఆమె రచనలో పాత హిందీ పాటల పంక్తులు సందర్భోచితంగా వస్తూ చదువరులకు మరింత ఉత్సాహాన్నిస్తాయి.'గిరిగమనం' పుస్తకంలో అడుగడుగునా గిరిజ స్త్రీవాద భావజాలం వ్యక్తమవుతుంది. అయితే ఇది కేవలం సైద్ధాంతిక స్త్రీవాదం కాదు, ఆ చరణాత్మకమైనటువంటిది. 'ఇల్లు, వంటిల్లు మహిళలకు జీవితకాలపు గుదిబండలు, ఇదొక చేదునిజం. స్త్రీలు ఆ నాలుగు గోడల ఉక్కపోతలను దాటి బయటకురావాలని అప్పుడే వారు ఆనందంగా, ఆరోగ్యంగా ఉంటారని ఆమె పిలుపు నిచ్చారు. వయసు ఒక అంకె మాత్రమే అని నిరూపిస్తూ, మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని, ఆరోగ్యాన్ని పెంపొందించడానికి యూత్-హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (వైహెచ్ఏ)లో భాగంగా 'విహంగ' అనే మహిళా విభాగాన్ని ఏర్పాటు చేయడంలో గిరిజ ప్రముఖపాత్ర పోషించారు.

మేఘాలయ పట్వటనలో అక్కడి సంస్క ృతిని పరిశీలించిన ఆమె,'పెళ్ళి చేసుకున్న అబ్బాయి అమ్మాయి యింటికి వెళ్ళడం వాళ్ళ ఆచారం. అంటే ఇల్లరికం కాదు. మాతృస్వామ్య వ్యవస్థ లాంటి దన్నమాట, ఇంటి పెత్తనం అమ్మాయిదే' అని ఎంతో గర్వంగా రాసుకున్నారు. నల్గొండ పచ్చల సోమేశ్వరాలయంలో సరోజనమ్మ అనే మహిళా అర్చకురాలిని చూసి ఆమె ఎంతో ఆనందించారు. దక్షిణ భారత దేశంలో స్త్రీలు పూజారులుగా ఉండటం అరుదు అని, అర్చకత్వంలో స్త్రీలది ద్వితీయ స్థానమే అని విమర్శిస్తూ, బాధ్యతలు నిర్వహిస్తున్న సరోజనమ్మను ప్రశంసించారు. అలాగే రుద్రమదేవి మరణించిన ప్రాంతాన్ని (చందుపట్ల ) సందర్శించి, ఆనాటి పురుషాధిక్య సమాజంతో పోరాడి గెలిచిన ఆమె ధైర్యం నుండి మహిళలంతా స్ఫూర్తి పొందాలని ఆకాంక్షించారు .గిరిజ పర్యటనలు కేవలం చూడటం కోసమేకాదు, సమాజాన్ని అధ్యయనం చేయడం కోసం కూడా, ఆమెలో గొప్ప సామాజిక కార్యకర్త దాగి ఉన్నారు.

ఆమె ఎక్కడికి వెళ్ళినా అక్కడి కిందిస్థాయి శ్రమజీవులతో మమేకమవుతారు. మేఘాలయలో ఒక చిన్న షాపు నడుపుకుంటూ రోజుకు కేవలం 20-30 రూణలు సంపాదించే పేద మహిళ బతుకు పోరాటాన్ని చూసి ఆమె గుండె తరుక్కు పోయింది. కాశీ వీధుల్లో పాటలు పాడి పొట్టపోసుకునే చంద్రయ్యను, థార్ ఎడారిలో బడి మానేసి ఒంటెలు నడిపే ఇర్ఫాన్ అనే తెలివైన పిల్లాడి భవిష్యత్తును తలచుకుని ఆమె వ్యవస్థను ప్రశ్నించారు.


టూరిస్టుల వల్ల ప్రకృతికి జరుగుతున్న హానిని ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. పుణ్యక్షేత్రాల్లో (ఉదాహరణకు సలేశ్వరం, చార్‌దామ్)ప్లాస్టిక్ వ్యర్థాలతో పర్యావరణాన్ని నాశనం చేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ట్రెక్కింగ్ చేసే సమయంలో కులం,మతం,ఆడ-మగ, ధనిక ,పేద అనే వ్యత్యాసాలు ఉండవని, ఒకరికొకరు సాయం చేసుకోవడమే ట్రెక్కింగ్ స్ఫూర్తి అని ఆమె చెప్పారు. ప్రయాణాల్లో ఆమె ప్రదర్శిం చిన అసాధారణ ధైర్యసాహసాలు. అరవై యేళ్ళు పైబడిన వయసు లో, డయాబెటిస్(మధుమేహం)వంటి ఆరోగ్య సమస్యలు ఉన్న ప్పటికీ, గిరిజ చేసిన సాహసాలు ఆశ్చర్యపరుస్తాయి.

'మా్వింగ్ కాంగ్ (మేఘాలయ)ట్రెక్ మేఘాలయలోని అత్యంత భయంకరమైన ట్రెక్ 'మా్వింగ్ కాంగ్ 'బాంబు బ్రిడ్జ్ ట్రెక్. లోతైన లోయలు, ఏటవాలు కొండలు, కేవలం సన్నని వెదురు కర్రలపై నడవాల్సిన ఆ ట్రెక్కింగ్‌ని విజయవంతంగా పూర్తి-చేశారు. అహోబిలం దట్టమైన అడవిలో 400 అడుగుల నిటారుగా ఉండే 'ఉగ్రస్తంభం' కొండను ఎక్కడం మహాసాహసం. ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు సరైన ఆధారం లేకుండా, తాళ్ళను, చెట్ల వేర్లను పట్టుకుంటూ, అటు ఇటు బోయలు ఉన్న రెండున్నర అడుగుల వెడల్పుగల దారిలో ప్రాణాలు ఉగ్గబట్టుకుని ఆమె ఆకొండను అధిరోహించారు.

శేషాచలం అడవుల్లో తుంబురు తీర్థం ట్రెక్కింగ్ కుండపోత వర్షాల వల్ల నదులు ఉప్పొంగినప్పుడు, ఆమె తన బృందంతో కలిసి నీడుంతోతు, మోకాలిలోతు నీళ్ళలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులను ఒకరోజు సుమారు 25 సొర్లు దాటిన సంఘటన ఆమె మనోధైర్యానికి ప్రతీక. 16 కిలోమీటర్ల-మేర సాగిన ఈ పదిగంటల ప్రయాణం సాహసానికే సాహసం. కర్ణాటకలోని దండేలిలో75 అడుగుల లోతున్న కాళీ నదితో యువతతో పోటీపడుతూ, నీళ్ళలోకి దూకి లైఫ్ జాకెట్‌తో), 13 కిలోమీటర్ల మేర ప్రమాద-కరమైన 9 ప్రవాహాలను దాటుతూ రివర్ రాఫ్టింగ్ మరియు కయాకింగ్ చేయడం ఆమె ఆత్మవిశ్వాసానికి నిదర్శనం. చార్‌దామ్ మంచుకొండల్లో పర్యటన చాలా విస్మయానికి గురి చేస్తుంది. మంచు కొండల్లో వర్షం పడు తుండగా, శ్వాస తీసుకోవడం కష్టమయ్యే ప్రాంతాల్లో, గుర్రాలమీద మరియు కాలినడకన ఆమె చేసిన ప్రయాణం అద్భుతం.

గిరిజ పైడిమర్రి 'గిరి గమనం' కేవలం ఒక పర్యాటక గ్రంథం కాదు. ఇదొక జీవితపాఠం, మహిళా సాధికారతకు అక్షరరూపం. స్త్రీలు వంటింటికే పరిమితంకాకూడదని,ప్రపంచాన్ని చుట్టిరావాలని, పచ్చని ప్రకృతి ఒడిలో సేదదీరుతూ తమ అస్తిత్వాన్ని, ఆత్మ విశ్వాసాన్ని తిరిగి పొందాలని ఈ పుస్తకం ప్రగాఢంగా నొక్కి చెబుతుంది.

పరవస్తు లోకేశ్వర్ గారు చెప్పినట్లు ఈపుస్తకం చదివితే పాఠకుల మనోనేత్రాలు తెరుచుకుంటాయి. నామటుకు నాకు ప్రత్యక్షంగా చూసివచ్చినంత సంతృప్తి, ఆనందం కలిగాయి ' పాఠకుల సృజనాత్మక శక్తులు విస్ఫోటనం చెందుతాయి. 'వయసు కేవలం లెక్కించడానికి మాత్రమే' అన్న నానుడిని గిరిజగారు అక్షరాలా నిజం చేశారు. సాహిత్యపరంగా, సామాజికంగా, స్త్రీవాద దృక్పథంలో, మరియు పర్యాటక వరార్గదర్శిగా 'గరిగమనం' తెలుగు సాహిత్యంలో ఒక విశిష్టమైన, విలువైన స్థానాన్ని పొందుతుం- దనడంతో ఎలాంటి సందేహం లేదు, ప్రతీ మహిళ, ప్రతి పర్పాటకా-భిలాషి చదవాల్సిన అత్యుత్తమ పుస్తకం ఇది.




**- పి. వి. సుగుణ**
9542100099

# మానవీయ కళాత్మక 'జ్ఞానపీఠులు'




ప్రపంచంలో గొప్ప సృజనాత్మక కళ కవిత్వం. కవిత్వంలో జ్ఞానపీఠం అం దుకున్న కవులలో సుప్ర సిద్ధులు.. హిందీ కవి సుమిత్రానందన్ పంత్, కశ్మీరీ కవి అబ్దుల్ రహమాన్ రాహి, అస్సామీ కవి నీలమణి ఫూకన్ ...

కవిత్వం,నాటకం,వ్యాసం ప్రక్రియలో 28 గ్రంథాలు రాసిన 'ఛాయావాది'సుమిత్రానందన్ పంత్ మే 20,1900న ఉత్తరాఖండ్ అల్మోరా జిల్లా 'కౌసాని'ఊరులో జన్మించారు. ఆయన అభ్యుదయవాద,ఆధ్యాత్మిక, సామాజిక మానవీయ రచలు చేశారు. ఆయన కవితలలో ప్రకృతి, కళాత్మక సౌందర్యం అనే సౌందర్యానుభూతులుంటాయి. చిత్రకళ టతోనే ఆయన కవితా జీవితానికి నాంది. ప్రకృతి, మానవ భావోద్వేగాలకు సంబంధించిన ఈ చిత్రణలు ఊహాశక్తి, భావోద్వేగాలలోని సున్నితమైన కోమలత్వాన్ని ప్రతిబింబిస్తాయి.

బెంగాలీ,హిందీ భాషల ప్రభావం వలన ఆయన గీతాత్మక శైలిని సొంతం చేసుకున్నారు. పొందిన తొలి హిందీ కవి పంత్. జ్ఞానపీఠంతో పాటు ఆయన రాసిన లోకాయతన్ రచనకు సోవియట్ యూనియన్ నెహ్రూ శాంతి పురస్కారాన్ని అందుకున్నారు. 'కలా ఔర్ బుద్ధచంద్' అనే రచనకు సాహిత్య కళా అకాడమీ పురస్కారం పొందారు. భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ బిరుదుతో ఈయనను సత్కరించింది. పంత్‌కు గ్రామీణ భారతదేశపు అందం, సంస్కృతి అంటే ఎనలేని ప్రేమ. అది తన అన్ని ప్రధాన రచనలలో స్పష్టంగా కనిపించుస్తుంది కూడా. అనువాదకుడైన డేవిడ్ రూబిన్ వ్రాసినట్లుగా 'నలభైల దశకం ప్రారంభంలో కొత్త మానసిక మరి ప్రయోగాత్మక 'పాఠశాలలు' ఆవిర్భవిస్తున్నాయి. నిరాలా ఇంకా పంత్ ఇద్దరిలోనూ ఒక ప్రత్యేకత ఏమిటంటే వారు స్వయంగా ఈ ధోరణులను ముందుగానే ఊహించారు. అంతేకాదు మరి కొత్త విధానాలు ప్రాచుర్యం పొందే సమయానికి, వారు అప్పటికే కొత్త ప్రయోగాత్మక రంగాలకు తరలి వెళ్లారు'. పంత్ కవిత్వంపై మహాప్రాన్ నిరాలా 'పంత్‌జీలో అత్యంత శక్తివంతమైన విషయం ఏమిటంటే, పి.బి.షెల్లీ వలె ఆయన తన రచనను అనేక ఉపమానాలు మరి రూపకాలతో సుసం పన్నం చేసి మధురంగా మరి సున్నితంగా సౌం దర్యంగా చెక్కుతారు' అని అంటారు. పంత్ డిసెంబర్ 28,1977న అలహాబాద్‌లో కన్నుమూశారు.

కాశ్మీరీ కవిత్వంలో ఆధునికతను. తత్త్వశాస్త్రాన్నీ మిళితం చేసిన ప్రసిద్ధ కాశ్మీరీ కవి,విమర్శకుడు అబ్దుల్ రెహహమాన్ రాహి. ఆయనే 'నిశ్శబ్ద కవి' అని పిలువబడే అబ్దుర్ రెహమాన్ రాహి. కాశ్మీర్ నుండి జ్ఞానపీఠ పురస్కారం పొందిన మొదటి మరి ఏకైక కవిగా ఆయనకు గుర్తింపు. 2007లో ఈ అత్యున్నత సాహిత్య పురస్కారం లభించింది. కాశ్మీరీ సాహిత్యంలో రాహి అత్యంత ప్రభావవంతమైన వ్యక్తి. 1961లోనే నవ్రోజ్-ఇ-సబా రచనకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డ్ పొందారు. 1925లో జన్మించిన రెహమాన్ రాహి ప్రోగ్రెసివ్ రైటర్స్ అసోసియేషన్‌లో ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఆ సంస్థ సాహిత్య పత్రిక 'క్వాంగ్ పోష్' కొన్ని సంచికలకు సంపాదకత్వం వహించారు. జమ్మూ కాశ్మీర్ విశ్వవిద్యాలయం నుండి పర్షియన్‌లో 1952లో, ఆంగ్లంలో 1962లో ఎం.ఎ. చేసి అక్కడే పర్షియన్ బోధించారు. ఆయన 1953 నుండి 1955 వరకు ఢిల్లీలోని ఉర్దూ దినపత్రిక 'ఆజ్కల్' సంపాదకవర్గంలో పనిచేశారు. అనువాదకుడిగా ఆయన బాబా ఫరీద్ యొక్క సూఫీ కవిత్వాన్ని మూలభాష పంజాబీ నుండి కాశ్మీరీలోకి అనువదించారు. రెహమాన్ రాహి రాసి, ప్రచురించిన ప్రధాన రచనలలో 1952లో సనా-వానీ సాజ్ కవిత,సుభోక్ సోడా కవితలు, కలాం-ఎ-రహీ పద్యాలు,1958 లో నవ్రోజ్-ఇ-సబా పద్యాలు,కహ్వత్ సాహిత్య విమర్శ,కాశీర్ షరా సోంబ్రాన్ అజిచ్ కషీర్ షాయిరీ,కాశీర్ నఘమతి షాయిరీ, బాబా ఫరీద్ అనువాదం,సబా మొల్లకత్, ఫర్మోవ్ జర్తుష్టాడియా ముఖ్యమైనవి.అబ్దుల్ రెహమాన్ రాహి జనవరి 9, 2023న 97 సంవత్సరాల వయస్సులో తుదిశ్వాస విడిచారు.

అస్సామీ కవి,విద్యావేత్త నీలమణి ఫూకన్ ప్రతీకవాదం నిండిన రచనలు రాశారు.ఆయనకు అవి ఫ్రెంచ్ ప్రతీకవాదం నుండి ప్రేరణగా పొందినవి.ఆయన అస్సాంలోని జోర్హాట్ చెంతగల దేర్గావ్‌లో సెప్టెంబర్ 10,1933న జన్మించారు. సూర్య హెను నామి అహే ఈ నోడియెడి, గులాపి జమూర్ లగ్న, కోబిత నీలమణి ఫూకన్ ప్రముఖ రచనలుగా గుర్తింపు పొందాయి. నీలమణి ఫూకన్ 2020లో జ్ఞానపీఠ్‌ను అందుకున్నారు. ఆయనకు తన 'కవిత' (కోబిత) అనే కవితా సంకలనానికి 1981లో అస్సామీ ప్రభుత్వ సాహిత్య అకాడమీ అవార్డు వచ్చింది. 1990లో నీలమణి ఫూకన్‌కు భారత ప్రభుత్వం పద్మశ్రీ ప్రదానం చేసింది. ఆయన సాహిత్య అకాడమీ ఫెలోషిప్ ను 2002లో అందుకున్నారు. అది ఇండియా నేషనల్ అకాడమీ ఆఫ్ లెటర్స్ ద్వారా భారతదేశంలో అత్యున్నత సాహిత్య గౌరవం. సాహిత్య వ్యక్తీకరణపై ఆయనకు స్పష్టమైన ఆలోచన అవగాహన ఉన్నాయి.



అస్సాం సాహిత్యం,సంగీతం,సినీకళలు అంటేనే అనుకరణలులేని అసలు సిసలు కళా రూపాలు. కష్టాలు,కన్నీళ్లు ఉంటే అది కవిత్వమే అన్నాడు మహాకవి శ్రీశ్రీ. అదేరీతిలో నమ్మే ఫూకన్ 'మనిషి సంక్షోభాల్లో సమయాల్లో కవిత్వం సజీవి ఎప్పుడూనూ' అంటారు.

వచ్చిన అవార్డులు నా విజయ సోపానాలు కావు, సంకేతాలు అసలే కావు కానీ ప్రేరణతో కూడిన బాధ్యత అంటారు. ఎంచుకున్న కాన్వాస్,భాష,రచన చూస్తే నీల మణి ఫూకన్ ఋషిలాంటి కవి అంటారు. ఆయ నను కదిలించడమంటే ప్రకృతితో సంభాషిం చడమే మరి. ఒకచోట ఆయనే 'నేను ఈ అస్సాం మట్టిలోని ఆకుపచ్చ ప్రకృతిలో పుట్టకపోతే పల్లీయుల భాష సంస్క ృతి,ఆటపాటల కలయి కనే కరువయ్యేది, కవులు,వారి రచనలు కూడా నాకు అల్లంత దూరంలో ఉండేవి,దాంతో నేను కవిగా నిలిచేదే కాదు'అంటాడు. గౌహతి యూనివర్సిటీ నుండి ఎం.ఎ.,హిస్టరీ చేసిన ఫూకన్ 1950నుండి కవిత్వం రాస్తూ అస్సాం సాహిత్య సృజనకారుల ఒరవడిలో సృజన చేశారు. ప్రసిద్ధ ప్రకృతి కవిగా ప్రతీకలతో కవిత్వం రాసిన నీలమణి ఫూకన్ గౌహతిలో జనవరి 19, 2023న మననుండి భౌతికంగా దూరమయినా కవిత్వంతో మనతో బతుకుతున్న గొప్ప కవి.

**- డా.టి.రాధాకృష్ణమాచార్యులు**
9849305871

ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు
manamlekhalu@gmail.com
మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.

ఈ పేపర్ కోసం
https://www.manamepaper.com/
వెబ్‌సైట్‌లో చూడండి

– ఎడిటర్

## కవి సీతారాంతో ఓ సాయంత్రం

లోతైన అనుభవం, పదునైన అనుభూతులు మిగిల్చే శ్రవ్య-రూప ప్రదర్శనగా తెలుగు సాహితీ రచనలను నెలకు రెండు సార్లు అందించే కార్యక్రమ పరంపర 'ధ్వని'.

ప్రముఖ కవి, రచయిత, విమర్శకులు సీతారాం స్వీయ కవితా పఠనంతో ఏప్రిల్ 16, గురువారం, సాయంత్రం 7 గంటలకు మొదలవుతోంది, హైదరాబాద్ - బంజారాహిల్స్ లోని - సాంస్కృతిక స్థలి లామకాన్‌లో.

**- నిర్వహణ : మరువం - మాటల వేదిక**

## సత్యం గాలి వీచి...

అద్దం ఆడదు అబద్ధం
అది దాని నిబద్ధత
అవనిలో అదే పరిశుద్ధం!
నీటి అద్దంలో ఆకాశం
తానమాడి పరవశిస్తుంది
అద్దం చూపుకు చిన్నదే
అనంత ఆకాశాన్ని అమాంతం
చూపుతుంది
అబద్ధం అద్దాన్ని హత్య చేసినా
పగిలిన ప్రతి ముక్క చెప్పే
సాక్ష్యం
ఆశ్చర్యంగా ఒకటే సత్యం!
కాకి పిల్ల కాకికి ముద్దన్నట్లు
కాకి గోల సద్దుమణుగుతుంది
అద్దంలో సత్యం జాడ చూచి!
అద్దానికి అబద్దానికి పడదు
నిత్యం
అద్దం ధూళి పట్టి
ఉంటే చూడలేదని
అబద్ధాల సాక్ష్యానికి సంతోషం
సత్యం గాలివీచి
అబద్ధం ధూళి తొలిగి పోయి
నిజం నిలువెత్తు
అద్దం అవుతుంది!

**- పట్లోళ్ళ బక్కారెడ్డి**
9705315250

## పాలనలో బహుజనులు

పాలనలో బహుజన మహిళా
ప్రాతినిధ్యం పెరగాలి
కోటాలో ఉపకోటా చేర్చినపుడే
మహిళా రిజర్వేషన్స్ పరిపూర్ణం
ప్రజాస్వామ్యం సంపూర్ణం
మహిళలకు చట్టసభ
టికెట్ల కేటాయింపులో
పంపిణీలో సామాజిక
న్యాయ జరగాలి
ప్రజాస్వామ్యం వెలగాలి
రిజర్వేషన్స్ ఫలాలు కేవలం
పైన ఉన్నవారికే కాదు
బహుజన గుమ్మం వరకు చేరాలి

# నేను గ్యారెంటీ ఇస్తా

**ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు**

**చిన్న గ్రామాల్లో 50 ఎకరాలు పెద్ద గ్రామాల్లో 100 ఎకరాలు సాగు చేయాలి..**

**సర్పంచులు ప్రత్యేక చొరవ చూపాలి..**

**అంతర పంటలు సాగు చేసుకోవచ్చు..**

**వ్యవసాయ పనిముట్లు అవసరమున్న రైతులు దరఖాస్తు చేసుకోండి..**

**అదనంగా మంజూరు చేయించి ఇప్పిస్తా..**

**రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్..**



**చిగురు మామిడి ఏప్రిల్ 12 (మనం న్యూస్):** రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలనీ, గ్రామ గ్రామానా పెద్ద ఎత్తున ఈ పంటను సాగు చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పూర్ణం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆయిల్ ఫామ్ పంట పండించడం ద్వారా రైతులు అధిక లాభాలు సాధించవచ్చని ఈ విషయంలో నేను గ్యారంటీ ఇస్తానని స్పష్టం చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రాయితీపై వ్యవసాయ పనిముట్లు, యంత్రాలను మంత్రి రైతులకు పంపిణీ చేశారు. 24 మంది రైతులకు 40.80 లక్షల రూపాయల విలువైన అధునాతన వ్యవసాయ పనిముట్లను అందజేశారు. 15 రోటావేటర్లు, బెయిలర్లు, పవర్ స్ప్రేయర్లు, తదితర పరికరాలు ఇందులో ఉన్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చిన్న గ్రామంలో 50 ఎకరాలు పెద్ద గ్రామంలో 100 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగును చేపట్టాలని సూచించారు. పెద్ద ఎత్తున ఈ పంటను సాగు చేయడం వల్ల మంచి లాభాలు పొందవచ్చని అంతర పంటలు కూడా వేసుకోవచ్చని తెలిపారు. అత్యధికంగా ఈ పంటను సాగు చేసే గ్రామాలను మరింత పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామని చెప్పారు. నంగునూరు మండలం నర్మెట్టలో ఆయిల్ ఫ్యాక్టరీని ఇటీవల ప్రారంభించుకున్నామని అక్కడ కొనుగోలు చేపడతారని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో అశ్వారావుపేట ఆదర్శంగా నిలుస్తున్నదని తెలిపారు. వ్యవసాయ పనిముట్లు అవసరం ఉన్న రైతులు వ్యవసాయ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారుల ద్వారా ప్రతిపాదనలు వచ్చిన వెంటనే అదనంగా పరికరాలు మంజూరు చేయించి రైతులకు అందిస్తామని మంత్రి పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ తరుపున చాలా సంవత్సరాల తరువాత ప్రజా ప్రభుత్వంలో పనిముట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. గడ్డి మోపులు కట్టే బేయిలర్లు ఎక్కువగా అవసరం ఉన్నాయని చెబుతున్నారు. వాటిని ఇప్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ఎక్కడా ఇబ్బందులు లేవని చెప్పారు. తాను కూడా ఆయిల్ ఫామ్ పంటను చేసేందుకు వ్యవసాయ భూమిని చూస్తున్నానని తెలిపారు. అనుకూలంగా దొరుకుతే పంటను సాగు చేస్తానని పేర్కొన్నారు. 5 ఎకరాల పైన ఉన్న వారు ఆయిల్ ఫాం సాగు చేయాలనీ కోరారు. ఆయిల్ ఫాం సాగు వల ప్రకృతి ఇబ్బందులు, కోతుల సమస్యతో పాటు ఏ ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. దానిపై నర్మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ విజిట్ చేయాలని సూచించారు. గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా సాగునీటి కాలువల నిర్మాణానికి అందరూ సహకరించాలని పేర్కొన్నారు. ఇటీవల గౌరవెల్లి ప్రాజెక్ట్ పై సమావేశం జరిగిందనీ.. త్వరలోనే కాలువల పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే పేమెంట్ ఇప్పిస్తామని అందరూ కాలువల నిర్మాణానికి అవసరమైన భూములు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.. అదేవిధంగా కొత్తపెల్లి నుంచి హుస్నాబాద్ కు ఫోర్ లైన్ రోడ్ నిర్మాణ పనులకు అందరూ సహకరించాలని కోరారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యం చేయకుండా వెంటవెంటనే అందిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డిఓ కే మహేశ్వర్ సర్పంచ్ ఆకవరం భవానీ, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో విజయ్ కుమార్, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు , అన్ని శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# హన్సిక్ కి రాష్ట్ర స్థాయి 4 వ ర్యాంక్

**● నగదు బహుమతి అందజేత**

**జగిత్యాల ఏప్రిల్ 12(మనం ప్రతినిధి):** జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ కి చెందిన 4 వ తరగతి విద్యార్థి బి.హన్సిక్ కి ఇండియన్ టాలెంట్ ఒలింపియాడ్ వారు నిర్వహించిన ఇంటర్నేషనల్ మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్లో రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్ ,గోల్ మెడల్ మరియు నగదు బహుమతి సాధించడం జరిగింది మరియు 9 వ తరగతి విద్యార్థి యూ. హర్షవర్ధన్కు ఎక్సలెన్స్ అవార్డు ప్రదానం చేయడం జరిగింది. అదే విధంగా ఇగ్నైట్-2026 కోర్స్ కంప్లీషన్ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఐఐటి-నీట్ ఫౌండేషన్ సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులు ఒలింపియాడ్ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరుస్తూ, సమస్య పరిష్కార నైపుణ్యాలు మరియు పోటీ భావనలను అభివృద్ధి చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల విజయాలను గుర్తించి సత్కరించడం, తల్లిదండ్రులకు విద్యార్థుల ప్రగతిని వివరించడం, భవిష్యత్తులో ఐఐటి నీట్ లక్ష్యంగా మరింత ప్రణాళికాబద్ధమైన శిక్షణ అందించనున్నట్లు పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్ రావు తెలియజేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ తమ విద్యా ప్రమాణాలను మరింతగా పెంచుకుంటోంది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యాల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు,గ్యాన్ స్కూల్ డైరెక్టర్స్ మౌనిక హరి చరణ్ రావు, అజిత, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.




# వైభవంగా శ్రీనివాస కల్యాణం



**జగిత్యాల ఏప్రిల్ 12 (మనం న్యూస్):** పట్టణంలోని శ్రీ శ్రీనివాస ఆంజనేయ, భవాని, శంకర, దేవాలయంలో ఆదివారం అంగరంగ వైభవంగా శ్రీ శ్రీనివాసుని కల్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహించారు. ఉదయం ఆలయంలోని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి నెల స్వామివారి జన్మ నక్షత్రమైన, శ్రవణ నక్షత్రం పురస్కరించుకొని, ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో స్వామి అమ్మవార్లను ఆసీనులు చేసి పలు పుష్పాలతో చక్కగా అలంకరించి శ్రీ శ్రీనివాసుని కళ్యాణం అంగరంగ వైభవంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వామి అమ్మవార్ల కళ్యాణానికి విశేష సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు స్వామి అమ్మవార్ల కళ్యాణ అక్షంతలను అందజేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బాశెట్టి లవకుమార్, ఈవో సంగెమ్ సురేందర్, ఆలయ అర్చకులు మేడిపల్లి రాజన్న శర్మ, రుద్రంగి గోపాలకృష్ణ శర్మ, రుద్రంగి శశాంక్ మౌలి శర్మ, కొండపల్లి సూరజ్ శర్మ, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, మంచాల రాంగోపాల్, గౌరిశెట్టి రాజు, గౌరిశెట్టి గణేష్, గౌరిశెట్టి సాధన, రాగి వెంకటేశం, వొళ్ళాల సత్తయ్య, అనుమల్ల ఉమాభారతి, బంగ్లా శేఖర్, భార్గవ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**● పేదల మొహంలో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం**

**● దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్లకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం**

**● అర్హులైన అందరికీ ఇండ్లు మంజూరు చేస్తాం**

**● ఆయిల్ ఫాం సాగుకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలి**

**● ప్రభుత్వ విప్, పెద్దపల్లిఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి/ఎలిగేడు ఏప్రిల్ 12 (మనం ప్రతినిధి):** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం, బురహన్మియపేట గ్రామంలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గుజ్జుల రవళి - విజేందర్ రెడ్డి, బొంగోని రమ సంపత్, గుజ్జుల లావణ్య - ప్రశాంత్ రెడ్డి నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొని ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన అనంతరం రూ.10 లక్షల నిధులతో అంతర్గత సీసీ రోడ్డును ప్రారంభించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు. తదుపరి గ్రామంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఎమ్మెల్యే విజయరమణ రావు పాల్గొన్నారు. అనంతరం నర్సాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొని ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు ఎమ్మెల్యే విజయరమణ రావు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాటు పేద, మధ్యతరగతి ప్రజలను మభ్యపెట్టి ఇండ్లు ఇవ్వకుండా తీరని అన్యాయం చేసిందన్నారు. వారికి సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇంటి లబ్ధిదారునికి రూ.5 లక్షల సహాయం అందిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ఆయన కొనియాడారు. మొదటి విడతగా మంజూరి చేసిన ఇందిరమ్మ ఇండ్లలో నిర్మాణపు పనులు చివరి దశలో ఉన్నాయని చెప్పారు. అర్హులైన అందరికీ మరొక దశలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.రైతు బీమా మాదిరిగా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి బీమా సదుపాయాన్ని కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇట్టి పథకాన్ని జూన్ 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని చెప్పారు. రానున్న శాసనసభ ఎన్నికల నాటికి ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతానని, ప్రజల ఆశీస్సులతో తాను ఆ ధీమాతో పనిచేస్తున్నట్టు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500/- రూపాయలకు గ్యాస్ సిలిండర్, సన్నరకం వడ్లకు 500 బోనస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డుల మంజూరు, కళ్యాణలక్ష్మి/షాది ముబారక్ చెక్కులు అందించడం జరుగుతుంది అని అన్నారు. .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గోపు రజిత లక్ష్మ రెడ్డి,నర్సాపూర్ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సమా రాజేశ్వర్ రెడ్డి, దుగ్యాల సంతోష్ రావు, పలు గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే పేరుతో ఇండ్లలోనికి వచ్చే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి

**● జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**జగిత్యాల ఏప్రిల్ 12(మనం ప్రతినిధి):** ఇటీవల నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ప్రభుత్వ అధికారులుగా నటిస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం ప్రారంభించని జనాభా లెక్కలు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ సర్వేలు నిర్వహిస్తున్నామని చెప్పి ఇళ్లకు వెళ్లి చోరీకి పాల్పడం జరిగిందని ఈలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఇళ్లలోకి ప్రవేశించే వ్యక్తులపై ప్రజల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నిజమైన ప్రభుత్వ సిబ్బంది ఎప్పుడూ అధికారిక గుర్తింపు కార్డులు, నియామక పత్రాలు కలిగి ఉంటారని, వాటిని చూపించకుండా ఎవరినీ ఇంట్లోకి అనుమతించకూడదన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, పట్టణ పరిసరాల్లో ఒంటరిగా నివసించే వృద్ధులు, మహిళలు ఎక్కువగా లక్ష్యంగా మారే అవకాశం ఉన్నందున కుటుంబ సభ్యులు వారికి ముందుగానే అవగాహన కల్పించాలని సూచించారు.అలాగే, ప్రభుత్వం తరఫున ఎలాంటి సర్వేలు నిర్వహించినా, ముందుగా సంబంధిత శాఖలు ప్రజలకు సమాచారం అందిస్తాయని, అటువంటి అధికారిక ప్రకటనలు లేకుండా వచ్చే వ్యక్తులపై అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం ఎలాంటి జనాభా లెక్కలు లేదా ఇలాంటి ఇంటింటికి వెళ్లే అధికారిక కార్యక్రమాన్ని ప్రారంభించలేదు. అందువల్ల ఈ పేరుతో ఎవరైనా మీ ఇంటికి వచ్చినట్లయితే వెంటనే అనుమానించాలి. ప్రభుత్వ అధికారులుగా చెప్పుకునే వ్యక్తులు తప్పనిసరిగా అధికారిక గుర్తింపు కార్డు చూపించాలి. సరైన ధృవీకరణ లేకుండా ఎవరినీ ఇంట్లోకి అనుమతించరాదు. అనుమానాస్పద వ్యక్తులు మీ ఇంటికి వచ్చినప్పుడు, వారితో ఒంటరిగా మాట్లాడకుండా పొరుగువారిని సమాచారం ఇవ్వడం లేదా కుటుంబ సభ్యులను సంప్రదించడం మంచిది. ఇ ం ట్లో ఒంటరిగా ఉన్న మహిళలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. అవసరం లేకుండా తలుపులు తెరవకుండా, అపరిచితులను లోపలికి అనుమతించకుండా ఉండాలి. అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలి. ప్రజల అప్రమత్తతతోనే ఇలాంటి మోసాలు, చోరీలు నివారించవచ్చని, పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని ఎస్పీ తెలిపారు.ఇలాంటి మోసపూరిత చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజల భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఎస్పీ తెలిపారు.

# బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**జగిత్యాల ఏప్రిల్ 12(మనం న్యూస్):** సారంగపూర్ మండలం లచ్చక్కపేట గ్రామ సర్పంచ్ కొడుకు మోక్షిత్ కు పాముకాటు ప్రమాదం జరగగా ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మోక్షిత్ ను పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఆయనతో గ్రామ నాయకులు, తదితరులు ఉన్నారు

# నేడు మంథనిలో మంత్రి పర్యటన

**మంథని ఏప్రిల్ 12 (మనం న్యూస్):** మంథని పట్టణంలో సోమవారం ఉదయం 8 గంటలకు మంథని శ్రీపాద చౌక్ వద్ద శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా శ్రీపాద రావు విగ్రహానికి రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పూలమాల వేసి నివాళులు అర్పించనున్నారు, అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రారంభోత్సవం, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేయనున్నారు, ఉచిత చల్ల కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేయనున్నారు. ఉదయం9గంటలకు మంథని మంత్రి క్యాంప్ కార్యాలయంలో శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా ప్రతిమ హాస్పిటల్ నిర్వహిస్తున్న బ్లడ్ డొనేషన్ క్యాంపును ప్రారంభోత్సవ చేస్తారు. ఉదయం10 గంటలకు మంథనిలక్ష్మీనారాయణ స్వామి టెంపుల్ వద్ద 13వ వార్డు సంబంధించి వార్డు కార్యాలయం ప్రారంభోత్సవం చేయనున్నారు.రావుల చెరువు కట్ట వద్ద శ్రీపాదరావు విగ్రహానికి పూలమాల వేయనున్నారు,టూరిజంనుండి 1కోటి 98 లక్షలతో రావుల చెరువు కట్ట డెవలప్మెంట్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు.ఉదయం 11గంటలకు



మంథని మున్సిపాలిటీ లోని శ్రీపాద కాలనీలోని శ్రీపాద రావు విగ్రహాన్ని ఆవిష్కరణ చేయనున్నారు. మధ్యాహ్నం12:30 నిమిషాలకు మంథని మున్సిపాలిటీ పరిధిలో ప్రాథమిక వ్యవసాయం మార్కెట్ మంథనిలోని వరి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభం చేయనున్నారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, సీనియర్నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,అన్ని విభాగాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొననున్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లాలో కేజీబీవీల ఉత్తీర్ణత ప్రతిభ చాటుకున్న విద్యార్థినీలు

**● ఇంటర్ ఫలితాల్లో 86% ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీలు....**

**● 900 మార్కులపైగా 85 మందికి పైగా బాలికల ఉత్తీర్ణత....**

**● కేజీబీవీల పర్యవేక్షణ అధికారి శోభారాణి వెల్లడి...**



**ఉమ్మడి మహబూబ్ నగర్ ఏప్రిల్ 12 (మనం బ్యూరో):** నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో (కేజీబీవీ) విద్యార్థినులు ఈ ఏడాది ఇంటర్మీడియట్ ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు ప్రతిష్టలు అందించినందుకు గర్వకారణంగా ఉందని కేజీబీవీల పర్యవేక్షణ అధికారి శోభారాణి హర్షం ప్రకటించారు. ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలోని కేజీబీవీ విద్యార్థినులు మంచి ఉత్తీర్ణత శాతంలో మంచి ప్రదర్శన నమోదు చేశారాన్నరు. జిల్లాలోని 11 కేజీబీవీలలో ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలకు మొత్తం 509 మంది విద్యార్థినులు హాజరయ్యారని ఆమె తెలిపారు. వీరిలో 438 మంది విద్యార్థినులు విజయవంతంగా ఉత్తీర్ణత సాధించారన్నారు. దీంతో ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్లో మొత్తం 86 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైందని పేర్కొన్నారు. ఈ ఫలితాల్లో ప్రత్యేకంగా 85 మందికి పైగా విద్యార్థినులు 900కు పైగా మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభను చాటుకున్నారని కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని శోభారాణి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకుంటూ ఈ స్థాయి మార్కులు సాధించడం పట్ల ఆయా కేజీబీవీల ప్రత్యేక అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో కూడా కేజీబీవీ విద్యార్థినులు మెరుగైన ఫలితాలు సాధించడం జరిగింది. జిల్లాలోని 20 కేజీబీవీల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు 1024 మంది విద్యార్థినులు హాజరుకాగా, వీరిలో 792 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. దీంతో ప్రథమ సంవత్సరంలో 77 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైనట్లు జిల్లా పర్యవేక్షణ అధికారిని శోభారాణి వెల్లడించారు. ఈ ఫలితాల్లో 150 మందికి పైగా విద్యార్థినులు 400కు పైగా మార్కులు సాధించడం విశేషంగా నిలిచరన్నారు. విద్యార్థినుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శనం, కేజీబీవీ పాఠశాలల ప్రత్యేక బోధనా విధానాల కారణంగా ఈ విజయాలు సాధ్యమయ్యాయని కేజీబీవీ పర్యవేక్షణ అధికారి శోభారాణి పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా కేజీబీవీ విద్యార్థినుల ఈ ప్రతిభను అధికారులు అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు కొనసాగిస్తామని వెల్లడించారు. గ్రామీణ బాలికల విద్యలో కేజీబీవీల పాత్ర మరింత బలోపేతమవుతోందన్నారు. ఈ ఏడాది ఫలితాలు స్పష్టంగా చూపిస్తున్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ విజయంతో కేజీబీవీ విద్యార్థినులు ఉన్నత విద్య వైపు ముందడుగు వేస్తూ, గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు ఆదర్శంగా నిలుస్తరాన్నరు. అదేవిధంగా ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి సప్లమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా బాలికలను ఉన్నత చదువులకు సిద్ధం చేయనున్నట్లు ఆమె తెలిపారు. గత సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరంలో 82% నమోదు కాగా, మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఫలితాల్లో 75% ఉత్తీర్ణత శాతం నమోదయినట్లు ఆమె తెలిపారు.

# సిలిండర్ పేలి.. నలుగురికి తీవ్ర గాయాలు

**● సంగారెడ్డి శాంతినగర్ లో ఘటన**

**● ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్**

**● బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం**



సంగారెడ్డి ఏప్రిల్ 12 మనం న్యూస్ ప్రతినిధి .. సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్ లో ఆదివారం నాడు ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలుడు ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేసింది. శాంతినగర్ లో నివాసం ఉంటున్న సంగమేష్, మల్లమ్మ, బిందు, చిన్నారులకు తీవ్ర గాయాలు అయ్యాయి వెంటనే అప్రమత్తమైన స్థానికులు సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు పేలుడు కారణాలను స్థానికులను అడిగి ఆయన తెలుసుకున్నారు అనంతరం ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న బాధితులను ఆయన పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి పై వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు ఆయన ఆదేశించారు గాయాల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని బాధితులను హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించేలా ప్రత్యేకంగా చర్య లు తీసుకోవాలన్నారు ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించారు భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేశారు.

# పటాన్‌చెరు కాబోయే ఎమ్మెల్యే కాటా శ్రీనివాస్

- పేదవాడికి ప్రామాణికమైన విద్యా వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం
- మంత్రి దామోదర్ రాజనర్సింహ



సంగారెడ్డి/ పటాన్ చెరు, ఏప్రిల్ 12 మనం న్యూస్ ప్రతినిధి.. పటాన్చెరు వచ్చే ఎన్నికల్లో కాబోయే ఎమ్మెల్యే కాటా శ్రీనివాస్ సేన అని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు ఆదివారం నాడు పటాన్చెరువు లోని వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. పటాన్ చెరు బస్టాండ్ చౌరస్తా లో మంత్రి దామోదర్ రాజనర్సింహకు ఘన స్వాగతం పలికిన నియోజకవర్గ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ నాయకత్వం లో వచ్చిన కార్యకర్తలు. భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వేలాది మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ గా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వరకు తరలివచ్చిన దామోదర్ రాజనర్సింహ. భారీ ర్యాలీలో మంత్రి దామోదర్ రాజనర్సింహకి గజ మాలలు వేసి, బాణాసంచా కాల్చి స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. భారీ ర్యాలీలో కార్యకర్తలకు అభివాదం చేస్తూ ఉత్సాహం నింపిన మంత్రి దామోదర్ రాజనర్సింహ. పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా యేపూరి శివానందం, వైస్ చైర్మన్ రాజశేఖర్, డైరెక్టర్ల ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ నూతన పాలక వర్గానికి ప్రమాణ స్వీకారం అనంతరం ఘన సన్మాన నిర్వహించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. పఠాన్ చెరు నియోజకవర్గానికి ఎంతో ఘన చరిత్ర ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పటాన్ చెరు రాష్ట్రంలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా గుర్తింపు పొందింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాట శ్రీనివాస్ స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. అందరూ కలిసి మెలిసి పని చేయండి పటాన్ చెరు కాబోయే ఎమ్మెల్యే కాట శ్రీనివాసే. పేదవారికి ప్రామాణికమైన విద్య, నాణ్యమైన వైద్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలబడ్డది కార్యకర్తలే ఆలస్యం అయినా కాంగ్రెస్ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు న్యాయం జరుగుతుందన్నారు.

ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమం, విద్య, వైద్య రంగాలతో పాటు మహిళా సాధికారతకు సీఎం రేవంత్ కట్టుబడి ఉన్నారు. సంగారెడ్డి జిల్లాకి బీహెచ్ఈఎల్, ఓడిఎఫ్, బీడీఎల్ ఐఐటి , హైదరాబాద్ తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. ఇందిరమ్మ మెదక్ ఎంపీగా ఉన్నప్పుడు జిల్లా అభివృద్ధి పథంలో నడిచిందన్నారు.ఈ కార్యక్రమంలో టీజీ ఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, పఠాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు , కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి బైపాస్ రోడ్డు పనులు వేగవంతం

- 5 చోట్ల జంక్షన్ లు ఏర్పాటు.
- జంక్షన్ లు ఆకర్షణీయంగా ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా తీర్చి దిద్దండి.



సంగారెడ్డి ఏప్రిల్ 12 మనం న్యూస్ ప్రతినిధి ..సంగారెడ్డి పట్టణం లోని బైపాస్ రోడ్ విస్తరణ పనులు వేగవంతం చేయాలని అధికారులకు టిపిసిసి జగ్గారెడ్డి సూచించారు ఆదివారం నాడు సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్ లో నిర్మాణం అవుతున్న పనులను హెచ్ఎండిఏ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 13 కోట్లతో చేపడుతున్న ఈ బై పాస్ రోడ్ లో ఐదు చోట్ల జంక్షన్ లు ఏర్పాటు చేయాలని హెచ్ఎండిఏ అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. ఈ నేపథ్యంలో ఐబి గెస్ట్ హౌస్ మొదలుకుని బసవేశ్వర చౌక్ వరకు ఐదు చోట్ల జంక్షన్ లు ఏర్పాటు కానున్నాయి. హెచ్ఎండిఏ అధికారులతో కలిసి జంక్షన్ లు ఏర్పాటయ్యే ఐబి చౌరస్తా ఆర్డీవో క్యాంప్ ఆఫీస్ చౌరస్తా ను పరిశీలించారు. జంక్షన్ లు ఏవిధంగా ఏర్పాటు చేయాలి, జంక్షన్ ల లో సుందరీకరణ పనులు చేయాలని, జంక్షన్ ల ను ఆకర్షణీయం గా తీర్చిదిద్దాలని హెచ్ఎండిఏ అధికారులకు జగ్గారెడ్డి సూచించారు. ప్రజలకు ఆహ్లాదాన్ని పంచెలా జంక్షన్ ల డిజైన్ లు ఉండాలని కన్సల్టెన్సీ ప్రతినిధుల ను ఆదేశించారు. జంక్షన్ లు ఏర్పాటు విషయం లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ కు ఇబ్బందులు కలగకుండా చూడాలని హెచ్ఎండిఏ అధికారులకు సూచించారు. రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలని, సాధ్యమైనంత త్వరలో పనులు పూర్తి కావాలని అధికారులకు జగ్గారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, నాయకులు కూన సంతోష్, కిరణ్ గౌడ్ , హెచ్ఎండిఏ ఇంజనీర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో ప్రగతి జూనియర్ కళాశాల ప్రభంజనం



నల్లగొండ --ఏప్రిల్ 12 (మనం ప్రతినిధి ) ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో నల్లగొండ పట్టణంలోని 'ప్రగతి జూనియర్ కళాశాల' విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారు. కళాశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఎం.పి.సి. విభాగంలో 1000 మార్కులకు గాను పి, చన్నిత 994, ఎమ్. శ్రీవల్లి 994, ఎన్. శ్రీసాయి తులసి 993, ఎమ్. శృతి - 993, ఎన్. దుర్గాభవాని 993, ఎన్. మనదీప్ 993, వి. రవిత్రనేని 993, బి. కాంచన-993, ఇదే విధంగా ఇరవై ఆరు మంది విద్యార్థులు 991 మార్కులు, ముఫై మంది విద్యార్థులు 990 మార్కులు సాధించారు. బైపిసి విభాగంలో పి. శివాని 993, ఎమ్. అక్షిత 991 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో ఎం.పి.సి. విభాగంలో 470 మార్కులకు గాను సిహచ్. హరీష్ 468, ఎమ్. చరణ్ - 468, ఆర్. శృతి - 468, పి .శ్రీనిధి - 468, జి.శ్రీచరణ్ -468.వి.గీతక- 468, ఎన్.కీర్తి- 468, కె. శ్రీమేఘన - 468, వి. స్నేహ 468, సి.హెచ్. తేజశ్రీ - 468, వి. భవాని- 468 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారు. బై.పి.సి. విభాగంలో జి. సుదీప్తి 437, - ఎమ్డి ధనీష్ హుస్సేన్ 436,ఎ. జాహ్నవి - 436. కె. మోక్ష -- 436, సిహెచ్.శ్రావణి -436 . డి ఓం ప్రకాష్- 435.ఐ. అక్షర - 435. బి.భవాని -435.ఎ.మనిదీప్ - 434, కె. సిరి- 434, మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన కళాశాల విద్యార్థులందరినీ, కళాశాల చైర్మన్ చందాకృష్ణమూర్తి మరియు డైరెక్టర్లు ఎ. నరేందర్ బాబు, ఎన్. శశిధర్రావు, చందా శ్రీనివాస్, పైళ్ళ రమేష్ రెడ్డి మరియు అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

# ఇంటర్ ఫలితాలలో కోట రేసోనన్సు జూనియర్ కళాశాల విజయ దుందుభి




కరీంనగర్ ఏప్రిల్ 12(మనం బ్యూరో): ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో కరీంనగర్ నగరంలో గల కోట ఇన్స్టిట్యూట్ వారి రెజోనెన్స్ జూనియర్ కళాశాల అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో చరిత్ర సృష్టించింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470కి గాను గాలి సౌమ్యశ్రీ 469 మార్కులు సాధించి రాష్ట్ర ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. అదే విభాగంలో ఖి. సాత్విక్, వేముల అఖిల, కే. శ్రీ సహస్ర రెడ్డిలు 468 మార్కులు సాధించి అగ్రశ్రేణిలో నిలిచారు. అదేవిధంగా 11 మంది విద్యార్థులు 467 మార్కులు, 17 మంది 466 మార్కులు సాధించగా, 465 పైన 42 మంది, 460 పైన 110 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. జూనియర్ బైపిసి విభాగంలో 438 మార్కులతో పి శరణ్య రాష్ట్ర ప్రథమ స్థానం సాధించడం విశేషం. ఎం. సిద్ధి 437 మార్కులు సాధించారు. ఈ విభాగంలో 430 పైన 18 మంది విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కే. సహనసిరి 995 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. 980 పైన 46 మంది విద్యార్థులు మార్కులు సాధించడం విశేషం. బైపీసీ విభాగంలో జి. రోషిని 993, ఎం. శ్రీష 992 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. 90 శాతం పైగా ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రభంజనం సృష్టించింది. అదేవిధంగా సబ్జెక్టుల వారీగా 100% మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగా ఉంది. ఇంగ్లీష్లో 3 మంది, మ్యాథ్స్-అలో 100 మంది, మ్యాథ్స్-ఆలో 156 మంది, ఫిజిక్స్లో 425 మంది, కెమిస్ట్రీలో 355 మంది, బాటనీ లో 41 మంది, జువాలజీ లో 40 మంది విద్యార్థులు పూర్తి మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడం తెలంగాణతో పాటు కరీంనగర్ జిల్లాకు గర్వకారణమని అన్నారు. విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత్వం కలిసొచ్చినప్పుడు ఇలాంటి అద్భుత ఫలితాలు సాధ్యమవుతాయని ఆయన పేర్కొన్నారు. సంస్థ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందానికి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# ట్రినిటీ జూనియర్ కళాశాల, ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత విజయం




కరీంనగర్ ఏప్రిల్ 12(మనం న్యూస్): రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి ఆదివారం ప్రకటించిన ఫలితాల్లో కరీంనగర్ లోని ట్రినిటీ జూనియర్ కళాశాల విద్యార్థులు అసాధారణ ప్రతిభ కనబరిచి అద్భుత విజయం సాధించారు. ఈ కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో ఉత్తీర్ణులవడమే కాకుండా, అత్యుత్తమ మార్కులు కూడా సాధించారు. ద్వితీయ సంవత్సరం అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు. ఎంపీసీ లో సహస్ర వి. వికిత వి, నేహ జి. శ్రీ తులసి ఏ, మధురిమ జి. హారిక ఏ 1000 మార్కులకు గాను 995 మార్కులు సాధించారు. బైపీసీ లో హసీబా ఉన్నమ అయేషా ఫాతిమా హాసిని సిహెచ్ 1000 మార్కులకు 995 మార్కులు సాధించారు ప్రథమ సంవత్సరం అత్యుత్తమ మార్కులు సాదించిన విద్యార్థులు ఎంపీసీ లో ప్రహలా ప్రాంసిక కే. లాస్య జి శ్రీ చరణి పి, లహరి ఆర్, కీర్తన పి 470 మార్కులకు గాను 468 మార్కులు, బైపిసి లో సోనియా బిస్తా అఖిల సిహెచ్ విష్ణు ప్రియ కే, అక్షర డి. మనీష పి 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించారు. సీనియర్ ఇంటర్ లో 990 పైగా 71 మంది. జూనియర్ ఇంటర్ ఎంపీసీ లో 465 మార్కులకు పైగా 41 మంది బైపీసీ లో 435 మార్కులకు పైగా 10 మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు ఈ సందర్భంగా ట్రినిటీ జూనియర్ కళాశాల వ్యవస్థాపక చైర్మన్ శ్రీ దాసరి మనోహర్ రెడ్డి టాపర్లను అభినందిస్తూ, విద్యార్థుల కృషి, పట్టుదల, క్రమశిక్షణే ఈ విజయానికి ప్రధాన కారణమని అన్నారు. వారు చూపిన అంకితభావం నిజంగా ప్రశంసనీయమని, ఈ విజయంలో తల్లిదండ్రుల పాత్రను కూడా ఆయన అభినందించారు. తమ పిల్లలపై తల్లిదండ్రులు చూపిన విశ్వాసం, సహనం, సహకారమే వారిని బలంగా తయారు చేశాయని ఆయన వ్యాఖ్యానించారు. అధ్యాపక బృందం యొక్క నిరంతర కృషి, నిబద్ధతే ఈ విజయానికి ప్రధాన కారణమని ఆయన ప్రశంసించారు. ప్రతి సంవత్సరం ట్రినిటీ జునియర్ కళాశాల ఇంటర్మీడియట్ మరియు ఐఐటి జేఈఈ మెయిన్స్. అడ్వాన్సుడ్ నీట్ వంటి జాతీయ స్థాయి పరీక్షలలో అగ్రస్థానంలో నిలుస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు ఒక బలమైన పునాదిని వేస్తోందని తెలియచేసారు. భవిష్యత్తులో విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలను అదిరోహించాలని, అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ట్రినిటీ జూనియర్ కళాశాల తరపున ఈ అద్భుతమైన ఫలితాలను సాధించడం చాలా సంతోషంగా ఉందని కళాశాల చైర్మన్ శ్రీ దాసరి ప్రశాంత్ రెడ్డి అన్నారు. మా విద్యార్థులు సాధించిన ప్రతి మార్కు, ప్రతి ర్యాంకు వెనుక ఎంతో కఠోర శ్రమ ఉంది. లక్ష్యాన్ని చేరుకోవడానికి విద్యార్థులు చూపిన ఏకాగ్రత, క్రమశిక్షణ, పట్టుదల నిజంగా స్ఫూర్తిదాయకం. వారు ఈరోజు సాధించిన విజయం వారి భవిష్యత్తుకు బలమైన పునాది అని ఆయన అన్నారు. తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వారు చూపిన విశ్వాసం, మద్దతు లేకుండా ఇది సాధ్యమయ్యేది కాదని అన్నారు. విద్యార్థులకు చాలా సమర్థవంతంగా మార్గనిర్దేశం చేసి, ఈ ఫలితాలను సాధించిన అధ్యాపక బృందం కృషిని ఆయన అభినందించారు. వారు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి, మరెన్నో గొప్ప విజయాలు సాదిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇంటర్ ఫలితాలలో గౌతమి కళాశాల విజయ ప్రభంజనం



నల్లగొండ, ఏప్రిల్ 12 (మనం ప్రతినిధి): తెలంగాణ ఇంటర్ ఫలితాలలో నల్లగొండ పట్టణంలో 'గౌతమి విద్యాసంస్థలకు' చెందిన విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాదించి ఉమ్మడి నల్లగొండ జిల్లాకె వన్నె తెచ్చారు. ఇంటర్ మొదటి సంవత్సరం యం.పి.సి విభాగంలో కె. సుదీక్షా 468, కె. హసిని 468, బుర్రి కావేరి 468, జుహ నూరిన్ 467, నలహిదా తన్వీర్ 467, కె. హరిని 467, ఎన్. ప్రపన్న 467, పి. రమ్య 467, డి. ప్రవళిక 467, ఎ. వర్ష 467, ఎం. శివాని 467, యశ్వంత్ రెడ్డి 467 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో ఆర్. జ్యోతిక 438, డి. రేశ్మాదేవి 437, పి. ప్రసన్న 437, ఎం. గాయత్రి 437, కె హనీషా 437, ఎ . స్పందన 437, ద్వితీయ సంవత్సరం విభాగంలో ఎం. పీ.సీ నందు జె. అనూష 992 పి. శ్రీ చరణ్ 992, ఎన్. తేజస్విని 991, కె. అనుష్క 991, డి. స్పందన 991, ఎం. అర్జున్ 991, పవన్ కుమార్ రెడ్డి 991 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం జై.పీ.సీ విభాగంలో వి. ప్రణవిక 993, సమమా సిరెన్ 992,కె. సాత్విక 992, కె. దీక్షిత 992, ఎస్. నిఖిత 992, ఎన్. సతీష్ కుమార్ 991 వంటి వరుస మార్కులతో గౌతమి విద్యార్థులు విజయకేతనం ఎగురవేసారు. కళాశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంనుండి ఎంతో క్రమశిక్షణతో సాధన చేయటం వలన మరియు అద్యాపకుల శిక్షణ వలన అత్యుత్తమ ఫలితాలను సాదించారు. ఇట్టి ఫలితాలు సాదించిన విద్యార్థులను, అత్యుత్తమ విద్యాబోధన గావించిన అధ్యాపకులను గౌతమి విద్యాసంస్థల డైరెక్టర్లు కాసర్ల వెంకట్ రెడ్డి, చల్లా వెంకటరమణ, కొమ్మిడి రఘుపాల్ రెడ్డి, పుట్ట వెంకటరమణా రెడ్డి లు అభినందించారు.

## పంట నష్టపరిహారం రాకపోవడంకు కారణం ప్రభుత్వమే



- టీడీపీ నియోజకవర్గం ఇంచార్జి దారావత్ దేవా నాయక్

ములుగు, ఏప్రిల్ 12(మనంన్యూస్): మేడారం రైతులకు రెండో పంట నష్ట పరిహారం రాకపోవడం కు ప్రధాన కారణం గత బిఆర్ స్ మరియు ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వం మరియు ఆ పార్టీ ప్రజాప్రతినిధులు కారణం అని ఆరోపించారు. గతం లో తెలంగాణ వచ్చాక ఇక్కడ నుండి చందులాల్ మంత్రి ఏం చేశారు సీఎం కెసిఆర్ లు పంట నష్టపరిహారం రాకుండా చేశారు ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి పీఎం మోడీ,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లు కూడా నష్ట పరిహారం రాకపోవడం కు ప్రధాన కారణం అని దారావత్ దేవా ఆరోపించారు.

# నమ్మితే.. నట్టేట ముంచిండ్రు

## నమ్మి కోటి రూపాయలు అప్పజెప్పిన కంపెనీ

## పట్టుకుని పత్తా లేకుండాపోయిన కేటుగాళ్లు..!




హైదరాబాద్,ఏప్రిల్ 12(మనం న్యూస్): సికింద్రాబాద్ నగరం ఎప్పుడూ రద్దీగా, కోలాహలంగా ఉంటుంది. తాజాగా వెలుగులోకి వచ్చిన ఒక ఘటన హైదరాబాద్ మహానగరాన్ని ఉలిక్కిపడేలా చేసింది. నమ్మకమే పెట్టుబడిగా సాగే ఒక క్యాష్ మేనేజ్మెంట్ ఏజెన్సీలో ఇద్దరు ఉద్యోగులు నమ్మకద్రోహానికి పాల్పడ్డారు. వాసిరెడ్డి, లతీఫ్ అనే ఇద్దరు వ్యక్తులు గత కొన్నేళ్లుగా ఒక ప్రముఖ నగదు నిర్వహణ సంస్థలో నమ్మకమైన ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. సదరు ఏజెన్సీకి చెందిన బోయిన్పల్లి కార్యాలయం నుండి వివిధ ప్రాంతాల్లోని ఏటీఎంలలో నగదు నింపడం వారి విధి. ఈ క్రమంలోనే ఒక కోటి రూపాయల నగదును ఏటీఎంలలో డిపాజిట్ చేయాలని వారికి అప్పగించారు. అయితే, ఆ సాయంత్రానికి వారు తిరిగి రాలేదు. ఆ తర్వాత రెండు రోజుల నుంచి ఇద్దరు వ్యక్తులు కనిపించకుండాపోయారు.

**పెద్ద ఎత్తున తేడా:**

ఏజెన్సీ అధికారులు మరుసటి రోజు నిర్వహించిన అంతర్గత ఆడిటింగ్లో పెద్ద ఎత్తున నగదు తేడా ఉన్నట్లు గమనించారు. ముఖ్యంగా ఎస్.ఆర్.నగర్ పరిసరాల్లోని ఎనిమిది ఏటీఎంలలో ఒక్క రూపాయి కూడా డిపాజిట్ కాలేదని తేలింది. ఎస్ఆర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. నిందితులు ప్రయాణించిన వాహనం, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ చుట్టుపక్కల ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. వారి కాల్ డేటా రికార్డుల ఆధారంగా ఎవరితో మాట్లాడారో విశ్లేషిస్తున్నారు. నమ్మిన సంస్థనేమోసం చేసి కోటి రూపాయలతో పరారైన ఈ కిలాడీల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. నగరంలో చర్చనీయాంశంగా మారిన ఈ ఘటన, నగదు నిర్వహణ సంస్థలలో భద్రతా లోపాలను మరోసారి వేలెత్తి చూపింది.

# శ్రీ చైతన్య విద్యాసంస్థల విజయం




- ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ప్రతిభ

కరీంనగర్ ఏప్రిల్ 12(మనం బ్యూరో): తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఆదివారం విడుదల చేసిన మొదటి, రెండవ సంవత్సర ఫలితాల్లో కరీంనగర్లోని శ్రీ చైతన్య విద్యాసంస్థల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభలో విద్యార్థులను, వారి తల్లిదండ్రులను యాజమాన్యం ఘనంగా సత్కరించింది. రెండవ సంవత్సర ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థులు రికార్డు స్థాయి మార్కులతో సత్తా చాటారు. గణిత, భౌతిక, రసాయన శాస్త్ర విభాగంలో 1000 మార్కులకు గాను 995 మార్కులతో బి. హరికిరణ్ కుమార్, కె. మైత్రి, యు. వారూ హాసిని అగ్రస్థానంలో నిలిచారు. అదేవిధంగా మరో 20 మంది విద్యార్థులు 990 కంటే ఎక్కువ మార్కులు సాధించారు. జీవశాస్త్ర విభాగంలో 994 మార్కులతో ఎ. అక్షరి, ఓ. శ్రీనివాస్ అద్భుత ప్రతిభ కనబరిచగా, 18 మంది విద్యార్థులు 980 పైచిలుకు మార్కులు సాధించారు. వాణిజ్య-ఆర్థిక విభాగంలో 974, పౌరశాస్త్ర-ఆర్థిక విభాగంలో 984 మార్కులతో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. మొదటి సంవత్సరం ఫలితాల్లోనూ విద్యార్థులు అదే ఉత్సాహాన్ని కొనసాగించారు. గణిత, భౌతిక, రసాయన శాస్త్ర విభాగంలో 468 మార్కులతో బి. ప్రశాంత్ గౌడ్ అగ్రస్థానంలో నిలవగా, జీవశాస్త్ర విభాగంలో 438 మార్కులతో పి. మోహన్, ఎ. సిద్ధార్థ్ ప్రతిభ కనబరిచారు. వృత్తిపర విద్య విభాగంలో సి. నిఖిత కృష్ణ 494 మార్కులతో ప్రత్యేక గుర్తింపు పొందారు.ఈ విజయంపై శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రణాళికాబద్ధమైన బోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల క్రమశిక్షణ, పట్టుదల వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సైతం ఉన్నత స్థాయి విద్యను అందిస్తూ, వారిని జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో విజయవంతులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్లు నరేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# అన్నం ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

## భరత్ వర్ధంతి సందర్భంగా అన్నదానం భాగం




ఖమ్మం, ఏప్రిల్ 12(మనం న్యూస్): 'అన్నం సేవా ఫౌండేషన్' సేవలు ప్రశంసనీయమని అభాగ్యుల పట్ల వారు చూపిస్తున్న ఆదరణ, ప్రేమ మరువలేనివని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. మానవతను పెంపొందించే రీతిలో అనాథశరణాలయంలో సేవలు చేస్తున్నారని ఆయన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్ కుమారుడు పగడాల భరత్ రెండవ వర్ధంతి సందర్భంగా అనాథశరణాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని హేమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ భరత్ ఉత్తమ ఆశయాలతో జీవించాడని యుక్త వయస్సులోనే సమాజం పట్ల అవగాహన పెంచుకుని అందుకు అనుగుణంగా ప్రగతిశీల భావాలతో ముందుకు సాగాడన్నారు. దురదృష్టవశాత్తు భరత్ మరణించాడని భరత్ మరణం ఆయన కుటుంబానికే గాక కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటన్నారు. వారి కుటుంబ సభ్యులు వర్ధంతి సందర్భంగా అనాథ శరణాలయంలో అన్నదానం ఏర్పాటు చేయడం -అభినందనీయమన్నారు. ఏ దిక్కు లేని మతి స్థిమితం కూడా సరిగ్గా లేని వారికి అన్నం ఫౌండేషన్ ఛైర్మన్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సేవలు అందిస్తున్నారని ఇది గొప్ప సేవా గుణమన్నారు. అనాథలకు, అభాగ్యులకు ప్రభుత్వం నుంచి సహాయం అందేవిధంగా కృషి చేస్తామని హేమంతరావు తెలిపారు. అన్నం ఫౌండేషన్కు సిపిఐ అన్ని విధాలా సహకరిస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి -ఎస్కె జానిమియా, భరత్ కుటుంబ సభ్యులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పగడాల మల్లేష్, సువర్ణ, అవినాష్, విజయశ్రీ, సిపిఐ నాయకులు వరదా నర్సింహారావు, చింతల రమేష్, రావుల హన్మంతరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# సామినేని హిమవంతరావు నిబద్ధత, నిజాయితీ కలిగిన ఆదర్శ మూర్తి

## వారి ఆశయాలను, ఆలోచనలు ముందుకు తీసుకెళదాం

## రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు

## సామినేని హిమంతరావు విగ్రహావిష్కరణ



ఖమ్మం ఏప్రిల్ 12(మనం న్యూస్): పిఆర్టియు సంఘ వ్యవస్థాపకులు సామినేని హిమవంతరావు విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఆదివారం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంఘ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు . ముందుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా శాఖ అధ్యక్షులు కట్టా శేఖర్ రావు అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ సామినేని హిమవంత రావుతో నాలుగు దశాబ్దాల వ్యక్తిగత అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు . సామినేని హిమవంత రావు నిబద్ధత నిజాయితీకి నిలువుటద్దమని ఈనాటి తరం వారి నుంచి ఎంతో నేర్చుకోవాల్సింది ఉందని పేర్కొన్నారు . నల్గొండ-ఖమ్మం - వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్టియు సంఘాన్ని స్థాపించి రాష్ట్రం లోని ఉపాధ్యాయ సంక్షేమానికి విద్యారంగ అభివృద్ధికి ఎంతో పాటు పడ్డారని శాసనమండలిలో తొలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పనిచేసి ఉపాధ్యాయులకు ఎన్నో రాయితీలు, ప్రయోజనాలు తీసుకొచ్చిన గొప్ప నాయకుడు అని పేర్కొన్నారు . వారి జీవితం మనందరికీ ఆదర్శమని సంఘస్థాపన నుండి పిఆర్టియు ఎదుగుదలకు అభివృద్ధికి ఎంతో కృషి చేసారని వారి కృషి ఫలితంగానే క్రమశిక్షణ విలువలతో కూడిన పెద్ద ఉపాధ్యాయ సంఘం గా పిఆర్టియు ఎదిగిందని పేర్కొన్నారు . రాష్ట్ర అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం నడిబొడ్డున ఇంత పెద్ద సంఘ కార్యాలయాన్ని నిర్మించుకున్న పిఆర్టియు ఖమ్మం జిల్లా కుటుంబ సభ్యులందరికీ రాష్ట్ర శాఖ పక్షాన పేరుపేరునా అభినందనలు తెలియజేస్తున్నామని సంఘ కార్యాలయానికి పెద్ద ఎత్తున విరాళాలు అందజేసిన సామినేని హిమవంతరావు కుమారులు రమేష్ కి వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర బిక్షం గౌడ్, ఆడిట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ నీరజ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, హిమవంత రావు, సమకాలీకులు ఉపాధ్యాయ మాస పత్రిక మాజీ ఎడిటర్ కొల్లు మధు సూదన్ రావు, కాంగ్రెస్ నాయకులు పువ్వాల్ల దుర్గా ప్రసాద్, హిమవంత రావు, కుమారుడు రమేష్, పిఆర్టియు జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్ రంగారావు, మాజీ జిల్లా అధ్యక్షులు పి ఆర్ పి ఏ రాష్ట్ర అధ్యక్షులు మోత్కూరి మధు, ప్రధాన కార్యదర్శి కందుల వెంకట నర్సయ్య, పి ఆర్ పి ఏ జిల్లా కన్వీనర్ యలమద్ది వెంకటేశ్వర్లు, ఏఐఎఫ్టీవో ఉపాధ్యక్షులు చిత్తలూరి ప్రసాదరావు, మహబూబాబాద్ నల్గొండ, సూర్యాపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు, రాష్ట, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు, కార్యకర్తలు హిమవంత రావు కుటుంబ సభ్యులు, బందు మిత్రులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై మంత్రి తుమ్మల సమీక్ష



ఖమ్మం, ఏప్రిల్ 12(మనం న్యూస్)ః ఖమ్మం నియోజకవర్గంలో అమలు జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు గృహ నిర్మాణ సంస్థ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఇప్పటి వరకు మంజూరైన ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, పనులు ఎక్కడైనా ఆలస్యం అవుతున్నట్లయితే తక్షణ చర్యలు తీసుకుని మే నెలాఖరు లోపు అన్ని ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు గృహ ప్రవేశాలు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను స్పష్టంగా ఆదేశించారు. ఇండ్లు మంజూరు అయ్యి కూడా నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అటువంటి లబ్ధిదారుల స్థానంలో నిజంగా అత్యంత నిరుపేదలు, గుడిసెలలో నివసిస్తున్న అర్హులైన వారికి అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పథకం ప్రయోజనం నిజమైన అర్హులకు చేరేలా పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేద ప్రజలకు గృహ సౌకర్యం కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అధికారులు సమన్వయంతో పని చేసి లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని మంత్రి హితవు పలికారు. ఈ సమావేశంలో రఘునాథపాలెం మండల పరిషత్ అభివృద్ధి అధికారి అశోక్, గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లు శ్రీనివాస్, అలాగే ఖమ్మం నియోజకవర్గ ఇంచార్జ్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సీఎం చంద్రబాబుతో గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ చైర్మన్ దోర్జే గ్యాంబా భేటీ



అమరావతి,మనం ప్రత్యేక ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ చైర్మన్ పి దోర్జే గ్యాంబా సీఎం క్యాంపు కార్యాలయంలో ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో చేపట్టిన జల సంరక్షణ, సమర్ధ నీటి నిర్వహణ చర్యలు గురించి దోర్జే గ్యాంబాకు ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలోని నదీపరివాహక ప్రాంతాల్లో అవేర్ సంస్థ ద్వారా జల వనరుల వివరాలు రియల్ టైమ్లో నమోదు చేస్తున్నట్టు తెలిపారు. వరద జలాలను సద్వినియోగం చేసుకుంటున్న తీరును, నదుల అనుసంధానంపై రూపొందించిన ప్రణాళికల గురించి వెల్లడించారు. అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెద్దవాగు ప్రాజెక్టు సమస్యపై చర్చించారు. గత సీజన్లో పెద్దవాగు పొంగి కట్ట తెగడంతో రెండు రాష్ట్రాల్లోనూ వరదలు సంభవించాయని, ఈ కారణంగా ప్రజలు ఇబ్బంది పడిన విషయం ఈ సమావేశంలో చర్చకు వచ్చింది. పెద్దవాగు ప్రాజెక్టు కట్టను బలోపేతం చేయడానికి తెలంగాణ రాష్ట్రంతో కలిసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్టు దోర్జే గ్యాంబాకు సీఎం తెలిపారు.

# సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



దమ్మపేట, ఏప్రిల్ 12 (మనం న్యూస్)ః దమ్మపేట మండలం సీతారామ పురం గ్రామంలో శ్రీ కోదండ రామాలయ విగ్రహ మరియు ముత్యాలమ్మ తల్లి, బొడ్రాయి (నాభిశిలా) ప్రతిష్ఠా మహోత్స వంలో గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని కమిటీ వారు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, చీకటి రామయ్య ,గణేష్ పాడు సర్పంచ్ మీడియం వెంకటేష్, గుండె శంకర్,నెల్లూరి గోపాల కృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ఆర్జేసి విద్యార్థుల ప్రభంజనం



ఖమ్మం, ఏప్రిల్ 12(మనం న్యూస్): ఇంటర్మీడియట్ బోర్డు ఆదివారం విడుదల చేసిన ఫలితాల్లో ఖమ్మం ఆర్.జె.సి.విద్యార్థులు వారి సత్తా చాటిప్రభంజనం సృష్టించారు. బైపిసి ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎస్.భానుమతి 975/1000 మార్కులు సాధించగా బైపీసీ మొదటి సంవత్సరం,సీ ఈ సి మొదటి సంవత్సరం విద్యార్థులు సి హెచ్ త్రిష, సి హెచ్ సాహితి లు 414/440, ఎస్.ఆకాష్ 448/500మార్కులు, సి ఈ సీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని కె.రమ్య900/1000 మార్కులు సాధించారు.కాగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ అభినందించి శుభా కాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచే లా తమ అధ్యాపక బృందం శిక్షణ ను ఇస్తుందని తెలిపారు.సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించటం తమ ప్రత్యేకత అని తెలిపారు ఉత్తమ ఫలితాలు సాధించిన తమ విద్యార్థులు భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీపతి, ఇన్చార్జి టి.ఉపేందర్ పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలి

- ఇవే మనమిచ్చే వనజీవి రామయ్య కి నిజమేనా నివాళులు

ఖమ్మం , ఏప్రిల్ 12(మనం న్యూస్): పద్మశ్రీ వనజీవి రామయ్య వర్ధంతి సందర్భంగా మున్సిపల్ ఫ్రీడమ్ పార్క్ 53వ డివిజన్ లో డా.కడవెండి వేణుగోపాల్ ప్రముఖ సామాజికవేత్తపర్యావరణ మిత్ర జాతీయ అవార్డు గ్రహీత ఆధ్వర్యంలో పండ్ల మొక్కలు నాటారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ప్రకృతిని కాలుష్యం లేని వాతావరణంగా చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ప్రేమికులు బొడ్ల నారాయణ రావు, పెద్దినేని కృష్ణమూర్తి, ఎర్రగుంట మధుసూదన్ రావు, మాధవరపు సీతారామచంద్రమూర్తి, ఎడ్ల నాగేశ్వరరావు, ఆర్ జె వెంకటేశ్వర్లు, కంది నాగాచారి, కోట రామకృష్ణ పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి ర్యాంకులతో అగ్రస్థానంలో నలంద విద్యార్థులు




లక్ష్మీదేవిపల్లి ఏప్రిల్ 12 (మనంన్యూస్): ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో కొత్తగూడెం నలంద జూనియర్ కళాశాల రాష్ట్ర స్థాయిలో అనేక ర్యాంకులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది అత్యధిక ర్యాంకులు సాధించడం విశేషమని కళాశాల యాజమాన్యం తెలిపింది. జూనియర్ ఎంపీసీ విభాగంలో పి. చరణ్ (2644100829) 469/470 మార్కులతో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచారు. ఉజ్వల్ అభినవ్ సాయి 468/470 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించారు. హారిక భరణి, పి. హర్షిని, జస్వంత రోజ్ లు 467/470 మార్కులతో జిల్లాలో అగ్రస్థానంలో నిలిచారు. ఎండి ఆహాద్ ఖాన్, ఎన్ నాగ సుజిత్, ఎస్.కె సమీరా, గోలి భావన, వి. భావన, ఏ. లలిత ఆదిత్య లకు 466/470 మార్కులు రావడం విశేషం. ఈ విభాగంలో 30 మంది విద్యార్థులు 460 పైగా మార్కులు సాధించడం గర్వకారణం అని సీఈఓ చైతన్య కృష్ణ తెలిపారు. జూనియర్ బైపీసీ విభాగంలో సాధనాల శ్రీ లక్ష్మీ మౌనిక (2644100946) 436/440 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. కె. రేఖ శ్రీ 435/440 మార్కులు సాధించారు. ఏ. చరిష్మా, ఎండి మహీన్ తన్విన్ 434/440 మార్కులతో జిల్లాలో అగ్రగాములుగా నిలిచారు. జి. అభినవి, జి. రమేష్, బండారి శ్రేష్ఠిత మూన్, పి. నవ్య తదితరులు 433 పైగా మార్కులు సాధించారు. ఈ విభాగంలో 17 మంది విద్యార్థులు 420 పైగా మార్కులు సాధించడం విశేషం. జూనియర్ ఎంఈసీవిభాగంలో జి. ఊర్మిళ (2644101323) 493/500 మార్కులతో రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానాల్లో నిలిచారు. జి. సాయి మితిల, ఆర్. అక్షయ్ 483/500 మార్కులతో జిల్లాలో అగ్రగాములుగా నిలిచారు. సీఈసీ విభాగంలో ఎస్. కౌశిక్ 489/500 మార్కులతో జిల్లాలో అగ్రస్థానంలో నిలిచారు. ఎండి సనా రజాక్, పి. మంజు వరుసగా 488, 483 మార్కులు సాధించారు.

### ద్వితీయ సంవత్సర ఫలితాల్లోనూ సత్తా...

ద్వితీయ సంవత్సర ఎంపీసీ విభాగంలో తిమ్మిశెట్టి ప్రవళిక (2644200055) 994/1000 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించింది. ఇస్లావత్ నాగరాజు 993/1000 మార్కులు సాధించారు. పి.పవన్ శంకర్, జి. హన్సిక 990/1000 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో డి. వినీలా (2644202126) 990/1000 మార్కులు సాధించారు. టీ. మైత్రి 986 మార్కులు, బానోతు రూప, ఎం. సహస్ర 986 మార్కులు సాధించారు. ఎంఈసీ విభాగంలో జి. రంగలహరి 976/1000 మార్కులు సాధించగా, సీఈసీ విభాగంలో భూక్య కుషిత 964/1000 మార్కులు సాధించారు. రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించి కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కళాశాల చైర్మన్ ఎం. వెంకట చౌదరి, సీఈఓ చైతన్య కృష్ణ, ప్రిన్సిపాల్ ఐ.వి. మల్లికార్జునరావు, ఏవో రమేష్ తదితరులు అభినందించారు. కాన్సెప్ట్ ఆధారిత బోధన వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని కళాశాల యాజమాన్యం పేర్కొంది.




# ఇంటర్ ఫలితాలలో 'కృష్ణవేణి' విద్యార్థుల ప్రతిభ

## అభినందించింది విద్యాసంస్థల డైరెక్టర్లు

లక్ష్మీదేవిపల్లి ఏప్రిల్ 12 (మనం న్యూస్): ఆదివారం ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో కృష్ణవేణి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూపులో కె. కావ్యకళ 1000 కి 995 మార్కులు, యన్. చందన 1000 కి 995 మార్కులు సాధించి, అగ్రగామి విద్యార్థులుగా నిలిచారు. బైపీసీ లో జి.ప్రహర్ష 1000 కి 994 మార్కులు సాధించి, రాష్ట్రంలో అగ్రగామి విద్యార్థిగా నిలిచింది. అదే విధంగా జూనియర్ ఇంటర్ ఎంపీసీ లో సి. హెచ్. భావన 470 కి 468 మార్కులు, కె. పల్లవి 467 మార్కులు, ఎస్.కె. ఫాతిమా 466 మార్కులు సాధించి, అగ్రగామి విద్యార్థులుగా నిలిచారు. బైపీసీ లో సి. హెచ్. ప్రశాంత్ 440 మార్కులకి 437 మార్కులు సాధించాడు. జూనియర్ ఇంటర్ సీఈసీ లో ఇ. గీతిక 500 మార్కులకు 489 మార్కులు సాధించింది. విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించేటట్లు కృషి చేసిన అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యార్థులు మంచి ఫలితాలు సాధించినందుకు డైరెక్టర్స్ యం. కోటేశ్వరరావు, జి. జగదీష్, వై.వెంకటేశ్వరరావు, డీన్ రామారావులు అభినందనలు తెలియజేశారు.

# బాలికల ఆరోగ్య భవిష్యత్తుకు రక్షణ కవచం

## హెచ్.పి.వి. వ్యాక్సినేషన్లో ఖమ్మం అగ్రగామి

## హెచ్.పి.వి. టీకా తీసుకొని గర్భాశయ క్యాన్సర్ ను దూరం చేద్దాం

## సర్వికల్ క్యాన్సర్ నివారణ వాక్సినేషన్ లో ఖమ్మం ముందంజ - ప్రజారోగ్య రంగంలో మైలురాయి



ఖమ్మం, ఏప్రిల్ 12(మనం బ్యూరో): మహిళల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే వ్యాధుల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ఒకటి. ఈ వ్యాధి కారణంగా ప్రతి సంవత్సరం అనేక కుటుంబాలు బాధను అనుభవిస్తున్నాయి. హెచ్.పి.వి. వ్యాక్సిన్ అందించడం ద్వారా ఈ ప్రమాదాన్ని ముందుగానే తగ్గించే దిశగా ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన కార్యక్రమం ప్రజారోగ్య రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది. బాలికల ఆరోగ్య రక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకుని అమలు చేస్తున్న ఈ కార్యక్రమం సమాజంలో అవగాహన పెంచడంలో కూడా కీలక పాత్ర పోషిస్తోంది. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమర్థ నాయకత్వం, నిరంతర పర్యవేక్షణతో ఖమ్మం జిల్లాలో హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోంది. ప్రతి అర్హత కలిగిన బాలికను గుర్తించి, వారికి వ్యాక్సిన్ అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయడం, ప్రతి దశలో పర్యవేక్షణ జరగడం వల్ల కార్యక్రమం విజయవంతమైంది. ఈ క్రమంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే జిల్లా ఫస్ట్గా నిలిచి ప్రత్యేక గుర్తింపు పొందింది. ఏప్రిల్ 10 నాటి నివేదిక ప్రకారం జిల్లాలో ఇప్పటి వరకు 3,040 మంది బాలికలకు వ్యాక్సిన్ అందించడం ద్వారా లక్ష్య సాధన దిశగా దృఢంగా అడుగులుపడుతున్నాయి. ఒకే రోజులో 33 మంది బాలికలకు వ్యాక్సిన్ అందించడం కూడా ఆరోగ్య శాఖ సిబ్బంది కృషిని ప్రతిబింబిస్తోంది. ప్రతి బాలిక ఆరోగ్య భద్రత కోసం పనిచేసిన సమిష్టి కృషి.

హెచ్.పి.వి. వైరస్ వల్ల గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ మాత్రమే కాకుండా మరికొన్ని ప్రమాదకర క్యాన్సర్లు కూడా తగ్గుతాయి. ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ ను మాత్రమే కాకుండా అనల్, వజైనల్, గొంతు క్యాన్సర్ వంటి సుమారు ఆరు రకాల క్యాన్సర్లు నుంచి రక్షణ పొందవచ్చు. చిన్న వయస్సు (14-15 ఏళ్లలో)లోనే ఈ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల శరీరంలో బలమైన యాంటీబాడీలు ఏర్పడి దీర్ఘకాలిక రోగనిరోధక శక్తి లభిస్తుంది. దీని వల్ల భవిష్యత్లో క్యాన్సర్ ముప్పును గణనీయంగా తగ్గించవచ్చు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయడంలో ఖమ్మం జిల్లా ఆరోగ్య శాఖ సమర్థవంతంగా పని చేసింది. ప్రపంచవ్యాప్తంగా అనేకమంది బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకున్న నేపథ్యంలో, ఇది పూర్తిగా సురక్షితమైనదని వైద్యపరంగా నిరూపితమైంది. ఈ విశ్వాసాన్ని ప్రజల్లో పెంపొందించడంలో ఖమ్మం జిల్లా ఆరోగ్య సిబ్బంది కీలక పాత్ర పోషించారు. ప్రారంభంలో ఉన్న సందేహాలను తొలగిస్తూ తల్లిదండ్రులకు స్పష్టమైన అవగాహన కల్పించారు. ఫలితంగా తల్లిదండ్రులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ బాలికలకు వ్యాక్సిన్ వేయించేందుకు ఆసక్తి చూపించారు. ఈ విశ్వాసమే ఈ కార్యక్రమ విజయానికి బలమైన పునాది అయింది.

వ్యాక్సినేషన్ ప్రక్రియలో భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వబడింది. వ్యాక్సిన్ తీసుకునే ముందు భోజనం చేయడం తప్పనిసరి చేయడం, తల్లిదండ్రుల సమక్షంలోనే వ్యాక్సిన్ ఇవ్వడం వంటి నియమాలను ఖచ్చితంగా అమలు చేస్తున్నారు. అలాగే అర్హత ప్రమాణాలను స్పష్టంగా తెలియజేసి, అనర్హులకు వ్యాక్సిన్ ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ విధమైన కట్టుదిట్టమైన నియమాలు ప్రజల్లో నమ్మకాన్ని పెంచి కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేశాయి. ఈ వ్యాక్సిన్ పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉండటం ఒక ముఖ్యమైన అంశం. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రితో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ లలో, 24 గంటల వైద్య కేంద్రాల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో నివసించే బాలికలు కూడా ఎటువంటి ఆర్థిక భారం లేకుండా ఈ సేవలను పొందగలుగుతున్నారు. ఆరోగ్య సేవలను ప్రజలకు చేరువ చేయడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగుగా నిలిచింది. హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కేవలం వ్యక్తిగత ఆరోగ్యానికి మాత్రమే కాకుండా సమాజ ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగకరమైనది. ఎక్కువ మంది వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల క్యాన్సర్ భారాన్ని తగ్గించి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్ తరాలకు రక్షణ కల్పించడం సాధ్యమవుతోంది. ఖమ్మం జిల్లా ఈ దిశగా తీసుకున్న చర్యలు ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. నివారణ చికిత్స కంటే మిన్న అనే సూత్రాన్ని ఆచరణలో చూపిస్తూ ఖమ్మం జిల్లా హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతోంది. బాలికల ఆరోగ్య భద్రతను ప్రధాన లక్ష్యంగా తీసుకుని చేపట్టిన ఈ కార్యక్రమం ప్రతి కుటుంబానికి నమ్మకాన్ని, భరోసాను అందిస్తోంది. తల్లిదండ్రులు తమ ఆడబిడ్డల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

# ఏపీలో సినీ పరిశ్రమ ఏర్పాటుకు సంపూర్ణ సహకారం అందిస్తాం

- రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- మంత్రులు కందుల, నిమ్మల, హీరో శ్రీకాంత్ చేతుల మీదుగా
- పాలకొల్లు ఫిలిం ఇన్స్టిట్యూట్ ప్రారంభం



**పాలకొల్లు, ఏప్రిల్ 11,మనం ప్రతినిధి :** ఏపీలో సినీ పరిశ్రమ స్థాపన కోసం పరిశ్ర నిర్వాహకులు కార్యాచరణతో ముందుకు వస్తే కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని రాష్ట్ర సినీమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో అల్లూరి సీతారామరాజు నేషనల్ ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ శిక్షణ తరగతులను మంత్రులు కందుల దుర్గేష్, నిమ్మల రామానాయుడు, సినిమా హీరో శ్రీకాంత్ చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి కొందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సినిమా పరిశ్రమకు అవసరమైన మౌలిక సౌకర్యాలు ముందుగా కల్పించుకోవాలని కోరారు. అందుకు అవసరమైన సబ్సిడీలు రాయితీలు అందించడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. దీనికోసం సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి సినీ పరిశ్రమకు అన్ని విధాల సహకరిస్తామని తెలిపారు. పాలకొల్లు ఫిలిం ఇన్స్టిట్యూట్ కి ప్రభుత్వం నుండి ఏ విధంగా సహాయ పడాలని కూడా ఆలోచన చేస్తామని తెలిపారు. నంది అవార్డులు ఇవ్వడానికి కృషి చేస్తామని తెలిపారు. రంగస్థలం కళాకారులను ప్రోత్సహించడానికి నంది నాటకోత్సవం కూడా నిర్వహిస్తామని తెలిపారు. పూర్వ ఫిల్మ్ యాక్టర్ నల్ల రామమూర్తి నుంచి దాసరి నారాయణరావు వరకు ఎంతోమంది పాలకొల్లు కళాకారులు పాలకొల్లు పేరును శిఖరాగ్రానికి చేర్చారని తెలిపారు. పూణే ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ మాదిరిగా పాలకొల్లు ఫిల్మ్ ఇనిస్ట్యూట్ తయారు కావాలని ఆయన ఆకాంక్షించారు. కేంద్రమంత్రి గజేంద్ర శకావత్ నుంచి నేషనల్ స్కూల్ ఆఫ్ గ్రామా విభాగం రాజమండ్రిలో ఏర్పాటుకు సమ్మహాలు చేసినట్లు తెలిపారు.మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పాలకొల్లు కళాకారులు కలలకు నిలయం అని, ఫిల్మిన్స్టేటివ్ ద్వారా పాలకొల్లులో ఏర్పాటైన ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ ద్వారా రూరల్ ఏరియా నుంచి కూడా గొప్ప సినీ కళాకారులు తయారు కావడానికి మంచి వేదిక అని అన్నారు. ఈ సభలో హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ సినీ కళాకారులుగా తయారు కావడానికి ఇన్స్టిట్యూట్ ఏర్పాటు అభినందనీయమన్నారు.సినీ దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ్ మాట్లాడుతూ సినిమాలు నిర్మిస్తున్న వారిలో 200 సినిమాలకు 20 సినిమాలు తీసే వరకే రాయితీలు ఇస్తున్నారని అలా కాకుండా అందరికీ ఇచ్చే విధంగా రాయితీలు ఉండాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సభలో మాజీ ఎంపీ చేగుండు వెంకట హరి రామ జోగయ్య,మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, మాజీ ఏఎంసీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, ముత్యాల శ్రీనివాస్, డాక్టర్ కేఎస్పిఎన్ వర్మ, కేశి రాజు రాంప్రసాద్, తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, వి ఎన్ ఆదిత్య, రేలంగి నరసింహారావు, రాజా వనం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# స్మశాన వాటికలను పార్కులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- మంత్రి నిమ్మల

**పాలకొల్లు, ఏప్రిల్ 12,మనం ప్రతినిధిః** పాలకొల్లు నియోజకవర్గం లో స్మశాన వాటిక లను పార్కుల వలె ఆహ్లాదకర వాతావరణంలో సుందరీకరణగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా పనిచేస్తున్నానని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఆదివారం పాలకొల్లు మండలం ఆగర్తిపాలెం గ్రామ హిందూ స్మశాన వాటిక లో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల మాట్లాడుతూ ఒకనాడు పాలకొల్లు పట్టణంలోని హిందూ స్మశాన వాటికలో అడుగు పెట్టాలంటేనే దుర్భరమైన భరించలేని దుర్వాసన తో నరకంగా ఉండేదని గత టిడిపి ప్రభుత్వంలో ఆహ్లాదకర సుందరీకరణతో కైలాసవనం గా తీర్చిదిద్దానని, నేడు ఓ పార్కు లాగా కనిపిస్తుందని తెలిపారు. ఈ తరహా లోనే పాలకొల్లు పట్టణంలోని 27 వార్డులో క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ తో పాటు పలు గ్రామాల్లో స్మశాన వాటిక లను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామ అధ్యక్షులు శ్రీ రెడ్డి బాబులు కావలి నాయుడు, గిడుగు కిరణ్, నున్నపోయిన ప్రసాద్ మేక బుల్లి శేషు, దేవరపల్లి రామకృష్ణ, కావలి శ్రీనివాస్, బొక్క రామారావు, ఉంగరాల నరసింహారావు గ్రామ ప్రజలు తదితర నాయకులు పాల్గొన్నారు.

# మహిళా వ్యాయామశాల ప్రారంభం




**పిఠాపురం మనం న్యూస్ః** మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ , ఫైర్ స్టేషన్ ఎదురుగా పిఠాపురం పట్టణంలో ఏర్పాటు చేసిన మహిళా వ్యాయామశాలను ఓపెనింగ్ చేయడం జరిగింది. అనంతరం మన పిఠాపురానికి చెందిన కేతినేడి సురేష్ , అల్ఓవర్ ఇండియా బాడీ బుల్డింగ్ లో మూడు సార్లు గోల్ మెడల్ తీసుకొనడం జరిగిందని, ఇదివరకే ఆయన జెంట్స్ జిమ్ పెట్టడం జరిగిందని అని అన్నారు. ఇప్పుడు మహిళల కోసం వ్యాయామశాల ప్రారంభించారు, ఎందుచేతన అంటే అహర్నిశలు కష్టపడి, కాలేజికి వెళ్ళిన మహిళలు గాని, ఇంట్లో పనులు చేసే మహిళలు గాని, ఒక గంట వ్యాయామం చేయడం వలన, బిపి లుగాని , షుగర్ లెవెల్ కంట్రోల్ గాని అన్ని వ్యాదులు కంట్రోల్ అవుతాయని, కనుక వ్యాయామం చాలా ముఖ్యమని తెలియజేసారు. ఆ విధంగా మహిళలకు అందుబాటులోఉండాలి ,వారికి కూడా అవకాశం కలగాలనే సహుఉద్దశ్యంతో ఫైర్ స్టేషన్ ఎదురుగా మన సురేష్ ఐఖ్ఖీఖీఅఔ గిక్షుౌ'ఖి ఊఐఖీూఉఖోౌఉ ను ప్రారంభించడం జరిగిందని , అందుచేత ఆడపడుచులు మరియు యువతిలందురు కూడా ఈ జిమ్ లో రోజుకి ఒక గంట వ్యాయామం చేసి ఆరోగ్యంగా ఉండాలని అన్నార. అదేవిధంగా మనవాడు, అల్ఓవర్ ఇండియా బాడీ బుల్డింగ్ రాంక్ వచ్చిన వ్యక్తీ కి యువతంత సపోర్ట్ ఇవ్వాలని కోరుకుంటున్న అని తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఠాపురం టౌన్ ప్రెసిడెంట్ బొజ్జ సతీష్,టౌన్ ప్రధాన కార్యదర్శి కోరుప్రోలు శ్రీను,కొండేపూడి ప్రకాష్,పిల్లి చిన్న,సురవరపు సుబ్బారావు, మసకపల్లి రాజ, ఆలం దొరబాబు, వియ్యపు రమణరాజు, నల్ల గోవింద్, పొన్నాడ భవాని, కరణం సాయి బాబా, జిమ్ ప్రకాష్, అడ్డూరు శ్రీను, హసిన్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో బియల్ఏ - 2 కార్యశాల కార్యక్రమం




**గండేపల్లి ఏప్రిల్, 12: (మనం న్యూస్):** కాకినాడ జిల్లా : గండేపల్లి మండలం జగ్గంపేట గ్రామ శివారు పరిణయ ఫంక్షన్ హాల్ లో ఆదివారం మధ్యాహ్నం బిజెపి బి యల్ ఏ-2 కార్యశాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు మరియు బిజెపి కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ ఈ బియల్ ఎ -1 మరియు బి యల్ ఏ -2 కార్యశాల కార్యచరణ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా బి యల్ ఏ-1 గ కంబాల శ్రీనివాస్ నియమితులయ్యారని తెలియజేశారు, మరియు కంబాల శ్రీనివాస్ మరియు దాట్ల కృష్ణవర్మ సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, కంబాల శ్రీనివాస్ సహకారంతో కాకినాడ జిల్లాలో బిజెపి కార్యాచరణ కార్యకలాపాలు అద్భుతంగా సాగుతున్నాయని, ఈ బి యల్ ఏ -2 కార్యశాల కార్యక్రమంలో బిజెపి సభ్యులు 62 మంది సభ్యులకు ఈ కార్యశాల నిర్వహించడం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం బిజెపి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం అమరావతి రాజధానిగా రూపుదిందని, కేంద్ర ప్రభుత్వ సంస్థలు రాజధాని అభివృద్ధిపై ముందుకు సాగుతున్నాయని, రాష్ట్ర అభివృద్ధి నడిచేందుకు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని, పోలవరం ప్రాజెక్టుకు నిధులు సమకూర్చి 2027 నాటికి పూర్తి చేస్తామని, ఈ జగ్గంపేట నియోజకవర్గం మరియు జిల్లా సస్యశ్యామలంగా ఉండేందుకు బిజెపి కృషి చేస్తుందని, ఈ విధంగా బిజెపి బియల్ఏ -1,2, కార్యశాల నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా బియల్ఏ -1 కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ బియల్ఏ -1 గా నియమితులైనందుకు ఆనందంగా ఉందని, దాదాపు డిసెంబర్ 24 2025లో బిజెపి పార్టీలో చేరడం జరిగిందని అప్పటినుంచి ఇప్పటివరకు కూడా ప్రజాసేవకు అంకితకంగా ఉంటూ ప్రజా సమస్యలపై నిలబడుతున్నానని, ప్రజాధరణ కలిగిన నాయకుడిగా ఈ బీజేపీ పార్టీలో ఎదుగుతున్నానని పెద్దల సమక్షంలో ఇటువంటి పదవి పొందడం ఆనందకరమైన తెలియజేశారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు మాట్లాడుతూ, బియల్ఏ-1గ కంబల శ్రీనివాస్ నియమితులవడం ఆనందకరమని, ఆయన సమక్షంలో బియల్ఏ -2 బూత్ ఇన్చార్జిలను మోనిటర్ చేస్తూ సభ్యులను అభివృద్ధి చేయాలని ఆయన సమక్షంలో ఇటువంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమని వారు తెలియజేశారు.



# ఘనంగా ప్రముఖ న్యాయవాది కుంచే కుమార్తె వివాహం

**ముమ్మిడివరం,ఏప్రిల్ 12,మనం న్యూస్ః** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం మహిపాల చెరువు వద్ద గల వి కన్వెన్షన్ హాల్ నందు, ప్రముఖ న్యాయవాది కుంచె సూర్యచంద్రరావు, వెంకటలక్ష్మి దంపతుల కుమార్తె రమ్యశ్రీ, రాజాల వివాహం ఘనంగా నిర్వహించారు. బౌద్ధ ధర్మము, అంబేద్కర్ ఆలోచన విధానం ప్రకారం బౌద్ధ వివాహము జరిపించిన బౌద్ధ ఉపాసకులు , న్యాయవాది యడ్ల కుటుంబరావు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సామర్లకోటకు చెందిన ప్రముఖ న్యాయవాది కొరమండ వీరభద్రరావు వాణి దంపతులు హాజరై, ఆశీర్వదించారు. పెద్ద ఎత్తున న్యాయవాదులు, రాజకీయ ప్రముఖులు, హాజరై,నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పెండ్లి కుమార్తె సచివాలయం ఉద్యోగిని కావడంతో పెద్ద ఎత్తున రెవెన్యూ అధికారులు,సచివాలయం ఉద్యోగులు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కు ఘన సత్కారం



**జగ్గంపేట ఏప్రిల్ 12: (మనం న్యూస్)ః** జగ్గంపేట మండలం ఇరిపాక గ్రామంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వ్యవసాయ క్షేత్రంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ను జగ్గంపేట నియోజకవర్గం కాకతీయ కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు, అన్నవరం ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా నూతనంగా నియమితులైన పాలచర్ల నాగేంద్ర చౌదరి హైదరాబాదులో ప్రత్యేకంగా తయారు చేయించిన నవీన్ చిత్రపటాన్ని ఆయనకు బహుకరించారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ మా అభిమాన నేత జ్యోతుల నెహ్రూ నా అభిమాన యువనేత జ్యోతుల నవీన్ ఆశీస్సులతో అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గా సిఫార్సు చేసినందుకు ఎప్పటికీ వారికి రుణపడి ఉంటారని వారి ఆశీస్సులతో అన్నవరం దేవస్థానం మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఆదివారం జగ్గంపేట కాకతీయ కమ్మ సంఘం పెద్దలు పలువురు కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ని మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసి చిరు సత్కారం చేసామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కమ్మ సంఘం అధ్యక్షులు కే రామచంద్రరావు , ఎం ఎర్ర బాబు , ఎస్ నాగేశ్వరరావు , కే ప్రకాష్ , ఐ రాంబాబు , ఎన్ గంగరాజు , బి ఆంజనేయులు , ఆర్ ఆంజనేయులు, దాసరి శీను, ఈ ప్రసాద్ , కె వీరబాబు, యు సురేంద్ర , కే రామకృష్ణ , కే బుల్లబు , గుణ్ణం శ్రీనివాస్, రెడ్డి సాయి , ఆర్ విజయ్ కుమార్, జి హరికృష్ణ, కే బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

# భూపతి ఇంట నేతల సందడి



**నరసాపురం, ఏప్రిల్ 12 (మనంన్యూస్)ః** పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి భూపతి నరేష్ కుమార్తె నిశ్చితార్థ వేడుకలు ఆదివారం స్థానిక మల్లిపూడి ప్లాజాలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో నరసాపురం ఎంపీ, కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, శాసనమండలి మాజీ చైర్మన్, రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారు ఎంఏ షరీఫ్, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, తెలుగు దేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పాలూరి బాబ్జి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొలచన శ్రీ పద్మ, మాజీ ఏఎంసీ చైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, తెదేపా వాతాడి ఉమా మహేశ్వరరావు, పొన్నాల నాగబాబు, అందే రామకృష్ణ తదితర నాయకులు పాల్గొని భూపతి నరేష్ కుమార్తెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా రెడ్డి షమిక దేవి మొదటి జన్మదిన వేడుకలు



**ముమ్మిడివరం, ఏప్రిల్ 12, మనం న్యూస్ః** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం పరిధిలోని మండల కేంద్రమైన తాళ్లరేవులో ఆదివారం ఓ ఎన్ జి సి విశ్రాంత అధికారి రెడ్డి గిరిబాబు,శ్రీదేవి దంపతుల మనమరాలు రెడ్డి షమికదేవి మొదటి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రెడ్డి షమికదేవి తల్లిదండ్రులు రెడ్డి వెంకట కార్తీక్, సత్య రూప దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ జన్మదిన కార్యక్రమంలో కేక్ కోసి, అందరికీ పంచిపెట్టారు. అనంతరం ఈ కార్యక్రమంలో హాజరైన వారందరికీ విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హాజరైన వారందరూ పుట్టినరోజు బేబీని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాతయ్య రెడ్డి గిరిబాబు, నానమ్మ రెడ్డి శ్రీదేవి, తాతయ్య లింగంపల్లి సుధాకర్, అమ్మమ్మ లింగంపల్లి మంగాదేవి,పెదనాన్న రెడ్డి అజయ్, పెద్దమ్మ రెడ్డి ప్రవీణ,మేనమామ పినిపె జగదీష్, మేనత్త పినిపే ప్రత్యూష,అన్నయ్యలు రుత్విక్, లేకాంక్ష సిద్ధార్థ,రెడ్డి అరుణ సుహాసిని దేవి రెడ్డిబాబు, రెడ్డి లక్ష్మి బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు యధావిధిగా పిజిఆర్ఎస్ కార్యక్రమం



**అమలాపురం ఏప్రిల్ 12 మనం న్యూస్ :** ఈనెల 13 వ తేదీ సోమ వారం పిజిఆర్ఎస్ మీకోసం రెవెన్యూ క్లినిక్ యథావిధిగా నిర్వహించ డం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు అదే విధంగా డివిజన్ మండల కేంద్రంలో మీకోసం కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కార వేదిక మరియు రెవెన్యూ క్లినిక్ యథావిధిగా నిర్వహిస్తార న్నారు.అర్జీదారులు తమ అర్జీలను మీకోసం .ఏపీ . గోవ్ .ఇన్ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో కూడా నమోదు చేసుకుని పరిష్కార మార్గా లు పొందాలన్నారు అలాగే నమోదైన అర్జీల ప్రస్తుత స్థితి తదితర వివరాల కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ కు నేరుగా కాల్ చేసి పరిష్కార స్థితిగతుల ను తెలుసుకొనవచ్చునని సూచించారు.జిల్లా కేంద్రం తో పాటు డివిజన్ మరి యు మండల స్థాయిలలో కూడా మీకోసం రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు యధా విధిగా నిర్వహిస్తారన్నారు. రెవెన్యూ డివిజన్ అధికా రులు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు జిల్లా స్థాయిలో రెవెన్యూ క్లినిక్కు హాజర వుతారన్నారు తహాశీల్దార్లు తమ ప్రధాన కార్యాలయాల నుంచి హాజరై ప్రజల అర్జీలను స్వీకరించి పరిష్కార చర్యలు చేపడతారని పేర్కొన్నారు.

# ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ



**నరసాపురం, ఏప్రిల్ 12 (మనం న్యూస్)ః** స్థానిక వైఎన్ కళాశాలకు 2026-30 సంవత్సరానికి గాను నూతన పాలకవర్గ ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం ఆదివారం ముగిసినట్లు ఎన్నికల అధికారి డాక్టర్ ఏ.బి.ఎస్. మూర్తి తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంటుగా డాక్టర్ అందే రామసతీష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని నామినేషన్ల ఉపసంహరణ అనంతరం వైస్ ప్రెసిడెంట్ పదవికి ఇద్దరు పోటీలో నిలవగా కోశాధికారి పదవికి ముగ్గురు, గవర్నింగ్ బాడీ సభ్యులుగా 12 మంది పోటీలో నిలిచారని ఈనెల 26వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నామని ఎన్నికల అధికారి డాక్టర్ ఏబిఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ అందే రామ సతీష్ కు కళాశాల మాజీ సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్య నారాయణరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు, పాలకవర్గ సభ్యులుగా బరిలో నిలిచిన పోలిశెట్టి శ్రీ రఘురామారావు, చిన్న రెడ్డప్ప ధవేజీ, బళ్ల వెంకటేశ్వరరావు, కోటిపల్లి వెంకటేశ్వరరావు తదితరులు అభినందనలు తెలిపారు.

# గుత్తుల మల్లేశ్వరరావు గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**ముమ్మిడివరం, ఏప్రిల్ 12, మనం న్యూస్ః** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం పరిధిలోని మండల కేంద్రమైన తాళ్లరేవులో కేశవస్వామి కాలనీలో తాళ్ళరేవు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మరియు ప్రజాశక్తి మండల విలేకరి గుత్తుల మల్లేశ్వరరావు,శ్రీదేవి దంపతులు నూతనంగా నిర్మించిన గృహప్రవేశ వేడుకలో ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం నియోజకవర్గం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ( బుచ్చిబాబు) పాల్గొని, గుత్తుల మల్లేశ్వరరావు, శ్రీదేవి దంపతు లను, వారి ఇద్దరి కుమారులను అభినందించి, ఆశీర్వదించారు. ఈ గృహప్రవేశ కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ టేకుమూడి లక్ష్మణరావు, సీనియర్ నాయకులు నడింపల్లి సూర్యనారాయణ రాజు (వినోద్), వాడ్రేవు వీరబాబు, పొన్నమండ రామలక్ష్మి,మాజీ సర్పంచ్ బర్రె లక్ష్మీ నరసింహరాజు, బీమాభాయి మహిళా మండలి అధ్యక్షురాలు వాసంశెట్టి నందివర్ధన, కోరంగి స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి సత్యనారాయణ పాల్గొన్నారు.

# శ్రీ సూర్య మెరిట్ స్కాలర్ టెస్టుకు విశేష స్పందన





**నరసాపురం, ఏప్రిల్ 12 (మనం న్యూస్)ః** శ్రీ సూర్యా విద్యా సంస్థల ఆధ్వర్యంలో స్థానిక శ్రీ సూర్య కళాశాలలో ఆదివారం 6 నుండి 9వ తరగతి విద్యార్థు లకు నిర్వహించిన మెరిట్ స్కాలర్ షిప్ టెస్ట్, అవగాహన సదస్సుకు 550 మందికిపైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ సూర్య విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ, అధ్యాపకులు డాక్టర్ ఏఆర్ఎస్ కుమార్, డాక్టర్ బి రామచంద్రారెడ్డి, డాక్టర్ ఫాజిల్, డాక్టర్ కె.జానకి రామ్ తదితరులు మెరిట్ స్కాలర్ టెస్ట్ కు అవసరమైన సూచనలు అందించి అవగాహన కల్పించారు. శ్రీ సూర్యా ఐఐటీ, నీట్ అకాడమీలో పనిచేసిన అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నాణ్యమైన విద్యాబోధన, డిజిటల్ తరగతి గదులతో పాటు లైబ్రరీ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని ప్రతి తరగతిగదిలో 40మంది విద్యార్థులు మాత్రమే ఉండే విధంగా సీనియర్ అధ్యాపకుల పర్యవేక్షణలో స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నా మని వీక్లీ టెస్ట్ నిర్వహణతో పాటు ప్రత్యేక స్టడీ అవర్స్ ఏర్పాటు చేయడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తుకు శ్రీ సూర్య ఐఐటీ, జేఈఈ, నీట్ అకాడమీ ద్వారా బంగారు బాటలు వేస్తుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్.వేణుగోపాల్, ఎ.శివాజీ, కె. లక్ష్మీనారాయణ, కె. నాగశ్రీను, పి.లీలా వెంకటేష్, ఎన్.ప్రకాష్, పి సత్యనారాయణ, టి.కృష్ణ గుప్తా, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

# ధ్యానమా! ధ్యానస్థితా! పుస్తక ఆవిష్కరణ



**నరసాపురం, ఏప్రిల్ 12 (మనం న్యూస్) :** ఏకాగ్రతతో కూడిన ధ్యానం చేయడం ద్వారా అనేక మానసిక, శారీరక రుగ్మతలను పారద్రోలి సంపూర్ణ ఆయురారోగ్యాలు పొందవచ్చని నిరూపించి తమ పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ మూమెంట్ సంస్థ ద్వారా అనేకమందిని ధ్యానులుగా మార్చి ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించేందుకు తమవంతు కృషి చేస్తున్న విశ్రాంత అధ్యాపకురాలు కళ్ళేపల్లి స్వర్ణలత, ఆమె కుమార్తె నాగశ్రీ అభినందనీయులని భవిష్యత్తులో వారు సమాజానికి మరిన్ని సేవలు అందించాలని పలువురు వక్తలు కొనియాడారు. పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ మూమెంట్ సంస్థ మూల స్తంభాలలో ఒకరైన విశ్రాంత అధ్యాపకురాలు కళ్ళేపల్లి స్వర్ణలత కుమార్తె నాగశ్రీ రచించిన ధ్యానమా? ధ్యానస్థితా? అనే పుస్తకం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక వైఎన్ కళాశాల ఈ క్లాస్ రూములో ఘనంగా నిర్వహించారు. జరిగిన ఒక ప్రారంభించారు. విశాఖపట్నంకు చెందిన పిరమిడ్ మాస్టర్ గౌతమ్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పిరమిడ్ మాస్టర్లు భాస్కరరావు, కృష్ణవేణి తదితర ధ్యానుల సమక్షంలో పుస్తకాన్ని ఆవిష్కరించి మొదటి పుస్తకం అంకిత గ్రహీత అయిన కళ్లేపల్లి స్వర్ణలతకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కొత్తగా ధ్యానం నేర్చుకునే వారితో పాటు ధ్యానం చేస్తూ సంశయాలు ఉన్నవారికి ఈ పుస్తకం మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పుస్తకాన్ని ముద్రించేందుకు ఎంతో ఖర్చుతో కూడుకున్నా వెనుకాడక ప్రతులను ధ్యానులకు అందుబాటులోకి తీసుకువచ్చిన రచయిత్రి నాగశ్రీని కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు అభినందించారు.

# ఇంటర్ లో మెరుగైన ఫలితాలు సాధించిన జోగులాంబ గద్వాల జిల్లా

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ వెల్లడి



ఉమ్మడి మహబూబ్ నగర్ ఏప్రిల్ 12 (మనం బ్యూరో): ఇంటర్మీడియట్ ఫలితాలలో జోగులాంబ గద్వాల జిల్లా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడం జరిగిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ 2025 - 2026 విద్యాసంవత్సరానికి గాను జిల్లాలో మొదటి సంవత్సరం రెగ్యులర్ విద్యార్థులు 3,482 మంది పరీక్షలు రాయగా 2161 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని జిల్లా కలెక్టర్ తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులు 62.06 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే మన జిల్లా 18వ. స్థానంలో నిలిచినట్లు కలెక్టర్ చెప్పారు. మొదటి సంవత్సరం ఒకేషనల్ విద్యార్థులు మొత్తం 884 మంది పరీక్షలు రాయగా 612 మంది ఉత్తీర్ణత సాధించి 69.23%తో రాష్ట్రంలో 4వ. స్థానంలో నిలవడం జరిగిందన్నారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో జిల్లాలో మొత్తం జనరల్ విద్యార్థులు 2994 మంది పరీక్షలు రాయగా, 2186 మంది ఉత్తీర్ణత సాధించి 73.01%తో రాష్ట్రంలో మన జిల్లా 14వ. స్థానంలో నిలిచిందన్నారు. ఒకేషనల్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 706 మంది పరీక్షలు రాయగా 532 మంది ఉత్తీర్ణత సాధించి 75.04%తో మన జోగులాంబ గద్వాల జిల్లా రాష్ట్రంలో 13వ. స్థానంలో నిలిచామన్నారు. గత రెండేళ్లతో పోలిస్తే ఈ విద్యా సంవత్సరంలో మెరుగైన ఫలితాలు సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ విద్యార్థులకు, డిఐఈఓ హృదయ రాజ్, ఇంటర్ విద్య యంత్రాంగానికి శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో జిల్లా ఇంటర్మీడియట్ అధికారులు, అధ్యాపకులు వచ్చే ఏడాది విద్య బోధనలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించే దిశగా తమ కళాశాలలలో విద్యార్థులకు బోధన చేయాలన్నారు. ముందస్తు ప్రణాళికతో ముందుకెళితే 2026 - 2027 విద్యా సంవత్సరంలో ఇంటర్ ఫలితాల్లో మన జోగులాంబ గద్వాల జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలన్నారు. ఆ దిశగా ఇప్పటి నుంచే కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఇంటర్మీడియట్ అధికారులకు, విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏదేమైనాప్పటికీ జిల్లాకు మెరుగైన ఫలితాలు సాధించడం సంతోషించదగ్గ విషయమని కలెక్టర్ అన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో 'జయ' భేరి




సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 10, మనం న్యూస్ః రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం విడుదల చేసి ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో జయ ఇంటర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని ఆ కళాశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్ తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 460 మార్కులకు పైగా 43 మంది, 450 మార్కులకు పైగా 84 విద్యార్థులు ప్రతిభ చూపారని, రెండవ సంవత్సరంలో 980 పైగా 32 మంది, 950 పైగా 109 మంది విద్యార్థులకు మార్కులు సాధించారని హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు.

# ఉప్పలమ్మ తల్లి దీవెన అందరిపై ఉండాలి

సూర్యాపేట టౌన్, ఏప్రిల్ 12 (మనం న్యూస్): ఉప్పలమ్మ తల్లి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు.

ఆదివారం సూర్యాపేట మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణ లో గల శ్రీ శ్రీ శ్రీ ఉప్పలమ్మ తల్లి గుడిలో పూజ కార్యక్రమంములో చైర్ పర్సన్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు... ఈ వేడుకల్లో కమున్సిపల్ కమీషనర్ సి. ఎచ్. హన్మంత రెడ్డి,వైస్-చైర్మెన్ యమ్. డి. షఫీ ఉల్లా, మాజీ కౌన్సిలర్ వి.దేవేందర్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, టీపీఓ ఉయ్యాల సోమయ్యా, ఆర్. ఓ కళ్యాణి, జూనియర్ అసిస్టెంట్ లు యమ్. డి. గౌసుద్దిన్. ఎస్. ఎస్. ఆర్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# తప్పు చేస్తే.. రాజకీయ సన్యాసం..!

- నల్లు కుటుంబ సభ్యుల నుండి 4820 గజాల రిజిస్ట్రేషన్
- 479 సర్వే నెంబర్ 3 గుంటలు 478 సర్వే నెంబర్ 5 గుంటలు మాత్రమే తేలింది
- మోసం చేసి అధిక డబ్బు తీసుకోవడంపై 2024 లో ఎఫ్ఐఆర్ నమోదు చేశాం
- ప్రభుత్వ నిబంధన ప్రకారం మున్సిపాలిటీ అనుమతి పొంది
- డిటిసిపి లే అవుట్ గా వజ్రటౌన్షిప్
- 2018 నుండి సర్కార్ మున్సిపల్ అనుమతులతో ఎంతోమంది ఉద్యోగస్తులు
- వ్యాపారాలు నివాసాలు ఏర్పాటు
- పార్టీలకతీతంగా అగ్రవర్ణాలు నాపై కుట్ర
- 2016 ఏడాదిలోనే సూర్య ప్రతాప్ పెద్ది నరసింహుల వద్ద
- భూమి కొనుగోలు చేశాం
- నన్ను కుటుంబం కాంగ్రెస్ నాయకునికి 9000 గజాల అగ్రిమెంట్ నకిలీ



సూర్యాపేట,ఏప్రిల్ 12 (మనం ప్రతినిధి): సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వజ్రా టౌన్షిప్ నిర్మాణం పేరుతో భూమి కబ్జా చేశారంటూ నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వజ్రా టౌన్షిప్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జానయ్య మాట్లాడుతూ... తాను భూ కబ్జా చేసి ఇతరుల భూములను కబ్జా చేశానని నిరూపిస్తే తానే స్వయంగా రాజకీయ సన్యాసం చేస్తానని దీనికి మీరు సిద్ధమా అని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులకు స్థానిక ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి కి సవాల్ విసిరారు. 2016లో పెద్ది నరసింహులు. సూర్య ప్రతాప్ నుండి 10 ఎకరాల భూమిని చట్టబద్ధంగా కొనుగోలు చేశామని తెలిపారు. అదేవిధంగా నల్లు కుటుంబ సభ్యుల నుంచి కొనుగోలు నిమిత్తం తమకు 4820 గజాల భూమిని రిజిస్ట్రేషన్ 2016లో చేశారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇదే 4820 గజాల భూమి రెవెన్యూ రికార్డులో 479 సర్వేనెంబర్ మూడు గుంటలు. 478లో 5 గుంటలు మాత్రమే తేలిందని దీంతో మోసపోయామని తెలిసి కేసు నమోదు చేశానని వట్టే జానయ్య యాదవ్ గుర్తు చేశారు. నల్లు కుటుంబ సభ్యులకు 12 ఎకరాలకు పాస్ పుస్తకాలుఉన్న కేవలం తొమ్మిది ఎకరాలు మాత్రమే భూమి నెలకుంది. సర్వేనెంబర్ తప్పు పడిందా లేక ఇతర రెవిన్యూ కారణాలవల్ల భూమి వివాదం లో ఉన్నట్లు తేలింది. ఇదే అదునుగా భావించి కాంగ్రెస్ పార్టీకి చెందిన పోతు భాస్కర్ కు నల్లు కుటుంబం 9000 గజాలు తప్పుడు అగ్రిమెంట్ రాసి ఇచ్చారని ఇది కేవలం తప్పుడు అగ్రిమెంట్ అని స్పష్టం చేశారు. ఈ అగ్రిమెంట్ తో ప్రస్తుతం అధికారం అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి చెందిన బడుగు బలహీన వర్గాలనీ కి చెందిన నాయకుడైన పోతు భాస్కర్ తనపై ఫిర్యాదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే భూమిపై తాను గతంలో అనగా 2024లో ఫిర్యాదుకు చేయడం జరిగిందని. పోలీసులు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేశారని గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల బిడ్డనైన నన్ను రాజకీయపరంగా అనుచేందుకే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తన 30 ఏళ్ల ప్రస్థానంలో. తాను ఏనాడు ఇతరులకు సంబంధించి సెంటు భూమి ఆక్రమణ గాని ఒక్క రూపాయి సెటిల్మెంట్ చేసినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తానని అన్ని ఆధారాలతో జిల్లా కేంద్రంలో ఏ సెంటర్ లో నైనా చర్చకు వచ్చేందుకు నేను సిద్ధంగా ఉన్నానని దీనికి మీరు సిద్ధమా అని సవాల్ విసిరారు. 2015లో రిజిస్ట్రేషన్ చేయించుకుని 2018 లో మున్సిపాలిటీ కి అన్ని అనుమాతులతో డిటిసిపి లేఔట్ గా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. ఇందులో నివాసం నిర్మించుకున్న ఎంతోమంది ఉద్యోగస్తులు. వ్యాపారాలు. ఇక్కడే ఎన్నో ఏండ్లుగా జీవనం కొనసాగిస్తున్నారని చెప్పారు. అలాంటి వారి జోలికి వస్తే ఊకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో భూ కబ్జాలు అధికార పార్టీ యదేచ్చగా చేస్తుందని. ఆనాడు అధికార బి ఆర్ ఎస్ పార్టీలో కొనసాగుతున్న తనను బిసి బిడ్డ అయిన తనను ఎదగనీయకుండా రాజకీయ సమాధి కట్టేందుకు మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఎన్నో అక్రమ కేసులు బనాయించాడని అయినా తన పోరాటాన్ని ఆపలేదని చెప్పుకొచ్చారు. ఇప్పుడు స్థానిక ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి. రాష్ట్రంలో అధికారం కోల్పోగానే అధికార పార్టీ నాయకులతో లోపాయ కారికంగా కుమ్మక్కై బిసి బిడ్డనైన తనను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని ఇందులో భాగంగానే భూ కబ్జాల పేరుతో తనను బధనం చేస్తు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్. నమోదు చేశారని ఆరోపించారు. ఈ భూ వివాదం పై త్వరలో జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికార యంత్రాంగం అదేవిధంగా మున్సిపల్ కమిషన్ కలిసి తమ దగ్గర ఉన్న ఆధారాలను అందజేస్తామని తెలిపారు. నల్లు కుటుంబ సభ్యులు సర్వే నెంబర్ మార్పుతో జరిగిన తప్పుడును గమనించకుండా తామే కబ్జా చేసామని మాట్లాడటం సరైనది కాదని హితువు పలికారు. జిల్లాలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని అడ్డం పెట్టుకొని సూర్యాపేటలో భూ కబ్జాలకు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్పడుతున్నారని ప్రజల మనిషిని అని చెప్పుకుంటూ తిరుగుతున్న రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వీటన్నిటిని గమనించడం లేదా అని ప్రశ్నించారు.బీసీ బిడ్డనైన తనను అధికార కాంగ్రెస్ పార్టీ అగ్రకుల నాయకులు స్థానిక శాసనసభలో జగదీశ్వర్ రెడ్డి ఏకమై తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారని దీనిపై న్యాయ పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తేల్చి చెప్పారు. నా డాక్యుమెంట్లు. రిజిస్ట్రేషన్. అనుమతులు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఎక్కడైనా తప్పు అని తెలిసే రెట్టింపు కట్టడానికి సిద్ధంగా ఉన్నానని లేకుంటే దీనికి మీరు సిద్ధమా అని జానయ్య సవాల్ చేశారు. అంతేకాకుండా రాజకీయ సన్యాసం చేసేందుకు సైతం సిద్ధమని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ పట్టణ అధ్యక్షులు కుంభం నాగరాజు. జిల్లా ప్రధాన కార్యదర్శి మీరు అక్బర్ బొల్లె సైదులు వల్లాల సైదులు మధు ప్రజాపతి సుమన్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మంజుల శ్రీదేవి దీపం మాల ఉపేందర్ నాగయ్య సైదులు రమేష్. వజ్ర టౌన్షిప్ నిర్వాసితులు. తదితరులు పాల్గొన్నారు.

# క్రైమ్ లను నిరోధించటానికి సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరం



కోదాడ, ఏప్రిల్ 12(మనం న్యూస్): గ్రామంలో క్రైమును నిరోధించడానికి నిఘా నేత్రాలు ఎంతో ఉపయోగపడతాయని గ్రామ సర్పంచి పాలకి సురేష్ అన్నారు. మండల పరిధిలోని దోరకుంట గ్రామంలో ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన మానిటర్ లో పరిశీలిస్తున్న రూరల్ ఎస్ఐ గోపాల్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ సహకారంతో దోరకుంట సర్పంచ్ పాలకి సురేష్, గ్రామ ప్రజల సహకారంతో గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. త్వరలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడ హుజూర్ నగర్ గ్రామాల పరిధిలోగల సిసి కెమెరాలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పత్తిపాక వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్ వనపర్తి పిచ్చయ్యా, శీలం కోటేశ్వరరావు, పత్తిపాక రమేష్, నోముల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో ఎన్ఆర్ఎస్ విద్యార్థుల ప్రభంజనం

- ఫస్ట్ ఇయర్‌లో వరుస స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు
- ఇంగ్లీష్ లో 100 కు 100 మార్కులు సాధించిన విద్యార్థి
- సెకండ్ ఇయర్ లో అత్యుత్తమ మార్కులతో ప్రతిభ




కోదాడ, ఏప్రిల్ 12(మనం న్యూస్): ఆదివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ పరీక్ష ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన ఎన్ఆర్ఎస్ కాలేజీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఫస్ట్ ఇయర్ లో వరుసగా 468, 467, 466, 465 మార్కులు సాధించి వరుస స్టేట్ ర్యాంకులు సాధించారు. కాలేజ్ కు చెందిన వేముల వెంకట విశాల్ 468 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించాడు. 467 మార్కులతో డి చరిష్మా, ఎస్ విమల లు స్టేట్ థర్డ్ ర్యాంక్ సాధించాడు. వైష్ణవి 466, అంజనీ 465 లు మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో వీరు 432 మార్కులు సాధించాడు. సెకండ్ ఇయర్ లో అమృత సుధా వర్షిణి 988, లక్కం రక్షిత 987, ఎరబోలు శరణ్య 986 మార్కులు సాధించారు. ఇంగ్లీష్ పేపర్ లో 100 మార్కులు సాధించిన విద్యార్థి. ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఇంగ్లీష్ పేపర్ లో కాలేజ్ కి చెందిన ఎస్ విమల 100కు 100 మార్కులు సాధించి రికార్డ్ సృష్టించింది. తొలిసారిగా ఇంగ్లీష్ పేపర్ లో 100 కు 100 మార్కులు సాధించడం తమ కాలేజ్ కు గర్వకారణమని ఈ సందర్భంగా కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి అన్నారు. ఈ ఫలితాల మాదిరిగానే జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్, నీట్ పరీక్షలలో జాతీయ స్థాయి ర్యాంకు లు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా కాలేజ్ లో జరిగిన కార్యక్రమంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల రావు, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ , పీఆర్వో మల్లికార్జున రావులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ లెక్చరర్లు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ ప్రభంజనం

సూర్యాపేట, ఏప్రిల్ 12 (మనం ప్రతినిధి): రాష్ట్ర ఇంటర్ బోర్డు ఆదివారం ప్రకటించిన జూనియర్ ఇంటర్ ఫలితాల్లో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రతిభ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు ఇందులో భాగంగా ఇంటర్ ఓఇ విభాగంలో మార్కులు సాధించిన జి శివాని.468/470, డి. పృధ్వీతేజ్. 468/470, బి సింధు. 467/470, తో పాటు 460 పైగా మార్కులు సాధించిన మా విద్యార్థులు-32) జూనియర్ ఇంటర్ బైపిసి. విభాగంలో స్టేట్ ర్యాంక్ కే. బిందు శ్రీ . 436/440 ధీఢ ఏ . సందీప్.435/440, ఎం సుప్రీతి. 434/440, కే . అఖిల్.433/440 సిహెచ్. ఇందు. 431/440, ఎన్ తేజస్వి. 431/440 5 2 400 ధీఢ పైగా సాధించిన మా ప్రతిభ కిరణాలు 105 అత్యధిక ఉత్తీర్ణతా శాతం అత్యధిక ఏ .గ్రేడులు సాధించారు. అదేవిధంగా ఇంటర్ ఫలితాలలో సెకండ్ ఇయర్ ఓఇ విభాగంలో మా కాలేజీ విద్యార్థిని కోన సంజన.994/1000, ఎస్ ప్రణతి. 992, ఎండి. సైన్య 992, బి ప్రవళిక.992, పి జీవన్ రెడ్డి. 991, బి ఆకాంక్ష. 990, జే సన్నీ. 9895 ,బైపీసీ విభాగంలో కావేటి వైష్ణవి 983/1000, పి అఖిల. 980, ఏ సింధుజ. 977, బి రిషిక.977 5 900 మార్కులకు పైగా సాధించిన మా ప్రతిభ కిరణాలు 121. అత్యధిక ఉత్తీర్ణతా శాతం. తో పాటు అత్యధిక ఏ గ్రేడులు సాధించారు. విజయానికి సహకరించిన విద్యార్థిని, విద్యార్థులకు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి తల్లిదండ్రులకు, మిత్రులకు, పాత్రికేయులకు కళాశాల సెక్రటరీ/కరస్పాండెంట్: కె. వెంకటరెడ్డి, డైరక్టర్ ప్రిన్సిపాల్: కె. సత్యంబాబు అభినందనలు తెలియ చేశారు.



# ఎత్తిపోతల పథకాలు వేగవంతంగా పూర్తి చేయాలి

- ఖరీఫ్ 2026 నాటికి పూర్తికి తగిన చర్యలు తీసుకోవాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



సూర్యాపేట ఏప్రిల్ 12 (మనం ప్రతినిధి): పేట జిల్లాలోని హుజూర్నగర్ కోదాడ అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొనసాగుతున్న ఎత్తిపోతల పథకాలు ఖరీఫ్ 2026 నాటికి పూర్తిస్థాయిలో పనిచేసేలా చూడాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

ఆదివారం డాక్టర్ బిఆర్.అంబెద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో సూర్యాపేట జిల్లా నీటిపారుదల అధికారులతో మంత్రి విస్తృత స్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హుజర్నగర్ కోదాడ నియోజకవర్గాల పరిధిలోని ఎత్తిపోతల పథకాల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం జవహర్ జనపహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం వంటి ప్రధాన పథకాల స్థితిగతులను పరిశీలించారు. 53,000 ఎకరాలకు సాగునీరు స్థిరీకరణ లక్ష్యంతో రూ. 1,642 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కాలువ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పురోగతిని ప్రత్యేకంగా సమీక్ష చేశారు.అలాగే రూ. 292 కోట్ల వ్యయంతో 10,000 ఎకరాలకు సాగునీరు అందించడానికి ఉద్దేశించిన జవహర్ జనపహాడ్ బ్రాంచ్ కాలువ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు.తన స్వస్థల నియోజకవర్గమైన హుజూర్నగర్లో2,041 ఎకరాలకు సాగునీరు అందించనున్న బెట్టే తండా ఎత్తిపోతల పథకంతో పాటు 3,200 ఎకరాలకు సాగునీరు అందించనున్ననక్కగూడెం ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కోదాడ అసెంబ్లీ నియోజకవర్గంలో కొనసాగుతున్న లిఫ్ట్ పథకాలను కూడా త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.4,460 ఎకరాలు సేద్యంలోకి రానున్న రెడ్లకుంట ఎత్తిపోతల పథకం 5,000 ఎకరాలకు సాగునీరు అందించనున్న రాజీవ్ శాంతినగర్ లోని రాజీవ్ ఎత్తిపోతల పథకంతో పాటు నాగార్జునసాగర్ ఎడమ కాలువపై నడిగూడెంలో3,500 ఎకరాలకు నిరందించేందుకు గాను చేపట్టినఆర్-9 లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులు వేగవంతంగా కొనసాగాలని తెలియజేశారు. ఈ ఎత్తిపోతల పథకాలన్నింటికీ ట్రాన్స్కో అధికారులతో సమన్వయం చేసుకొని ట్రాన్స్ఫార్మర్ యార్డులు, విద్యుత్ సరఫరా సదుపాయాలు సమయానికి ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు.జిల్లాలో కొత్తగా నిర్మిస్తున్న నీటిపారుదల కార్యాలయ భవనాల నిర్మాణాన్ని కూడా వేగవంతం చేయాలని సూచించారు . హుజూర్నగర్లో రూ. 7.99 కోట్లతో ఒకటి, కోదాడలో రూ. 5.12 కోట్లతో మరొకటి నిర్మిస్తున్నమన్నారు.ఈ భవనాల రూపకల్పన మరియు నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని చీఫ్ ఇంజనీర్ నాగభూషణ్ రావును బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా రైతులకు రాబోయే ఖరీఫ్ సీజన్ నుంచే నిరంతర సాగునీరు అందేలా అన్ని పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.ఈ సమావేశంలో ఈఎన్సీ జనరల్ రమేష్ బాబు, ఓఎస్డీ ఇరిగేషన్ భీమ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో వైబ్రెంట్ జూనియర్ కాలేజ్ సంచలనం

వరంగల్, ఏప్రిల్ 12(మనంన్యూస్)ః మార్చి-2026 ఇంటర్మీడియట్ ఫలితాల్లో వైబ్రెంట్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు సంచలనం సృష్టించారని ఆ కాలేజ్ చైర్మన్ సిరంగి శ్రీనివాస్, డైరెక్టర్ సి. రాజేందర్ రెడ్డి సంయుక్తంగా ప్రకటించారు. ఈ సందర్భంగా జూనియర్ కాలేజ్ డైరెక్టర్ సి. రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాజస్థాన్లోని కోటాలో గ్రామీణ పేద విద్యార్థుల కోసం వైబ్రెంట్ అకాడమీని వరంగల్లో స్థాపించామని, ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్చి-2026 ఇంటర్మీడియట్ ఫలితాల్లో వైబ్రెంట్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు మొదటి బ్యాచ్లోనే అత్యధిక ప్రథమ స్థానాలు సాధించడం తమకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రారంభం నుంచి వరంగల్లో వైబ్రెంట్ అకాడమీ జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్డ్, నీట్, ఇంటర్మీడియట్లలో ఉత్తమ శిక్షణను అందిస్తోందని వారు తెలిపారు. సరైన విద్యా ప్రణాళిక, విధానాల ద్వారా గ్రామీణ ప్రాంతాల




విద్యార్థులను సైతం అద్భుతమైన ప్రతిభావంతులుగా తీర్చిదిద్ది, రాష్ట్ర స్థాయిలో ఇంటర్మీడియట్లో అత్యధిక ప్రథమ స్థానాలు సాధించేలా చేశామని వారు పేర్కొన్నారు. తదనంతరం, మొదటి సంవత్సరం ఎంపీసీలో అలపురం రిషికేత్-2638101464 (468/470), మలోతు వేమ్ల-2638103728 (468/470), కంచర్ల పౌర్ణమి-2638104410 (468/470), బైపీసీలో గుగులోతు అరుంధతి-2638107141 (437/440), బనోతు అక్షయ-2638107463 (437/440), పెరుక యోగిత-2638107433 (436/440) లతో పాటు మరో 48 మంది విద్యార్థులు 460/470 కంటే ఎక్కువ మార్కులు సాధించగా, బైపీసీలో 17 మంది విద్యార్థులు 430/440 కంటే ఎక్కువ మార్కులు సాధించారు.

మరియు రెండవ సంవత్సరం ఎంపీసీలో కండికొండ రంజిత్ కుమార్-2638204794 (993/1000), పోసల శ్రీ మహార్త-2638204171 (992/1000), ముసుకు సోనుప్రియ-2638206204 (991/1000), గోన్ జాహ్నవి-2638204800 (991/1000), మరియు బైపీసీలో అక్షర హర్ష-2638205749 (982/1000), కునుసోతు సాయి-2638204731 (981/1000)లతో పాటు రెండవ సంవత్సరంలో మరో 14 మంది విద్యార్థులు 985/1000 కంటే ఎక్కువ మార్కులు సాధించి అభినందనలు అందుకున్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ పెట్టి, సాధారణ విద్యార్థులను అత్యుత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడం, నిరంతర పర్యవేక్షణ, యోగా మరియు ప్రోత్సాహం వలనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైబ్రెంట్ అకాడమీ ప్రిన్సిపాల్ టి. శేషకుమార్, నిర్వాహక అధిపతి జి. రఘుపతి, కోఆర్డినేటర్ రామ్ గుమ్మి, బోధనా సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి మంత్రి సీతక్క

## రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య

మంగపేట, ఏప్రిల్ 12, మనం ప్రతినిధి : పేదల పెన్నిధి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య అన్నారు మంత్రి సీతక్క గారు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి ఆదేశాలతో ఆదివారం మంగపేట మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమాన్ని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి తో కలిసి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేద ప్రజానీకానికి సొంతింటి కలను నెరవేర్చేందుకు తమ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు గౌరవ మంత్రి సీతక్క గారి సహకారంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెండో విడత ఇందిరమ్మ గృహాల మంజూరు కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు అకినేపల్లి మల్లారం వంటి వెనుకబడిన గ్రామాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఎక్కడ ఒక్క ఇంటిని నిర్మించకపోవడం విచారకరమన్నారు తమ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని ఆయన అన్నారు మంత్రి సీతక్క అకినేపల్లి మల్లారం గ్రామానికి రూ ముప్పై లక్షలతో ఆరు సిమెంటు రోడ్లను మంజూరు చేసిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు చెట్టుపల్లి సప్తారాణి రవి జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైళా జయరాం రెడ్డి కాంగ్రెస్



నాయకులు అయ్యోరీ యానయ్య ధూళిపాల బాలకృష్ణ కటుకూరు శేషయ్య లక్కీ వెంకన్న గంగినేని శేషగిరి తూడి భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ గిరిజన విద్యార్థినుల విజయ దుందుభి



వరంగల్, ఏప్రిల్ 12(మనంన్యూస్)ః తెలంగాణ గిరిజన ప్రతిభా జూనియర్ కళాశాల( బాలికలు ), పెద్దమంగళ్ళు, వరంగల్ జిల్లా నందు విద్యార్థుల ఇంటర్మీడియట్ (ప్రథమ) మరియు (ద్వితీయ) సంవత్సరాల్లో విద్యార్థులు అద్భుత ఫలితాలను సాధించినట్లు ప్రిన్సిపల్ పద్మిని తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం లో ఫలితాలు తెలియచేసారు. విద్యార్థి ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎం.పి.సి.బి. ప్రవళిక (981), బి. అంజలి 991, బి. కృతి (981)బై.పి.సి. బి. అశ్విని (987). సాధించినట్లు తెలిపారు. విద్యార్థి ప్రథమ సంవత్సర ఫలితాల్లో ఎ.అనుష (468), టి. సుమంత (467) ఎం.పి.సి.లో బి. శ్రావణి (438), ఎస్. కళ్యాణి (437) మార్కులతో బై.పి.సి.లో సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు అందరూ విశిష్టమైన ఫలితాలను సాధించినందుకు విద్యార్థులకు . ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ సెక్రటరీ డి ఎస్ వెంకన్న అభినందనలు తెలిపారు. ఎన్. యశ్విని, అజితల్ శ్రీభాషణి (ప్రిన్సిపాల్) మరియు అధ్యాపక సిబ్బంది మర్యాద తల్లిదండ్రులు అందజేసి హార్దిక అభినందనలు చేశారు.కళాశాలలో చదువుకున్న 158 మంది ఇంటర్ పరీక్షల్లో ఉత్తీర్ణులైనట్లు, వారి గ్రేడుల్లో నాలుగు 'ఏ' గ్రేడిలో 158 మంది విద్యార్థుల విజయం అభినందనలు తెలిపారు.

# ఏకశిల విద్యాసంస్థల విజయకేతనం

వరంగల్, ఏప్రిల్ 12(మనంన్యూస్)ః 2025-26 విద్యా సంవత్సరం తెలంగాణా రాష్ట్రంలో ఏకశిలా జూనియర్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డా. గౌరు తిరుపతిరెడ్డి గారు పాల్గొని, నిరంతర యాజమాన్య పర్యవేక్షణలో, పటిష్టమైన ప్రణాళిక, సమిష్టి కృషి, క్రమశిక్షణతో కూడిన విద్యావిధానం, ఒత్తిడి లేని బోధన విధానం, సహజ నైపుణ్యాన్ని వెలికితీస్తూ, సమాజ హితమైన అంశాలపై ప్రముఖ వ్యక్తులతో అవగాహన సదస్సులతో పాటు, అత్యుత్తమమైన బోధనతో ఇంటర్ ఫలితాల్లోని అన్ని విభాగాలలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధిస్తూ, తెలంగాణాలో తిరుగులేని విద్యాసంస్థలు మా ఏకశిల విద్యాసంస్థలు అని ప్రసంగించారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో శ్రీకావ్య 994/1000, యశ్వంత్ 993/1000, ఆర్షీయా 991/100, బైపీసీ విభాగంలో కళ్యాణి 992/1000, అర్చన 990/1000, శ్రీథమ్‌తేజ్





990/1000, సీఈసీవిభాగంలో లాస్య 974/1000, రశ్మీక 974/1000, ఎంఈసీ విభాగంలో ఆశ్వేత 988/1000, మొదటి సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో ఆలేఖ్య 468/470, సువార్త 467/470, బైపీసీ విభాగంలో మానోంగ 438/470, సిద్ధార్థ 437/440, విష్ణు 437/440, అయేషా తహ్రీన్ 436/440, సీఈసీ విభాగంలో అనూహ్య 493/440, ఎంఈసీ విభాగంలో 495/500 మార్కులతో విజయ కేతనం ఎగరవేశారు. ఇంటర్ ఫలితాలతో పాటు, కాంపిటీటివ్ పరీక్షలైన జేఈఈ మెయిన్స్ అండ్ అడ్వాన్స్, నీట్, ఈఎపీసీఈటీ లలో కూడా అత్యుత్తమ ఫలితాలను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ డా. గౌరు తిరుపతి రెడ్డి తో పాటు డైరెక్టర్స్ బేతి కొండల్ రెడ్డి యం. జితేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ స్వప్నారెడ్డి, సుధాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి తో పాటు బోధనా సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఈ నెల 15న కిర్లంపూడిలో జాబ్ మేళా

కిర్లంపూడి, ఏప్రిల్ 12(మనం న్యూస్)ః కిర్లంపూడి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఎలక్ట్రికల్ మరియు ప్లంబింగ్ పనుల కోసం అభ్యర్థుల ఎంపికకు ఏప్రిల్ 15న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఉదయం 10 గంటల నుంచి కాలేజీ ప్రాంగణంలో జరిగే ఇంటర్వ్యూకు హాజరు కావాలని నిర్వాహకులు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.12,000 నుంచి రూ.24,000 వరకు జీతం ఇవ్వడంతో పాటు వసతి, భోజన సదుపాయం కూడా కల్పించబడుతుంది. ఇంటర్వ్యూకు వచ్చే అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లు మరియు రెజ్యూమ్ను తీసుకుని రావాలని సూచించారు.

# చిన్న చేపకు ఓ రేటు.. పెద్ద చేపకు ఓ రేటు



శంఖవరం ఏప్రిల్ 12 మనం ప్రతినిధిః చేపలు సాగు చేసే రైతులు గడ్డు పరిస్థితి ఎదుర్కొంటున్నారు. కొన్నాళ్లుగా పెరుగుతున్న పెట్టుబడి వ్యయం, క్షీణిస్తున్న ధరలతో ఈ రంగం సంక్షోభంలోకి వెళ్తుంది. దశాబ్ద కాలంగా చేపల సాగులో ఉన్నవారు సైతం నిరాశలో ఉన్నారు. భవిష్యత్తు ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతుంటే మండల కేంద్రమైన శంఖవరం ప్రభుత్వ చేపల మార్కెట్లో చేపల వ్యాపారస్తులు అధిక రేట్లకు విక్రయాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పెద్ద చేపకి పెద్ద రేటు చిన్న చేపకు చిన్న రేటు అంటూ అమాయకపు ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు. ప్రభుత్వ మార్కెట్లలో చేపల ధర పట్టిక ద్వారా అమ్మకాలు జరగాల్సింది వారికి నచ్చినట్టుగా అమ్మకాలు జరుపుతున్నారు. దీనికి స్థానిక పంచాయతీ సభ్యులు సహకరించడం విడ్డూరంగా ఉంది. అంతేకాదు మేక మాంసం కోడి మాంసం పై తనిఖీలు నిర్వహించకుండా పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మాంస కొనుగోలుదారులు ఆందోళన చెందుతున్నారు. చేపలు సాగు చేసే రైతులు కష్టాలు పడుతుంటే ప్రభుత్వ రేట్లను లెక్కచేయకుండా అధిక రేట్లకు చేపలను విక్రయాలు చేస్తున్న చేపల వ్యాపారస్తులపై పంచాయతీ అధికారులు తనిఖీలు నిర్వహించే చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజలకు ప్రభుత్వ ధరలు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

# జూలై నెల దర్శన కోటా విడుదల వివరాలు

తిరుమల, ఏప్రిల్ 12,మనం న్యూస్: 2026 జూలై నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరాలు ఈ విధంగా ఉన్నాయి. తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల( సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) కు సంబంధించిన కోటాను ఏప్రిల్ 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్లైన్లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్లు ఎలక్ట్రానిక్ డిప్ కోసం 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్లైన్లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి. 21న ఆర్జిత సేవా టికెట్ల విడుదల కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను 21న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది.



వర్చువల్ సేవల కోటా విడుదల

వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్లైన్లో విడుదల చేయనుంది. అంగ ప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు. వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్లైన్లో విడుదల చేయనుంది. ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్లైన్లో విడుదల చేయనుంది. తిరుమల, తిరుపతిలలో గదుల కోటాను 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్లైన్లో విడుదల చేస్తారు.టిటిడి వెబ్సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.


# వధూవరులను ఆశీర్వదించిన పల్లవి రాజునాయక్



భూపాలపల్లి,ఏప్రిల్ 12(మనం న్యూస్)ః భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలం స్తంభంపల్లి( పీ.కే) గ్రామంలో జరుపుల సునీత సంపత్ నాయక్ కుమారుడు కోడలు మీనాక్షి (అఖిల )మీతేష్ నాయక్, రిసెప్షన్ లో ముఖ్య నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, గొల్ల బుద్ధారం న్యూ తండా సర్పంచ్ అజ్మీర జైపాల్ నాయక్, లావుడియా విజయ రఘురాం, కల్పన గోపాల్ నాయక్, మమత సంతోష్, అజ్మీరా ఆనందాదేవి రవి నాయక్, హట్కర్ రజిత రాజన్న, పృధ్వీ, గోపీనాయక్, నందు నాయక్, ప్రతాప్ నాయక్, జమ్ములాల్, అజ్మీర రామన్న నాయక్, జరుపుల రవి, జరుపుల సరిత రాజు నాయక్, జరుపుల శైల బాయి జోగి నాయక్, ఆశీస్సులతో హట్కర్ జగన్ నాయక్ కవిత, భూక్య రవి నాయక్ ఆంజత, జరుపుల సమ్మయ్య మౌనిక, సందీప్ శారద, జస్వంత్, హర్షిత, శరణ్య, సంకీర్తన, సంజన, పోరిక సరోజన బలరాం నాయక్, జాటోత్ చిన్ని భాయి రాజు నాయక్, పోరిక అర్పిత ఉత్తం నాయక్, సునీత వేణు నాయక్, జరుపుల విజయ ఉమా నాయక్, బన్నీ హెమ్ సింగ్, రజిత రాము, ధన్ సింగ్ నాయక్, అజ్మీర శీను నాయక్, వనిత రాజన్న, చంద్రి, బుర్రి, ప్రేమ్, షోమీ, జ్యోతి, మోతిలాల్, అనిత, ప్రతాప్, చెలియా, వనిత, జరుపుల మీరాబాయి, కవిత, సుజాత, సునీత, మానస, రాజమ్మ, కంసల్య, అరుణ గోవిందు, వాలు నాయక్, సుమ, జగ్రామ్, హాసిలి, కైక, గోమిలి, వసంత, మొదలైన ముఖ్య నాయకులు బంధుమిత్రులు పెళ్లి రిసెప్షన్ లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# 17న హైదరాబాద్‌లో గోల్డెన్మార్క్ ఫర్టెకెమ్ ప్రైవేట్ లిమిటెడ్ వార్షిక డీలర్స్‌ల సమావేశం

- తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మాజీ మంత్రి రఘువీరారెడ్డిలకు ఆహ్వానం
- గోల్డెన్ మార్క్ పర్ట్ కెమ్ వ్యవస్థాపకుడు సిఇఓ మోహన్ కుమార్



మడకశిర,ఏప్రిల్ 12,మనంన్యూస్: ఇదే నెల 17 న హైదరాబాద్ లో జరిగే గోల్డెన్ మార్క్ పర్ట్ కెమ్ ప్రవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వార్షికత్సవ డీలర్స్ ల ప్రత్యేక సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయశాఖ మాజీ మంత్రి డాక్టర్, రఘువీరారెడ్డి,తన వ్యక్తిగత సహాయకుడు సుబ్బారెడ్డిలను మర్యాద పూర్వకంగా కలసి ఆహ్వానించినట్లు గోల్డెన్ మార్క్ పర్ట్ కెమ్ ప్రవేట్ లిమిటెడ్ సంస్థ వ్యవస్థాపకుడు,సి ఇఓ జిఎచ్ మోహన్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం విలేకరులతో అయన మాట్లాడుతూ ఇదే నెల 17న శుక్రవారం హైదరాబాద్ లోని సెలబ్రిటీ రీసార్ట్ లో ఉదయం 10గంటలకు 2025,26వ ఆర్థిక సంవత్సరంనకు సంబంధించి సంస్థ డీలర్స్ ల ప్రత్యేక సమావేశంను నిర్వహించనున్నట్లు అయన తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబు,మాజీ మంత్రి రఘువీరారెడ్డిలు మాట్లాడుతూ సంస్థ భవిష్యత్ కార్యాచరణ, వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలు, వ్యాపార విస్తరణ తదితర అంశాలు పట్ల చర్చించారు. సంస్థ అభివృద్ధికి తమ శుభాకాంక్షలు తెలియజేశారని గోల్డెన్ మార్క్ పర్ట్ కెమ్ ప్రవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు,సి ఈఓ మోహన్ కుమార్ తెలిపారు.

# మంత్రి ఆనం చే కుండలేశ్వరంలో శంకుస్థాపన

కాట్రేనికోన ఏప్రియల్ 12 మనం ప్రతినిధిః ముమ్మిడివరం నియోజకవర్గంలోని కాట్రేనికోన మండలం ప్రసిద్ధ కుండలేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి సంబంధించి రూ.2 కోట్ల 50 లక్షల వ్యయంతో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు ఆదివారం ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా అన్నదాన సత్రం, భక్తుల కోసం వసతి గదులు, ఆధునిక టాయిలెట్లు తదితర సౌకర్యాలు నిర్మించబడనున్నాయి. ఈ నిధులు గోదావరి పుష్కరాల నిధుల ద్వారా మంజూరు చేయబడినవి. కార్యక్రమం లో అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్ , ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం దేవాలయాల పరిరక్షణ మరియు అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల పునరుద్ధరణ, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, ఆధ్యాత్మిక వాతావరణం అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందన్నారు., ముమ్మిడివరం నియోజకవర్గానికి భారీ ఎత్తున నిధులు మంజూరు చేసి ఆలయ అభివృద్ధికి సహకరించినందుకు



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి మరియు దేవాదాయ శాఖ మంత్రి కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయిన తరువాత భక్తులకు మరింత సౌకర్యవంతమైన దర్శనం, వసతి ఏర్పాట్లు కలగనున్నాయని, ప్రాంతీయంగా ఆధ్యాత్మిక పర్యాటకానికి కూడా ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోదేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, రెవెన్యూ మరియు పంచాయతీరాజ్ శాఖ అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.12 కోట్లతో అభివృద్ధి పనులకు మంత్రి ఆనం శంకుస్థాపన

అమలాపురం/ ఆత్రేయపురం ఏప్రియల్ 12 మనం న్యూస్ ః డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం, వాడపల్లి గ్రామంలోని శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో రూ.12 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న శ్రీనివాసం భవనం మరియు 54 గదుల డార్మెటరీలకు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆధ్వర్యంలో ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాబోయే గోదావరి పుష్కరాల సందర్భంగా లక్షలాది భక్తులకు మెరుగైన వసతి, దర్శన సౌకర్యాలు కల్పించేందుకు పురాతన ఆలయాల అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. వాడపల్లి దేవస్థానంలో నిర్మించనున్న ఈ శ్రీనివాసం భవనం భక్తులకు విశేష ప్రయోజనం కలిగిస్తుందని పేర్కొన్నారు. అలాగే కోనసీమ జిల్లాలోని పలు ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మందపల్లి మందేశ్వర స్వామి ఆలయానికి రూ.4.2 కోట్లు, మురుమళ్ళ వీరేశ్వర స్వామి ఆలయానికి రూ.4 కోట్లు, కుండలేశ్వరంలో అన్నదాన భవన నిర్మాణానికి రూ.2.5 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, హిందూ సనాతన ధర్మ పరిరక్షణకు పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లాలో ఇప్పటికే అనేక ఆలయాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు, భజన మందిరాల నిర్మాణం, శ్రీవాణి ట్రస్టు ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, దేవాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్, ఆర్జేసీ త్రినాధరావు, జనసేన పార్టీ నాయకులు బండారు శ్రీనివాసరావు, దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్లు, ఇతర అధికారులు, ఆలయ ధర్మకర్తలు, అర్చకులు మరియు ప్రముఖులు పాల్గొన్నారు.



# అంతిమ పరిష్కారం కాదు

**దుఃఖాన్ని అధిగమించడానికి, ఆందోళనను అదుపులో ఉంచుకోవడానికి, తమ జీవితాలకు అర్థాన్ని కనుగొనడానికి ఎక్కువ మంది కృత్రిమ మేధస్సు (ఏఐ) వైపు మొగ్గు చూపుతున్నారని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఈ ధోరణితో మనం ఒక మానసిక ఆరోగ్య విప్లవాన్ని చూస్తున్నామా లేక రూపుదిద్దుకుంటున్న సంక్షోభాన్ని చూస్తున్నామా? అన్న ప్రశ్న తలెత్తుతోంది. అంతర్జాతీయ పరిశోధకులు ఈ ధోరణి అంత ఆరోగ్యకరమైంది కాదనే అంటున్నారు.**



వీక్షణం

## ఏఐ థెరపీపై అనుమానాలు

ఆరోగ్య పరంగాను, సామాజికంగాను, ఆర్థికంగాను ప్రజలు అధిక ఒత్తిడికి లోనయ్యే మన సమాజంలో కృత్రిమ మేధస్సు (ఏఐ) ఒక ప్రధాన వైద్యుని పాత్రను పోషిస్తోందన్న వార్త కాస్త ఆందోళనను కలిగిస్తోంది. తక్కువ ధరలో, 24/7 అందుబాటులో ఉంటూ, ఎటువంటి తీర్పులకు తావులేకుండా ఉండే ఈ కృత్రిమ మేధస్సే మన సమస్యలన్నింటినీ పరిష్కరించే 'అద్భుత భిషక్కు' కాగలదా? నిజానికి, ఆన్‌లైన్‌లో తీవ్ర ఆందోళనకు కారణమవుతూ, హార్వర్డ్ బిజినెస్ రివ్యూ చేసిన పరిశోధనలో, 2025 నాటికి 'జనరేటివ్ ఏఐ' చికిత్స, సాంగత్యం ప్రధాన వినియోగ సందర్భాలుగా మారాయని వెల్లడైంది. వీటిలో రెండవది దానికదే ఒక అస్పష్టమైన, ఆందోళన కలిగించే చిక్కుముడి. ఇది ఒక పెనుమార్పును సూచిస్తుంది. దీనితో ఎక్కువ మంది ప్రజలు ఈమెయిళ్ళు రాయడానికి లేదా కోడ్‌ను డీబగ్ చేయడానికి కాకుండా, దుఃఖాన్ని అధిగమించడానికి, ఆందోళనను అదుపులో ఉంచుకోవడానికి, తమ జీవితాలకు అర్థాన్ని కనుగొనడానికి ఏఐ వైపు మొగ్గు చూపుతున్నారు.

రోగులు తమకు సరిగ్గా సరిపోయే థెరపిస్ట్‌ను కనుగొనలేకపోవడం, ప్రైవేట్ థెరపీ ఖర్చు ఒక్కో సెషన్‌కు రూ. 5,000 పైగా ఉండడంతో, ఏఐ థెరపీ ఆధారపడదగిన నమ్మకమైన ప్రత్యామ్నాయంగా ప్రజలకు కనిపిస్తోంది. కానీ ఇది కొన్ని తీవ్రమైన ప్రశ్నలను కూడా లేవనెత్తుతోంది. ఇది ఒక సహాయకరమైన తాత్కాలిక పరిష్కారమా లేక ప్రమాదకరమైన ప్రత్యామ్నాయమా? మనం ఒక మానసిక ఆరోగ్య విప్లవాన్ని చూస్తున్నామా లేక రూపుదిద్దుకుంటున్న సంక్షోభాన్ని చూస్తున్నామా?

### అన్ని సమస్యలకూ ఏఐ పరిష్కారమా?


కౌమార వయస్కులతోను, యువకులతోను విస్తృతంగా పనిచేసే క్లినికల్ సైకాలజిస్ట్, రచయిత్రి అయిన డాక్టర్ తారా పోర్టర్, ఏఐని మన చికిత్సాపరమైన ఆత్మీయునిగా ఉపయోగించే ప్రస్తుత ఉద్యమాన్ని 'ఒక సంపూర్ణ సంక్షోభం'గా పేర్కొంటున్నారు. 2023లో జరిగిన ఒక సర్వే ప్రకారం, ఎనిమిది నుండి 25 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఐదుగురిలో ఒకరికి ఇప్పుడు మానసిక రుగ్మత ఉండే అవకాశం ఉంది. 'ఏఐని ఒక పరిష్కారంగా ప్రయత్నించిన నా రోగులు మానసికంగా ఆందోళనకు గురైనప్పుడల్లా, వారు కుంగిపోతున్నప్పుడల్లా దీనిని ఉపయోగించేందుకు మొగ్గు చూపుతారు' అని తారా పోర్టర్ చెబుతున్నారు. చాట్‌జీపీటీని ప్రజలు తరచుగా జీవిత లక్ష్యాన్ని కనుగొనడానికి (హార్వర్డ్ బిజినెస్ రివ్యూ ప్రకారం ఏఐ తాలూకు మూడవ అత్యంత సాధారణ ఉపయోగం), జీవితాన్ని క్రమబద్ధీకరించుకోవడానికి (రెండవది), సంబంధాలు విచ్ఛిన్నం కావడం నుండి అస్తిత్వ భయం వరకు ప్రతి చిన్న విషయాన్ని జీర్ణించుకోవడానికి ఉపయోగిస్తున్నారు. అయితే ఈ అలవాటు లక్షణాల కోసం గూగుల్‌లో వెతకడంలా కాకుండా మరో దారి వైపు ప్రజల్ని మళ్ళిస్తోంది. తలనొప్పిని బ్రెయిన్ ట్యూమర్ అని ఏఐ మిమ్మల్ని నమ్మించగలదు-ఏఐ ఎక్కువగా మీకు 'భరోసాను అందించేందుకు మొగ్గు' చూపుతుంది. అయినప్పటికీ, కృత్రిమ మేధస్సు పరిమితులు ఆందోళనను కలిగిస్తున్నాయి. గతంలో, డిప్రెషన్‌తో బాధపడుతున్న యువకులు నిజ జీవితంలో ఏమి చెబుతారో తెలిపే ఉదాహరణలతో పోర్టర్ చాట్‌జీపీటీని పరీక్షించారు. ఉదాహరణకు మీరు 'యూనివర్శిటీకి వెళ్లడం నాకు ఇష్టం లేదు. నాకు నిజంగా అంత ఆసక్తి లేదు' అని టైప్ చేసినప్పుడు, అది మీ భావాలను ధృవీకరించి, మానసిక అవగాహన కల్పిస్తుంది, కానీ మీరు మానసిక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారనే విషయాన్ని గుర్తించలేదు,' అని ఆమె అంటారు. 'ఒక థెరపిస్ట్‌గా మీరు రుగ్మతకు గురైన పేషంట్‌ను చూస్తూ, మాటలు లేని సంకేతాలను గమనిస్తూ, కాలక్రమేణా వారిలో ఆ ధోరణిని పరికిస్తూ, వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆసక్తిగా ఉంటారు, కానీ కృత్రిమ మేధస్సులో ఈ పరిశీలనా శక్తి పూర్తిస్థాయిలో ఉండకపోవచ్చు' అని పోర్టర్ చెబుతున్నారు. ఇటీవల, డిప్రెషన్ తాలూకు సాధారణ సంకేతాలకు మెరుగ్గా స్పందించడానికి, నిజ జీవితంలో సహాయం కోసం మార్గదర్శకాలను అందించడానికి అనుగుణంగా ఉండేలాచాట్‌జీపీటీని అభివృద్ధి చేశారు. సమగ్ర మానసిక చికిత్సకురాలు సోఫీ వర్తింగ్టన్ కూడా కృత్రిమ మేధస్సు ప్రధాన వైద్యుని పాత్రను పోషించడంలోని ఇబ్బందుల్ని అంగీకరిస్తున్నారు. 'నాకు అర్థమైనంత వరకు, చాట్‌జీపీటీ అనేది పరిష్కారం, సాధనాల ఆధారిత సీబీటీ చికిత్సపై ఆధారపడి ఉంటుంది, ఇది స్వల్పకాలంలో బాధాకరమైన లక్షణాలను తగ్గించడానికి ఉపయోగపడుతుంది' అని చెప్పారు. కానీ, ఆమె వాదన ప్రకారం, ఇది దీర్ఘకాలిక సైకోడైనమిక్ చికిత్సకు సంబంధించిన పరివర్తనాత్మక సామర్థ్యాన్ని విస్మరిస్తుంది, ఎందుకంటే ఆ చికిత్స, వైద్యుడు- రోగి మధ్య సంబంధానికి ప్రాముఖ్యతనిస్తుంది, కాలక్రమేణా వెలువడే విషయాలపై దృష్టి పెడుతుంది.

### తప్పులకు ఏఐ అతీతం కాదు

ఏఐ గుర్తించలేని వాటికే పరిమితం కాకుండా, అది ఉద్దేశపూర్వకంగా చేసే తప్పుల వల్ల కూడా నష్టాలు ఉన్నాయి. ఏప్రిల్ 2025లో ఆత్మహత్య చేసుకుని మరణించిన కాలిఫోర్నియాకు చెందిన 16 ఏళ్ల ఆడమ్ రైన్ తల్లిదండ్రులు, ఆగస్టు 2025లో ఓపెన్‌ఏఐపై దావా వేశారు. సెప్టెంబర్ 2025లో సెనేట్ విచారణలో ఇచ్చిన సాక్ష్యం ప్రకారం, చాట్‌జీపీటీ ఆడమ్‌ను తన ఆత్మహత్య ఆలోచనల గురించి తల్లిదండ్రులకు చెప్పవద్దని నిరుత్సాహపరిచింది, అతని ఆత్మహత్య లేఖను రాస్తానని ముందుకొచ్చింది, అంతేకాక అతను ఆత్మహత్య చేసుకోవడానికి తయారు చేసిన వస్తువుపై అభిప్రాయాన్ని కూడా అందించింది. అప్పటి నుండి కొత్త తల్లిదండ్రుల నియంత్రణలతో సహా అనేక అల్గారిథమిక్, డిజైన్ మార్పులపై పనిచేస్తామని ఓపెన్‌ఏఐ ప్రకటించింది. ఇంకా, 'ఎవరైనా ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశాన్ని వ్యక్తం చేస్తే, వారిని వృత్తిపరమైన సహాయం కోరేలా నిర్దేశించడానికి చాట్‌జీపీటీకి శిక్షణ ఇచ్చాం' అని పేర్కొంది. ఈ ఏఐ సాధనాలు లింగ, జాతి, వైకల్య పక్షపాతాలను పొందుపరచగలవని, తద్వారా 'అల్గారిథమిక్ వివక్ష'ను కొనసాగించే అవకాశం ఉందని బిఎంజె మెంటల్ హెల్త్‌లో ప్రచురించిన ఒక పరిశోధన హెచ్చరిస్తోంది. అయినప్పటికీ, తమ తాజా నమూనాలు మునుపటి వాటి కంటే మరింత నిష్పక్షపాతంగా ఉన్నాయని ఓపెన్‌ఏఐ చెబుతోంది. కఠినమైన గోప్యతకు కట్టుబడి ఉండే నిజమైన థెరపిస్ట్‌లా కాకుండా, ఏఐ ప్లాట్‌ఫామ్‌లు మరింత అస్పష్టమైన నైతిక పరిధిలో పనిచేస్తాయి. చాట్‌జీపీటీ డేటాను కేవలం 30 రోజులు మాత్రమే నిల్వ చేస్తుంది, శిక్షణ ప్రయోజనాల కోసం తమ డేటాను ఉపయోగించకుండా వినియోగదారులు నిలిపివేయవచ్చు, కానీ ప్రమాదం మాత్రం ఇంకా ఉంది. 'అది మానవ సంబంధమైనది కాదు' అని పోర్టర్ స్పష్టంగా చెప్పారు. సంతోషకరమైన జీవితాన్ని ఎవరు గడుపుతారో అంచనా వేయడానికి ఉత్తమ సూచిక - రక్తపోటు లేదా కొలెస్ట్రాల్ కాదు - ఇతరులతో ఉండే సంబంధాల నాణ్యత మాత్రమే అని తేల్చిన 'హార్వర్డ్ స్టడీ ఆఫ్ అడల్ట్ డెవలప్‌మెంట్ ' అనే పరిశోధనను ఆమె ప్రస్తావించారు. 'థెరపీలో మీరు వేరొకరితో, మీ పట్ల శ్రద్ధ చూపే వారితో ఆ సంబంధాన్ని ఏర్పరచుకుంటారు, దాని శక్తిని తక్కువ అంచనా వేయలేం' అని ఆమె అంటున్నారు.

### దాటవేసే ధోరణి అలవాటవుతుంది

తత్వవేత్త మార్టిన్ బూబర్ నుండి స్వీకరించిన 'నేను-అది', 'నేను-నువ్వు' సంబంధాల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వర్తింగ్టన్ ఇలా అంటారు. 'నేను-అది' సంబంధాలలో, మనం ఇతరులను మన అవసరాలను తీర్చే వస్తువులుగా చూస్తాము. 'నేను-నువ్వు' సంబంధాలలో, మనం వారిని సంపూర్ణ మానవులుగా గుర్తిస్తాము. 'ప్రజలు తమ చాట్‌బోట్లతో సంబంధాలను ఏర్పరచుకోవడం ప్రారంభిస్తే, వారు సానుభూతి చూపడం, కరుణ ప్రదర్శించడం లేదా ఇతరుల గురించి ఆలోచించడం వంటి కీలకమైన అవసరాన్ని తప్పించుకుంటున్నట్లే' అని సోఫీ వర్తింగ్టన్ అంటారు. 'ఇది సమస్య పరిష్కారానికి ఒక ఏకపక్ష మార్గం, అందువల్ల సంబంధాలను చక్కదిద్దుకోవడం అనే క్లిష్టమైన విషయంలో ఇది క్లయింట్లకు కచ్చితంగా సహాయపడదు' అని వర్తింగ్టన్ చెబుతున్నారు. నాడీ వ్యవస్థ చికిత్సలో నైపుణ్యం కలిగిన, లాస్ ఏంజిల్స్‌కు చెందిన హిప్నోథెరపిస్ట్ అటారా వాలెంటైన్ ఈ విషయాన్ని మరింత సూటిగా చెబుతున్నారు, చాలా మందికి 'చాట్‌జీపీటీ మీ వ్యక్తిత్వాన్ని తెలుసుకుని, మీతో ఏకీభవిస్తుందని, చాలా అరుదుగా మాత్రమే మీకు విరుద్ధమైన అభిప్రాయాలను ఇస్తుందనే' అవగాహన లేదు. మానసిక ఆరోగ్య సమస్యల విషయానికి వస్తే ఇది చాలా హానికరం కావచ్చు, ముఖ్యంగా వ్యక్తిత్వ లోపాలు లేదా తీవ్రమైన మానసిక అనారోగ్యంతో బాధపడేవారి విషయంలో పోర్టర్ ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు.



### కొన్ని ప్రత్యామ్నాయాలు

ఒకవేళ థెరపీ ఆర్థికంగా లేదా ఆచరణాత్మకంగా అందుబాటులో లేదనిపిస్తే, ఏఐ వైపు మొగ్గు చూపడానికి ముందు నిపుణులు 'ది మైండ్‌ఫుల్ సెల్ఫ్-కంపాషన్ వర్క్‌బుక్' వంటి ప్రత్యామ్నాయాల్ని సూచిస్తున్నారు. 'చాలా మంది చాట్‌జీపీటీ వైపు ఆకర్షితులవుతారు, ఎందుకంటే వారు తక్షణమే నిర్ధారణ కోరుకునే విషయాన్ని అది ధృవీకరిస్తుంది. అయితే వ్యక్తిగత థెరపీ సెషన్లు రోగులకు తమ పట్ల తాము ఆసక్తిగా ఉండటం ఎలాగో నేర్పించడం ద్వారా, ఆ నిర్ధారణకు వారే మూలం ఎలా అవ్వాలో నేర్పుతాయి. సంక్షోభ సమయంలో జోక్యం చేసుకోవడానికి గానీ, లేదా వృత్తిపరమైన వైద్య సలహాకు ప్రత్యామ్నాయంగా గానీ ఏఐపై ఎప్పుడూ ఆధారపడకూడదు. గరిష్టంగా, ఇది ఒక జర్నల్ రాయడానికి ప్రేరణగా లేదా ఆలోచనలకు తోడుగా ఉపయోగపడుతుంది. మానవ సంబంధానికి ఏఐ ప్రత్యామ్నాయం కాదు. అంతిమంగా, గుర్తించాల్సిన విషయం ఏమిటంటే, కృత్రిమ మేధస్సు (ఏఐ) ఒక వారధి మాత్రమే, గమ్యం కాదు.

**- పసుపులేటి గీత (అసిస్టెంట్ ఎడిటర్)**



కిటికీ

## సహజంగా జీవించండి



చాట్‌జీపీటీ థెరపిస్టులతో మాట్లాడుతూ, ఏఐ ప్రియులతో ప్రేమలో పడుతూ, ప్రత్యక్ష ప్రపంచాన్ని వదిలిపెట్టి, ప్రచ్ఛన్న ప్రపంచంలో జీవించడానికి మనం అలవాటు పడిపోయాం. కృత్రిమమేధస్సు మీద అతిగా ఆధారపడే మానసిక దౌర్బల్యం నుంచి మనల్ని మనం రక్షించుకోవడానికి అవసరమైన అన్ని పద్ధతుల్ని అనుసరించాలి. బుద్ధిజీవులుగా అవతరించిన తరువాత ఈ భూమ్మీద మానవజాతి విస్త ృతి, మానవత్వపు వైశాల్యం మనకు ఒక ప్రత్యేకతను తెచ్చిపెట్టాయి. ఆ ప్రత్యేకతను నిలుపుకోవడానికి పాటించాల్సిన కొన్ని పద్ధతుల్ని పరిశీలిద్దాం.

### తప్పులు సహజమే!

'తప్పు' అనే పదం మనల్ని వణికిస్తుంది. తప్పు చేయకుండా, ఎవరి నుంచి ఎలాంటి ఫిర్యాదు రాకుండా, మన ఆత్మగౌరవాన్ని మనం కాపాడుకోవాలనుకుంటాం. అందుకోసం నానాతంటాలు పడుతుంటాం. ఆ ప్రయత్నంలో భాగంగానే మనం కృత్రిమ మేధస్సు మీద ఆధారపడి, మన పనిని, భావాల్ని, అభిప్రాయాల్ని ఏఐ స్వరంతో 'మిమిక్రీ' చేస్తుంటాం. కానీ మన సహజసిద్ధమైన ప్రతిభకు ఈ అలవాటు తీరని హాని చేస్తుంది. అందుకే పొరపాట్లు దొర్లనివ్వండి. పొరపాట్లను ఒక సహజ పరిణామంగా స్వీకరించడాన్ని నేర్చుకోండి. 'పొరపాటు' అనే పదానికి అర్థం 'మిమ్మల్ని మీరు మరింత ప్రకాశవంతం చేసుకోవడానికి ఇంకా అవకాశం ఉందన్న' సందేశాన్ని అందుకోవడమే! పొరపాటు చేయడమంటే దారితప్పిపోవడం కాదని మీరు గ్రహించాలి. మీ దారిని మరింత ఆహ్లాదకరంగా, మరింత ప్రయోజనకారిగా మార్చుకోండి.

### సంతృప్తిని ఆశించవద్దు

తల్లిదండ్రులను కోల్పోయిన స్నేహితుడిని ఓదార్చవలసి వచ్చినప్పుడు ఈ విషయం మీకు బాగా తెలుస్తుంది. ఒక సాధారణ క్షణంలో కదిలిపోయే నేలను తిరిగి యథాస్థానానికి తీసుకురాగల మాటలు ఏవీ లేవు. వారు పదే పదే నష్టాన్ని అనుభవించే పరిస్థితుల్ని నివారించగలిగినవి ఏవీ ఉండవు. ఒకరిని ప్రేమించేటప్పుడు, మీరు వాక్చాతుర్యాన్ని నమ్మవద్దు. మాటలతో వ్యక్తీకరించలేని ఎన్నో భావనల్ని మౌనం కూడా వ్యక్తం చేయగలదు.

### జీవన పాఠాలు

పార్కాగ్లైడర్ల నుండి శ్రద్ధ పెట్టడం ఎలాగో నేర్చుకోండి. కంటికి కనిపించే వాటిని గమనించడం ద్వారా వారు ప్రాథమికంగా కంటికి కనిపించని వాటిని గుర్తిస్తారు. గాలి తీవ్రతను అంచనా వేయడానికి మేఘాలు ఆకారం మార్చుకోవడాన్ని వారు గమనిస్తారు. ఒక కుమ్మరి దగ్గర మీరు దిశానిర్దేశం గురించి నేర్చుకుంటారు. ఒక డైవర్ నుండి, ఒక్క శ్వాసలో దాగి ఉన్న అవకాశాలను మీరు తెలుసుకోవచ్చు. చివరి సలహా.., మీకు సంతోషాన్ని కలిగించే పని చేయండి, దాని గురించి ఎవరికీ చెప్పకండి. మీకు మానసికంగా సంతోషాన్ని కలిగించే పనిలో పరిపూర్ణతను అనుభవించండి.

**- కల్కి**

## నమ్మితే నట్టేట్లో మునగడమే!



కృత్రిమ మేధస్సు (ఏఐ) కొన్నిసార్లు నమ్మదగిన సలహాలు ఇవ్వదనేది రహస్యమేమీ కాదు. ఒక కొత్త అధ్యయనం ప్రకారం, పొగడటం కోసమే ఏఐ ప్రజలకు ఈ తప్పుడు సలహాలు ఇస్తుండవచ్చునని తేలింది. కొన్ని సందర్భాల్లో, ఏఐ ప్రజల ముందస్తు అభిప్రాయాలను మరింత బలపరచవచ్చు, కానీ అది ఇచ్చే సలహాలు పూర్తిగా హానికరంగా పరిణమించే ప్రమాదం కూడా ఉంది. ప్రజలు 'వ్యక్తిగత సమస్యల గురించి ఎక్కువగా సలహాలు కోరుతున్నందున', ఏఐ చాట్‌బాట్ల 'ముఖస్తుతి చేసే (పొగడటం, ఇతరులను మెప్పించడం, సమర్థించడం వంటి) ప్రవర్తన' ప్రమాదాలకు దారితీయవచ్చునని సైన్స్ జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం పేర్కొంది. ఆంత్రోపిక్, గూగుల్. ఓపెన్‌ఏఐ సంస్థల ఏఐ బాట్లతో సహా, 11 ప్రముఖ పెద్ద భాషా నమూనాల విశ్లేషణలో, వినియోగదారులు 'అనైతిక, చట్టవిరుద్ధమైన' ప్రవర్తనలలో నిమగ్నమైనప్పుడు కూడా, చాట్బాట్ల ప్రతిస్పందనలు 'మానవుల కంటే దాదాపు 50% ఎక్కువ ముఖస్తుతితో' ఉన్నాయని తేలింది. సమస్య కేవలం ఈ చాట్బాట్లు అనుచితమైన సలహాలు ఇవ్వడం మాత్రమే కాదు, అవి తమ అభిప్రాయాలను సమర్థించుకున్నప్పుడు ప్రజలు ఏఐని ఎక్కువగా విశ్వసించి, ఇష్టపడడం కూడా తీవ్రమైన సమస్యేనని అసోసియేటెడ్ ప్రెస్ పేర్కొంది. 'వినియోగదారుల అభిప్రాయాలను అతిగా పొగిడే, ధృవీకరించే ఏఐ తాలూకు సాధారణ ధోరణి తప్పుడు నిర్ణయాలకు దారితీయవచ్చు, సంబంధాలను దెబ్బతీయవచ్చు, హానికరమైన నమ్మకాలను బలపరచవచ్చు, అదే సమయంలో బాధ్యత వహించడానికి లేదా వివాదాలను పరిష్కరించుకోవడానికి సుముఖతను తగ్గిస్తుంది' అని ది జెరూసలేం పోస్ట్ పేర్కొంది. ముఖస్తుతికి మొగ్గు చూపడం అనేది 'బలహీన వర్గాలలో భ్రాంతి, ఆత్మహత్య ప్రవర్తనకు సంబంధించిన కొన్ని తీవ్ర స్థాయి కేసులతో ఇప్పటికే ముడిపడి ఉన్న ఒక సాంకేతిక లోపం' అని ఏపీ పేర్కొంది. ఈ ఏఐ సలహాలు ప్రజల సామాజిక నైపుణ్యాలను, ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొనే సామర్థ్యాన్ని మరింత దిగజార్చుతుందని చాలా మంది నిపుణులు ఆందోళన చెందుతున్నారని, ఈ అధ్యయనానికి ప్రధాన రచయిత, కంప్యూటర్ సైన్స్ పిహెచ్‌డి అభ్యర్థి అయిన మైరా చెంగ్, స్టాన్‌ఫోర్డ్ రిపోర్ట్‌తో అన్నారు. ఈ ఏఐ ప్రవర్తనను సరిదిద్దకపోతే, కొంతమంది వినియోగదారుల క్లిష్టమైన సామాజిక పరిస్థితులను ఎదుర్కొనే తమ సహజాత నైపుణ్యాలను కోల్పోవచ్చు, ఇది పెద్ద భద్రతా ప్రమాదాలకు కూడా దారితీయవచ్చు. 'మోడల్స్ ముఖస్తుతి చేస్తూ, పొగడ్తలతో ముంచెత్తుతాయని వినియోగదారులకు తెలుసు' అని ఈ అధ్యయనానికి సంబంధించిన సీనియర్ రచయిత డాన్ జురాఫ్స్కీ అన్నారు. చాలా మందికి తెలియని విషయం, మిమ్మల్ని ఆశ్చర్యపరిచే విషయం ఏమిటంటే, ఈ ముఖస్తుతి వారిని మరింత స్వార్థపరులుగా, మరింత నైతికంగా మొండి పట్టుదల గలవారిగా మారుస్తోంది. ఏఐతో ఈ రకమైన సంభాషణ ఒక భద్రతా సమస్య, ఇతర భద్రతా సమస్యల్లాగానే దీనికి కూడా నియంత్రణ, పర్యవేక్షణ అవసరం.

కామన్ సెన్స్ మీడియా వారి ఒక అధ్యయనం ప్రకారం, కనీసం 33% మంది టీనేజర్లు 'సంభాషణ సాధన, భావోద్వేగ మద్దతు, పాత్ర పోషణ, స్నేహం లేదా ప్రేమ సంబంధాలతో సహా సామాజిక పరస్పర చర్యలు, సంబంధాల కోసం' ఏఐని ఉపయోగిస్తున్నారు. మరో 33% మంది టీనేజర్లు 'ముఖ్యమైన లేదా తీవ్రమైన విషయాలను చర్చించడానికి నిజమైన వ్యక్తులను కాకుండా ఏఐని ఆశ్రయిస్తున్నారు.' ఏఐని ఉపయోగిస్తున్నప్పుడు అత్యంత ముఖ్యమైన అంశాలపై సలహా అడగకుండా ఉండాలని నిపుణులు అంటున్నారు.

**- అభిరామి**

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No:19, IDA Balanagar, Medchal-Malkajgiri Dist, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.